
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

అమరావతి విజయవాడ ★★★★★ 20

శుక్రవారం 4 ఆగస్టు 2017





గురి తప్పని బాణం

ఐదేళ్ల వయసులోనే కృష్ణా నదిని ఇటు నుంచి అటు ఈది రికార్డులు, రివార్డులు పొందిన ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతి సురేఖ ప్రతిష్టాత్మక అర్జున అవార్డుకు ఎంపికై మరోసారి చరిత్ర సృష్టించింది. ప్రతి క్రీడాకారుడు కలలుకనే అర్జున అవార్డుకు ఎంపికైన ఆమె విద్యలోనూ రాణిస్తోంది. క్రీడల్లో అడుగిడిన వాళ్లు చదువులో రాణించలేరన్న అపోహలను చెరిపేస్తూ తన ఎంబీఏ చదువును కొనసాగిస్తోంది. ప్రస్తుతం జర్మనీలో జరగబోయే వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు వెళుతూ ఢిల్లీలో ఉన్న ఆమె గురువారం ఈ తీపి కబురు అందుకొంది. 7

- జ్యోతి సురేఖ పేరు అర్జున అవార్డుకు సిఫార్సు
- ఆనందంలో తల్లిదండ్రులు, క్రీడాభిమానులు

నీటిపై తేలినట్టుందే!

- పవిత్ర సంగమానికి సరికొత్త శోభ
- కృష్ణానదిలో ఫ్లోట్ అండ్ లివ్, ఫ్లోట్ అండ్ డైన్ !
- డబుల్ బెడ్‌రూమ్స్ సదుపాయం
- ప్రాథమికంగా ఆరు ఏర్పాట్లు
- సింపుల్ సంస్థ పనులు
- ఈ నెలలో ప్రారంభించనున్న సీఎం

నీటిపై తేలియాడే కాటేజీలు... అందులో కమ్మని భోజనం ... ఆహా ఆ మజానే వేరు ! కృష్ణా, గోదావరి నదుల పవిత్రసంగమ ప్రాంతాన్ని ఆ దిశగా అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేవలం ప్రణాళికలే కాదు.. ఎలాంటి ప్రచారం లేకుండా ఏకంగా పనులను కూడా ప్రారంభించటం విశేషం. ఈ నెలలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయించేందుకు కలెక్టర్ లక్ష్మీకాంతం పర్యవేక్షిస్తున్నారు. రాజధాని అమరావతికి ప్రపంచం నలుచెరగల నుంచి వచ్చే సందర్శకులు, పర్యాటకులకు సరికొత్త అనుభూతులను కలిగించే 'ఫ్లోట్ అండ్ లివ్, ఫ్లోట్ అండ్ డైన్' టూరిజం సర్క్యూట్ పనులు పవిత్ర సంగమం వద్ద చకచకా జరిగిపోతున్నాయి.



6



ఇక ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్

- ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కమిటీ పరిశీలనలో సంతృప్తి
- డీపీఆర్ రూపకల్పనకు త్వరలో టెండర్లు
- డీపీఆర్ రూపొందించాక పీఐబీ ముందుకు
- ఆ తర్వాత నిర్మాణానికి టెండర్లు

- వివరాలు 20లో...

లైట్ మెట్రోకు డీపీఆర్!

ఇంటర్నేషనల్ కంపెనీకి అప్పగించాలని నిర్ణయం



- వారంలో టెండర్లు పిలిచే అవకాశం
- కేఎఫ్‌డబ్ల్యూ సంస్థతో సంప్రదింపులు
- లైట్ మెట్రోకు రుణ కీలక సంస్థగా కేఎఫ్‌డబ్ల్యూ
- పీపీపీ విధానంలో లైట్ మెట్రో

6

వీడని మిస్టరీ

- వైద్యురాలి ఆచూకీ కోసం పోలీసుల అన్వేషణ
- గాలిస్తున్న 3 ప్రత్యేక బృందాలు
- బస్టాండ్, రైల్వే స్టేషన్లలో సీసీ ఫుటేజీ పరిశీలన
- అనుమానితులను విచారిస్తున్న పోలీసులు

- మెయిన్‌లో



స్వర్గీయ డాక్టర్ కె ఎల్ రావు

సాగర్@61

- ఆసియాలోనే అతి పెద్ద డ్యామ్
- అత్యధిక పొడవైన కాల్వలున్న ప్రాజెక్టు
- అత్యధిక కూలీలు పాల్గొని నిర్మించిన కట్టడాల్లో మూడోది

జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జున సాగర్‌ను 'ఆధునిక దేవాలయం'తో పోల్చారు. 'వస్తోంది నందికొండ... నాగార్జున సాగరమొస్తోంది'.. అని జనం పాటలు పాడారు. అలా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో నిర్మించిన అతి పెద్ద ప్రాజెక్టు నాగార్జున సాగర్ నిర్మించి నేటికి 61 సంవత్సరాలైంది. ఈ ప్రాజెక్టుకు లక్షల ఎకరాల భూమిని పచ్చగా ఉంచేందుకు నిత్యం పన్నీటి జల్లులు కురిపిస్తోంది. సాగర్ జల ధారలతో లక్షలాది మంది రైతులు తమ భూముల్లో బంగారు పంటలు పండించుకుం టున్నారు. రైతు ఇంట సిరులు కురిపిస్తున్న నాగార్జున సాగర్ పూర్తయ్యి 61 సంవత్సరాలు నిండిన సందర్భంగా ప్రత్యేక కథనం...

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నాగార్జున సాగర్ ఆసియాలోనే పెద్ద డ్యామ్. నల్గొండ, ప్రకాశం, ఖమ్మం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని భూములను సారవంతం చేయడంలో సాగర్ జలాలు ఎంతో కీలకమైనవి. దీనికి 2,15,00 చదరపు మీటర్ల పరివాహక ప్రాంతం ఉంది. 1960లో డ్యామ్ నిర్మాణం ప్రారంభమైంది.1969లో పూర్తి చేశారు. కిలో మీటర్ పొడవు, 124 మీటర్ల ఎత్తులో డ్యామ్‌ను వేలాది మంది కూలీలు నిర్మించారు. డ్యామ్‌కు 26 క్రస్ట్ గేట్లను అమర్చారు. 11,472 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని రిజర్వాయర్‌లో నిల్వ ఉంచడానికి వీలుగా డ్యామ్‌ను నిర్మించారు. డ్యామ్‌ను ప్రారంభించిన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దీనిని ఆధునిక దేవాలయంగా అభివర్ణించారు. వాస్తవంగా డ్యామ్ నిర్మాణానికి 1956లోనే శ్రీకారం చుట్టారు. ఆరోజుల్లో ఆధునిక యంత్రాలు లేకపోవడంతో కూలీలతోనే రాళ్లెత్తించారు. ఇది పూర్తిగా రాయితో కట్టిన డ్యామ్‌గా ఇప్పటికే ప్రసిద్ధం నిర్మాణానికి అవసరమైన సిమెంట్ కోసం డ్యామ్ నిర్మాణ స్థలానికి 24 కిలో మీటర్ల దూరంలోని మాచర్లలో సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మించారు. డ్యామ్‌కు-సిమెంట్ ఫ్యాక్టరీకి మధ్య రైల్వేట్రాక్‌ను ఏర్పాటు చేశారు. సుంకేశుల క్వారీ నుంచి రాయి తెప్పించారు. హాలియా, రాయవరం నది నుంచి ఇసుక తెప్పించారు. ఇలా నిర్మాణమైన సాగర్ డ్యామ్‌నుంచి వచ్చే జలాలు 1972 నుంచి పూర్తి వినియోగంలోకి వచ్చాయి

ఖర్చు తక్కువే...

సాగర్ డ్యామ్ నిర్మాణంలో సుమారు 70 వేల మంది కూలీలు పాల్గొన్నారు. అయితే ప్రమాదాల్లో 174 మంది చనిపోయారు. 52 గ్రామాలకు చెందిన 24వేల మందిని తరలించారు. వీరందరికీ కూడా 1967లోనే పునరావాసం కల్పించారు. మొత్తంగా నిర్వహణ వ్యయంతో కూడా రూ. 1300 కోట్లు మాత్రమే వ్యయమయిందని అంచనా. ప్రపంచంలోనే 'లార్జెస్ట్ కెనాల్ నెట్ వర్క్' కలిగిన ప్రాజెక్టుగా సాగర్‌కు గుర్తింపు ఉంది. అలాగే 'లార్జెస్ట్ మాన్‌మేడ్ ధర్డ్ ప్రాజెక్ట్'గా కూడా పేరుంది. ఇరిగేషన్, హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్‌లను చాలా త్వరగా పూర్తి చేశారు.

కె ఎల్ రావు వెలిగించిన దీపమే...

నాగార్జున సాగర్ నిర్మాణం వెనుక ఎంతో కథనం నడిచింది. సాగర్ నిర్మాణంలో ప్రఖ్యాత ఇంజనీర్, విజయవాడ హ్యాట్రిక్ ఎంపీగా పనిచేసి కేంద్ర మంత్రిగా కూడా పనిచేసిన కె ఎల్ రావు పాత్ర ప్రధానంగా చెప్పదగినది. ఈ ప్రాజెక్ట్‌ను నెహ్రూ, ఇంగ్లండ్ ప్రధాని ఫిలిప్‌లు సందర్శించినపుడు కె ఎల్ రావుతో అక్కడి ప్రజలు మీరు వెలిగించిన దీపమేనని అన్నారు...

డాక్టర్ కె.ఎల్.రావు ఆత్మకథలో సాగర్‌పై రాసిన వివరాలు..

కృష్ణాబేసిన్ అభివృద్ధిపై అధ్యయనం చేయడం నాకు హాబీ. అప్పర్ కృష్ణాలోని అనేక ప్రాజెక్టులను ప్రఖ్యాత ఇంజనీర్ నవాబ్‌ఆలీ నవాజ్ జంగ్ పరిశీలించాడు. దిగువ కృష్ణా బేసిన్‌లో పులిచింతలను బ్రిటీష్ ఇంజనీర్లు క్షుణ్ణంగా పరిశీలించారు. విజయవాడలో కృష్ణానదిపై ఉన్న ఆనకట్ట,డెల్టా కింద ఉన్న కాలువలు నాకు పరిచయం ఉన్నవే. నీరు తగ్గినపుడు ఎగువన నీటిని స్టోరేజ్ చేయాలని సర్‌ఆర్థర్‌కాటన్ భావించాడు. లోయర్ కృష్ణా ప్రాజెక్ట్, నందికొండ ప్రాజెక్టులు అప్పట్లో ప్రస్తావనకు వచ్చాయి. అయితే లాభాలు తక్కువ అని, కేవలం రెండు లక్షల హెక్టార్లు మాత్రమే సాగుకు వస్తుందని భావించారు. మద్రాసు ప్రభుత్వం అప్పట్లో దీనికి పూనుకోలేదు. భారీ ప్రాజెక్టు కట్టడం అనవసరమని తేల్చారు. దీంతో నేను కృష్ణనది వద్ద సాయంత్రం అధ్యయనం చేసేవాడిని. ఏడుదాటితే అక్కడ దెయ్యాలు తిరుగుతాయనేవారు. కృష్ణానదిపై డ్యామ్‌లు కట్టడానికి అనువైన ప్రదేశాలు వెదకడం కష్టమైన పనిగానే ఉండేది. ఇరిగేషన్‌కు విస్తారమైన ఏరియా కావాలి. నదికి ఎడమపక్కన నందికొండ డ్యామ్ బాగా ప్రయోజనకరంగా ఉంటుందని భావించాను. కాలువను మునేరు, లేదా తమ్మిలేరు వరకు కూడా పొడిగించ వచ్చునని గుర్తించాను, నదికి సమాంతరంగా, ఇంకా పులిచింతల వరకు సాగు కావాల్సిన భూములు ఉన్నాయి. రైట్‌బ్యాక్ ఎలైన్‌మెంట్ కోసం పరిశీలిస్తే నకిరేకల్ వద్ద విశాలమైన భూమి కనిపించింది.

ఆతరువాత ముక్త్యాలరాజ, నేను కలిసి నకిరేకల్ వెళ్లి అక్కడ సరిహద్దులను చూశాం. ఎలైన్‌మెంట్‌కు చాలా బాగా సరిపోతుందని, లాభసాటిగా ఉంటుందని సంతృప్తి చెందాం. ఎంతగానో వీలున్న ఈ ప్రదేశం ప్రపంచంలోనే అరుదుగా ఉంటుందని గుర్తించాం. నీరు ఉండాలే గాని గ్రావిటీ ఫ్లో ద్వారా లక్షలాది హెక్టార్లకు నీరు అందించవచ్చున్నది నా భావన. తరువాత డ్యామ్ కట్టే ప్రాంతాన్ని కూడా పరిశీలించాను. అంతా అయ్యాక ఎన్నో మలుపులు తిరిగాక అప్పటి ఆర్థిక మంత్రి రూ. 88.50 కోట్లు కేటాయిస్తూ, దీనికి వడ్డీ కూడా ఉండాలని, వడ్డీతో సహాతీర్చే పాలసీ రావాలని సూచించారు. ఈలోపల ప్లానింగ్ కమిషన్ నందికొండ ప్రాజెక్ట్‌ను మంజూరు చేసింది. అయితే రెండువేల సంవత్సరాల నాటి బౌద్ధ అవశేషాలకు ఇబ్బంది కలుగుతుందని, చరిత్రకు, సంస్కృతికి సంబంధించిన అనవాళ్ల ముప్పు వాటిల్లుతుందని అనుకున్నాం. అయితే ప్రధాని నెహ్రూ ఎటువంటి భయమక్కర్లేదని, బౌద్ధ అవశేషాలను కొండపైకి తరలిస్తామని, దానికోసం ప్రాజెక్ట్‌ను అపక్కర్లేదన్నారు. దీంతో ప్రాజెక్టు నిర్మాణానికి అటంకాలు లేకుండా పోయాయి. 1963లో నేను సైట్‌ను చూసేందుకు వెళ్లినపుడు అక్కడికి వచ్చిన వేలాది మంది 'ఇది మీరు వెలిగించిన దీపమే'నని అనడం జరిగింది. అప్పుడు ప్రధాని నెహ్రూ, ఇంగ్లండ్ ప్రధాని ప్రిన్స్ పిలిప్స్‌తో వచ్చారు. నాతో నెహ్రూ మాట్లాడుతూ, ప్రాజెక్టును బుట్టదాఖలు చేయకుండా పనులు కొనసాగిస్తున్నామని చెప్పలేదేమని వ్యాఖ్యానించారు. నాగార్జున విశ్వ విద్యాలయానికి, అక్కడి బుద్ధుని అవశేషాలకు సంబంధించిన ప్రదేశం గనుక దానికి నాగార్జున సాగర్ అని పేరు పెట్టారు.

ఆ ముగ్గురికి, వేలాది మంది కూలీలకు జాతి రుణ పడి ఉంది

సాగర్ నిర్మాణంలో ఎంతో మంది కూలీలు తమ రెక్కల కష్టం చేశారు. దాదాపు 70 వేల మంది దాకా చీమల బారుల్లా తిరుగుతూ, డ్యామ్‌కు రాళ్లు ఎత్తారు. వారి సేవలను మరువలేనివి. వీరితో పాటు ముగ్గురు ఇంజనీర్లు కీలక పాత్ర పోషించారు. పునాది నుంచి క్రస్ట్ లెవల్ వరకు జాఫర్ ఆలీ పనిచేశారు. ఆయనకు అప్పటికే ప్రముఖ ఇంజనీర్‌గా పేరుంది. చాలా శాంతస్వభావి. మరో అసిస్టెంట్ ఇంజనీర్ గోపాలరావు. ఈయన డ్యామ్‌సైట్‌కు రోడ్లు వేయించారు. చెట్లు నాటించారు. కష్టతరమైన కాలువ పనులలో ప్రముఖ ఇంజనీర్ నరసింహారావు తన నిపుణతను ప్రదర్శించారు.

ఎక్కడి నుంచి ఎక్కడి వరకు...

సాగర్ డ్యామ్ రిజర్వాయర్ స్టోరేజీ సామర్థ్యం 590 అడుగులు. ఎగువన ఏడు ప్రాజెక్టులు నిండితేనేగాని సాగర్‌కు నీరు రాని పరిస్థితి నెలకొంది. కృష్ణానది ఎగువన శ్రీరామసాగర్, జైక్వాడ్, అల్మట్టి, నారాయణపూర్, జూరాల, తుంగ భద్ర, శ్రీశైలం, నాగార్జున సాగర్, ఉజ్జయిని, పులిచింతల, ఏలేరు, సోమశిల, కండలేరు, వెలిగోడుబ్యాలెన్సింగ్, చిత్రావతి బ్యాలెన్సింగ్‌లకు వరుసగా నీరు చేరుతుంది.


సాగర్ ఒక వరం



సాగర్ జలాలతో కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో భూములు సాగవుతున్నాయి. కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతాలకు ఇది వరం. రెండు, మూడు జోన్ల కింద సాగర్ కాలువల నీటి ద్వారా పంటలు పండుతున్నాయి, 3,60,000 ఎకరాలు సాగర్ కింద సాగవుతోంది. ఆరు తడి పంటలు బంగారంగా పండుతున్నాయి.

జలవనరుల శాఖ అఫెక్స్ కమిటీ సభ్యుడు
ఆళ్ల గోపాలకృష్ణ

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 12 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపి వేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొంద వచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శివార్లలో శివాలు

- సవాల్ విసురుతున్న రౌడీలు
- బహిష్కరణ వేటు ఉన్నా ఇక్కడే తిష్ఠ
- న్యూ ఆర్ఆర్ పేటలో హత్య తరువాత రౌడీషీటర్ల వరుస అరెస్టులు

పాయకాపురం: క్వార్టర్ కొట్టారంటే మా అంతటివారు లేరంటారు... నాలుగు దమ్ముల జాయ్ (గంజాయి) బిగిస్తే ఇక వీరి ముందు ఎవరూ నిలబడలేరు... శిథిలమైన ఇళ్లు, శ్మశాన వాటికలే వారి ఆవాసం.. నిర్మానుష్య ప్రాంతాల్లో జరిగే పేకాట శిబిరాలే వీరికి షెల్టర్ జోన్‌లు... ఇక రోడ్లపైకి వచ్చారంటే రచ్చ రచ్చే... ఇది పాయకాపురం ప్రాంతంలో రౌడీషీటర్ల పరిస్థితి. గ్యాంగ్‌లను తయారు చేసి ఊరి మీద పడుతున్నా ఎవరూ పట్టించుకోరు. ఆ గ్యాంగ్‌లతో మారణాయుధాలు పట్టించి ఫొటోలకు పోజులిచ్చి ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేస్తూ సవాల్ విసురుతున్నా పోలీసులకు పట్టదు. అయినా ఇంకా నేరం జరగలేదు గా...? నేరం జరిగితే అప్పుడు చూద్దాం.. అన్నట్టు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పాయకాపురం రౌడీలకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది.

నగర బహిష్కరణ ఉన్నా ఇక్కడే మకాం

నగర బహిష్కరణలో ఉన్న ఇద్దరు రౌడీషీటర్లు నెలటూరి కోటి, కోతల శివలు ఐదు నెలలుగా ఇదే ప్రాంతంలో తిరుగుతున్నారంటే ఇక్కడి పోలీసుల పనితీరు ఎలా ఉందో ఇట్టే అర్థమవుతోంది. బహిష్కరణ వేటు ఉన్నాయ దేచ్చగా ఈ ప్రాంతంలో తమ గ్యాంగ్‌లతో ఇద్దరు నేరస్తులు తిరుగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఐదు నెలలుగా రౌడీషీటర్లు ఇక్కడే మకాం వేసినా పోలీసులకు తెలియదా? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

న్యూ ఆర్ఆర్ పేట సంఘటనతో వరుస అరెస్టులు

ఇటీవల న్యూ రాజరాజేశ్వరీపేటలో జరిగిన హత్య తరువాత ఇక్కడ జరుగుతున్న రౌడీషీటర్ల అరెస్టుల పర్వాన్ని చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. ఈ సంఘటన తరువాత ఐదు రోజుల వ్యవధిలో ఐదుగురు రౌడీషీటర్లను పో లీసులు అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు నగర బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్లు ఉండడం విశేషం. న్యూ ఆర్ఆర్‌పేట ఘటన తరువాత పోలీసులకు ఈ ఇద్దరు రౌడీషీటర్లు గుర్తొచ్చారు. అంటే బహిష్కరణ ఉన్న రౌడీషీటర్లు ఇక్కడే తిరుగుతున్నారని తెలిసీ ఐదు నెలలుగా వదిలేశారా... ? లేక వారి కదలికలు తెలుసుకునే సామర్థ్యం పోలీసులకు లేదా...? అనే అనుమానాలు తలెత్తున్నాయి.



నిర్మానుష్య ప్రదేశంలో అనుచరులతో రౌడీషీటర్ కోతల శివ (పాతచిత్రం)



రౌడీషీటర్ నెలటూరి కోటి (పాతచిత్రం)

నేరాలు జరిగితేనే స్పందిస్తారా?

రౌడీషీటర్లు, నేరస్థులను కట్టడి చేసే విషయంలో పోలీసుల పనితీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద నేరాలు జరిగినప్పుడు హడావిడి చేయడం పరిపాటిగా మారిపోయిందని, తరువాత మళ్లీ మిన్నకుండిపోవడం షరామామూలే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నిరంతర నిఘా అవసరం

పెద్ద నేరాలు జరిగినప్పుడు మొక్కుబడి అరెస్టులు చేయకుండా నేరగాళ్లపై నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా జరగాల్సిన ఘోరం జరిగిపోయాక చర్యలు తీసుకుని ఉపయోగం ఏమిటో తెలియడం లేదు.

భయాందోళనకు గురిచేస్తున్న ఎఫ్‌బీ ఫొటో

కాగా మూడు రోజుల క్రితం అరెస్టు అయిన రౌడీషీటర్ మట్టపర్తి శివదుర్గాప్రసాద్ అలియాస్ కోతల శివ (30) తన ఎఫ్‌బీ (ఫేస్‌బుక్) ఖాతాలో ఇటీవల పోస్ట్ చేసిన ఓ ఫొటో స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. తన అనుచరులతో పెద్ద పెద్ద ఇనుప రాడ్‌లను పట్టుకుని రౌడీ దర్పాన్ని ప్రదర్శిస్తున్నట్టుగా ఉంది. ఇది ప్రజలను భయపెట్టడానికి పంపుతున్న సందేశంగా పలువురు భావిస్తున్నారు. ఇలాంటి వారిని కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.



ఇనుప రాడ్‌లు పట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతల శివ, అతని అనుచరులు (పాత చిత్రం)

రౌడీషీటర్ కోతల శివ అరెస్టు

పాయకాపురం: నగరంలో నేరస్థుల ఆటకట్టించడానికి ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేశామని డీసీపీ - 2 కాంతిరాణా టాటా తెలిపారు. నగర బహిష్కరణలో ఉన్న ఓ రౌడీషీటర్‌ను పాయకాపురం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ మట్టపర్తి శివదుర్గాప్రసాద్ అలియాస్ కోతల శివ (30) నగర బహిష్కరణలో ఉన్నాడని అన్నారు. అయితే వాంబేకాలనీలో తిరుగుతున్నాడన్న సమాచారంతో స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. నిందితుడి వద్ద కిలోకిపైగా గంజాయి లభించిందని, అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు తెలిపారు. గంజాయి తాగి గొడవలు చేసే వ్యక్తులపై నిఘా పెట్టామని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏసీపీ శ్రావణి, సీఐ సహేరాబేగం, సిబ్బంది ఉన్నారు.

నకిలీ గ్లూకోజ్ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

27 బస్తాల పొడి, కల్తీ ఆముదం స్వాధీనం

చిట్టినగర్: కొత్తపేటలో నాణ్యత లేని లూజు గ్లూకోజు పొడిని బస్తాల్లో తెచ్చి అనుమతులు లేకుండా ప్రముఖ కంపెనీ లెబుల్స్‌తో ప్యాక్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్న ఓ ఇంటిపై టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.బి.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం దాడులు చేశారు. సుమారు రూ.లక్ష విలువైన 27 బస్తాల గ్లూకోజ్ పొడి, ప్రముఖ కంపెనీ పేర్లతో ప్యాక్ చేసి ఉన్న డబ్బాలు, ప్యాక్‌లను, కల్తీ ఆముదాన్ని సీజ్ చేశారు. కొత్తపేట చేపల మార్కెట్ ప్రాంతంలోని పోతిన వారి వీధిలో నివసిస్తున్న తాడేపల్లి తుకారాం గత కొంతకాలంగా శ్రీ స్వస్తిక్ ప్రొడక్ట్స్ పేరుతో నకిలీ లూజు గ్లూకోజును బెంగళూరు నుంచి బస్తాల్లో తెచ్చి ఇంటి వద్దే ప్రముఖ కంపెనీ గ్లూకోన్-డి పేరుతో డాక్టర్ గ్లూకోజు, సాయి గ్లూకోజు, స్వస్తిక్ గ్లూకోజు పేర్లతో మార్కెట్‌లో విక్రయిస్తున్నాడు. అయితే ఎలాంటి అనుమతి లేకుండా నకిలీ పేర్లతో గ్లూకోజు విక్రయిస్తున్నట్టు టాస్క్‌ఫోర్స్ అధికారులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ ఇంటిపై దాడి చేశారు. వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఇంటిలో రెండు గదుల్లోని 27 బస్తాల లూజు గ్లూకోజ్‌ను, ప్రముఖ కంపెనీ పేర్లతో ప్యాక్ చేసి ఉన్న డబ్బాలను, ప్యాక్‌లను సీజ్ చేసి నిర్వాహకుడు తుకారాంను అదుపులోకి తీసుకున్నారు. అలాగే చిన్న పిల్లలకు వినియోగించే ఆముదం చిన్న డబ్బాలు సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు గ్లూకోజు బస్తాల్లో పొడిని పరీక్షల నిమిత్తం శాంపిల్స్ తీసుకున్నారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై శ్రీనివాస్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సుందరరామిరెడ్డి, వెంకటేశ్వరరావు, కొత్తపేట సీఐ దుర్గారావు, ఎస్సై మూర్తి పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న నకిలీ గ్లూకోజ్ ప్యాకెట్లు

అప్పడాల కంపెనీపై ఫుడ్ కంట్రోలర్ దాడి

పాయకాపురం: స్థానిక రాధానగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఓ ఇంట్లో నడుపుతున్న అప్పడాల కంపెనీపై అసిస్టెంట్ ఫుడ్‌కంట్రోలర్ ఎన్.పూర్ణచంద్రరావు సిబ్బందితో గురువారం దాడి చేశారు. పిండిమర ప్రాంతంలో ఆంటీ పేరుతో బసంపూడి బసవపూర్ణ అప్పడాల కంపెనీ నడుపుతోంది. కంపెనీలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే సమాచారంతో అధికారులు దాడి చేశారు. కంపెనీలో పరిశుభ్రత పాటించడం లేదని గుర్తించారు. అప్పడాల తయారీలో సోడియం బై కార్బైట్ వాడుతున్నట్లు, వివిధ కంపెనీల బ్రాండ్ పేరుతో ఒకేచోట తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అప్పడాల శాంపిల్స్‌ను సేకరించి నాణ్యత పరీక్షకు ల్యాబ్‌కు పంపనున్నట్లు పూర్ణచంద్రరావు తెలిపారు.

ఎస్ఎస్‌కెలో ఎమ్మార్ టీకాలు

మైలవరం: స్థానిక ఎస్ఎస్‌కె హైస్కూల్లోని విద్యార్థులకు గురువారం ఎమ్మార్ టీకాలను వేశారు. ప్రభుత్వ వైద్యాధికారుల పర్యవేక్షణలో వెయ్యి మంది విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేసినట్లు పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి మోహన రావు తెలిపారు. డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థులందరికీ ఈ వ్యాక్సిన్ వేయించాలని తల్లిదండ్రులను కోరారు. పాఠశాల హెచ్ఎం జాన్ లాజరస్ విద్యార్థులందరికీ ఎమ్మార్ వ్యాక్సిన్లు వేయించారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర:
గౌతమ్‌నంద



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న గ్రామ ప్రత్యేకాధికారి బాల వెంకటేశ్వరరావు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఈవోపీఆర్‌డీ బాల వెంకటేశ్వరరావు

రెడ్డిగూడెం: ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం అందించే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కుదప గ్రామ ప్రత్యేకాధికారి, ఈవోపీఆర్‌డీ బాల వెంకటేశ్వరరావు అన్నారు. స్మార్ట్ వార్డు, స్మార్ట్ విలేజ్‌లో భాగంగా గురువారం మండలంలోని ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు గ్రామాల్లో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, నిర్మాణంలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లు పరిశీలించారు. ఈవోపీఆర్‌డీ బాల వెంకటేశ్వరరావు కుదప గ్రామంలో నిర్మిస్తున్న డంపింగ్‌యార్డు పనులను ఎంపీపీ, పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కోరారు. మండల ప్రత్యేకాధికారి ఆంజనేయరెడ్డి మద్దులపర్వలో అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో బి.వి రామకృష్ణనాయక్, వెలుగు ఏపీఎం రామకృష్ణ, వ్యవసాయాధికారిణి సంధ్యారాణి, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న తహసీల్దార్ కె.సుధారాణి

శ్మశాన వాటికల అభివృద్ధికి భూమి పూజ

జి.కొండూరు: మండల పరిధిలోని కుంటముక్కల గ్రామంలో హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి నిమిత్తం గురువారం తహసీల్దార్ కె.సుధారాణి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని శ్మశాన వాటికల్లో ఉపాధి నిధులతో రెండు విశ్రాంతి గదులు, గేటు, శ్మశాన వాటిక ఎదుట ఒక ఆర్చీ, దహన సంస్కారాల కొరకు ప్లాట్‌ఫాం నిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు లంక రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు సుకవాసి శ్రీహరి, గోళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రామారావు, ఏపీవో వి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు, మన్నం నాగేశ్వరరావు ఉన్నారు.

కుంటముక్కల గ్రామంలో 24 అర్జీలు స్వీకారం

జి.కొండూరు: రైతు సోదరులంతా మీఇంటికి - మీభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.సుధారాణి సూచించారు. మండల పరిధిలోని కుంటముక్కల గ్రామంలో గురువారం మీఇంటికి - మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వద్ద నుంచి సుమారు 24 అర్జీలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట రాజేంద్ర ప్రసాద్ (బాలాజీ), నీటి సంఘం అధ్యక్షుడు సుకవాసి శ్రీహరి, ఎంపీటీసీ నల్లమోతు రామారావు, వీఆర్వో నాగులు ఉన్నారు.

పుల్లుడు డొంకను బాగు చేయరూ!

కోడూరు (జి.కొండూరు): మండల పరిధిలోని కోడూరు గ్రామంలో పుల్లుడు డొంకను అభివృద్ధి చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. విజయవాడ - విస్సన్నపేట రహదారిలో కోడూరు కండ్రిక వద్ద నుంచి పడమర వైపు ఉన్న ఈడొంక సుమారు 200 మీటర్ల దూరం వెళ్లిన తర్వాత ఉత్తరం వైపునకు ఉంటుంది. అయితే వర్షాకాలం వస్తే డొంక రోడ్డులో గోతులు పడుతున్నాయి. దీంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వచ్చేందుకు నానా ఇబ్బంది పడాల్సి వస్తోంది. సుమారు మూడు కిలో మీటర్ల మేరా ఉన్న ఈడొంక రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. సుమారు 300 ఎకరాల



కోడూరులోని పుల్లుడు డొంక

రైతుల వినతి

ఆయకట్టులోకి ఈడొంక ఒక్కటే దారి. డొంక దుస్థితిని తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతలు నీరు - చెట్టులో పెట్టి సుమారు 1.5 కిలో మీటర్ల మేరా డొంకను అభివృద్ధి చేశారు. మరో కిలో మీటర్ మేరా రైతులు వారి సొంత నిధులతో అభివృద్ధి పరుచుకున్నారు. ఇంకా మిగిలిన అర కిలో మీటర్‌ను డొంకను పార్మేషన్ చేసి అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇప్పటికైనా అధికారులు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ డొంకను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

కొంత వరకు అభివృద్ధి చేశాం



ఈడొంకను నీరు - చెట్టులో కొంత వరకు అభివృద్ధి చేయగలిగాం. ఇతర గ్రాంట్లు ఏమైనా పెడితే డొంక పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు వీలుంటుంది. అయినా సమస్యను మంత్రి ఉమా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం.

కస్తాల వర ప్రసాద్
(నీటి సంఘం అధ్యక్షుడు)

ప్రత్యామ్నాయంగా ఉపయోగ పడుతోంది



విజయవాడ - విస్సన్నపేట రోడ్డులో వాహన రాకపోకలు అధికమవ్వడంతో కోడూరులో నిత్యం ట్రాఫిక్ కష్టాలు పడాల్సి వస్తోంది. ఈడొంకను బాగు చేస్తే అటు రైతులకే కాదు బైపాస్ రోడ్డుగా ఉపయోగపడుతుంది. కండ్రిక వద్ద నుంచి వాహనాలు కోడూరు గ్రామంలోకి రాకుండానే ఈడొంక ద్వారా నేరుగా గణపవరం అడ్డరోడ్డు వరకు చేరుకోవచ్చు. సుమారు రెండు కిలో మీటర్ల దూరం వాహనచోదకులకు కలిసి వస్తుంది. కోడూరు ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయి.

మన్నె అప్పారావు
(రైతు)

రైతులకు ఎంతో ఉపయోగం



డొంకను అభివృద్ధి చేస్తే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. డొంక గ్రావెల్ రోడ్డుగా కాని లేక తారురోడ్డుగా కాని మార్చితే రైతులు ఎంతో సంతోషిస్తారు. అధికారులు స్పందించి వెంటనే డొంకను అభివృద్ధి చేయాలి.

జంగం అగ్గిరామయ్య
(రైతు)



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

నోటు పుస్తకాలు పంపిణీ

మైలవరం: మండల పరిధిలోని గణపవరం శ్రీమతి కుడుముల రామతులసమ్మ మెమోరియల్ సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం కుడుముల వెంకటనారాయణరెడ్డి నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాతలు వెంకటనారాయణరెడ్డి సుమారు రూ.5వేలు విలువైన నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ పి. గోపాల్, భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గోపాల్ మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.

తట్టు, రూబెల్లా వ్యాధులను తరిమికొట్టండి

కొండపల్లి:
కొండపల్లి రవీంద్రభారతి పాఠశాలల విద్యార్థులకు గురువారం ఎంఆర్ వాక్సిన్‌ను వేశారు. ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ఈ వ్యాక్సిన్‌ను పంపిణీ చేస్తున్నారని, ప్రతి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తట్టు, రూబెల్లా వ్యాధులను తరిమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి సిహెచ్.సాంబశివరాజు, ఏఎన్ఎంలు, ఆఫాస్, స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్.శోభారాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 12 వందల మంది విద్యార్థులకు వాక్సిన్‌ను వేశారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

నున్న (విజయవాడ రూరల్) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని నున్న సర్పంచ్ కర్రె విజ య్ కుమార్ అన్నారు. నున్న (మెయిన్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీ అయిన సునీతాభాయి, మంజుల, బాల, అరుణ కుమారికి సన్మానం పాఠశాలలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అందరూ కృషిచేయాలన్నారు. కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన జరిగితే విద్యార్థుల సంఖ్య తప్ప కుండా పెరుగుతందనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాదు కిరణ్‌కుమార్, పంచాయతీ వార్డు సభ్యురాలు గుంటక హేమలత, ప్రధానోపాధ్యాయురాలు భారతి పాల్గొన్నారు.

ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీ

గుణదల: ఇంట్లో భద్రపరచిన 160గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ అయినట్లు పటమట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ప్రసాదంపాడు లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న టాటా స్వాతి నగరంలోని ఓ ప్రైవేట్ సెల్‌ఫోన్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంది. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా స్వాతీ భర్తకు దూరంగా ఉంటుంది. తాను పనిచేస్తున్న సంస్థలోనే చుక్కా భార్గవ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. భార్గవ్ ఫ్యామిలీ ఫ్రెండ్‌లా ఇంటికి వచ్చివెళుతుంటాడు. ఫంక్షన్‌కు బంగారు ఆభరణాలతో వెళ్లి వచ్చిన ఆమె బంగారు ఆభరణాలు తీసి బెడ్‌రూమ్‌లోని షెల్ఫ్‌లో పెట్టింది. శ్రావణ శుక్రవారం కదా బంగా రు ఆభరణాలు పెట్టుకుందామన్న ఆలోచనతో బెడ్‌రూమ్‌లోని షెల్ఫ్‌తీసి చూసింది. అందులో భద్రపరచిన ఆభరణాలు కనిపించలేదు. తాను ఇంట్లో లేని సమయంలో భార్గవ్ ఇంటికి వచ్చి వెళ్లి ఉంటాడేమోనని అతనిపై స్వాతి అనుమానం వ్యక్తం చేస్తుంది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట పోలీసులు తెలిపారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

నున్న (విజయవాడ రూరల్) : పాఠశాలస్థాయిలోనే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని, ప్రతి ఒక్కరూ సమాజంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన వసరం ఎంతైనా ఉందని నున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమ అన్నారు. పాఠశాలలోని విద్యార్థుల ఎన్నికలను పార్లమెంట్ తరహా బుధవారం నిర్వహించారు. సాధారణ ఓటింగ్ మాదిరిగానే బ్యాలెట్‌ను ఉపయోగించి పోలింగ్ నిర్వహించారు. స్కూల్ పీపుల్ లీడర్‌గా (ఎస్‌పీఎల్) కె ఉదయ తేజ, ఉప ఎస్‌పీఎల్‌గా సుప్రియ ఎన్నికయ్యారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు నున్నలోని రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నీలిమ పర్యవేక్షణలో వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు.

సబ్సిడీ ట్రాక్టర్లకు 13 అర్జీలు

జి.కొండూరు: రైతు రథం పథకంలో సబ్సిడీపై ట్రాక్టర్లు పొందేందుకు ఇప్పటి వరకు 13 మంది రైతులు అర్జీలు పెట్టుకున్నారని ఏవో రాంకుమార్ గురువారం తె లిపారు. ట్రాక్టర్ కొరకు దరఖాస్తు చేసుకునే రైతులకు తన పేరుతో రెండెకరాల పొలం ఉండాలని, ఇంతకు ముందు ప్రభుత్వ రాయితీలో ట్రాక్టర్ పొంది ఉండకూడదన్నారు. దరఖాస్తు చేసుకున్న వ్యక్తులతో తొలుత తాము సంప్ర దించి అతను ఎంచుకునే మోడల్, కంపెనీ గురించి ఒకటి రెండు సార్లు మాట్లాడి తిరిగి మార్చుకోవడానికి వీలు ఉండదని వివరించిన తర్వాత మాత్రమే దరఖాస్తుపై సంతకం చేస్తామన్నారు. ట్రాక్టర్లలో ఎస్సీలకు 16 శాతం, ఎస్టీలకు 8 శాతం కేటాయిస్తామన్నారు.

98 బెల్టు షాపులు రద్దు

సీఐ శ్రీనివాసరావు



మైలవరం: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మైలవరం సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో 98శాతం బెల్టుషాపులు రద్దుచేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కేతనకొండ మద్యంషాపును రద్దుపర్చినట్లు చెప్పారు. బెల్టుషాపుల అదుపునకు ప్రతి గ్రామ మండలస్థాయిలో కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీల్లో వీఆర్వో, కార్యదర్శి, ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు. ఇప్పటికే 11 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. మైలవరం మండలంలో 34 మంది, జి.కొండూరులో 19మంది, ఇబ్రహీంపట్నం మండలంలో 23మంది మొత్తం 76 మందిపై బైండోవర్ కేసులు పెట్టినట్లు చెప్పారు. మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 21 మద్యం షాపులకు 18 మాత్రమే ఏర్పాటయ్యాయని మిగతా మూడు షాపులు కొండపల్లిలో ఏర్పాటు కావాల్సి ఉందన్నారు.

జన్మభూమి కమిటీల రద్దు పార్టీకి శుభ సూచకం

మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ

మైలవరం: జన్మభూమి కమిటీలను రద్దు చేస్తూ ఏపీ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పార్టీకి ఒక శుభ సూచకమని మైలవరం మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జన్మభూమి కమిటీల వల్ల పార్టీకి వస్తున్న చెడ్డపేరును దృష్టిలో ఉంచుకొని పార్టీ ఓ చక్కని నిర్ణయాన్ని ఆలస్యంగానైనా తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం సంకల్పిస్తే ఒక వర్క్‌షాపు పెట్టి ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చి ప్రజల్లోకి వాటిని విస్తృతంగా తీసుకెళ్లవచ్చన్నారు. అలా శిక్షణ తీసుకున్న వ్యక్తులు భవిష్యత్‌లో మంచి నాయకులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. మొత్తం మీద ప్రభుత్వ నిర్ణయం పట్ల చాలా మంది సంతోషంగా ఉన్నారన్నారు.

బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా మారుద్దాం

కలెక్టర్‌లో బి.లక్ష్మీకాంతం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. గుంటుపల్లి పంచాయతీ కార్యాలయంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన వృద్ధులకు పింఛన్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్ల కింద ప్రతి నెల ప్రభుత్వం 3లక్షల 60వేల మంది నిరుపేదలకు అందజేస్తున్నట్లు తెలిపారు. దీపం పథకంను అమలు చేసి వంద శాతం పొగ రహిత జిల్లాగా మార్పినట్లు తెలిపారు. 2269 ప్రజా పంపిణీ దుకాణాల ద్వారా 16వేల టన్నుల బియ్యంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పంట సంజీవని, ఉపాధి హామీ పనులు, గర్భిణీలకు ఆహార జ్యోతి ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణాన్ని తొలగించి సాలిడ్ వేస్ ప్రాసెసింగ్ కేంద్రాలను నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, ఆర్డీవో హరీష్, తహసీల్దార్ ఇంతియాజ్ పాషా పాల్గొన్నారు.



వృద్ధులకు పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో ఎమ్మార్ టీకాలు



విద్యార్థికి టీకా వేస్తున్న పీహెచ్ సీ వైద్యాధికారిని కె.పద్మావతి

జి.కొండూరు: పొంగు, తట్టు నుంచి రక్షించేందుకు 9 నెలల పిల్లల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేస్తున్నామని జి.కొండూరు పీహెచ్‌సీ వైద్యాధికారిని కె.పద్మావతి చెప్పారు. గురువారం మండల కేంద్రమైన జి.కొండూరులోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు ఆమె సిబ్బందితో కలిసి ఎమ్మార్ టీకాలు వేశారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు విధిగా వారి పిల్లలకు ఎమ్మార్ టీకా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.అశోక్, ఉపాధ్యాయులు రామారావు, పోతురాజు రాజేష్, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.



టవర్ నిర్మాణానికి గొయ్యి తీస్తున్న జేసీబీ

టవర్ నిర్మాణ పనులు నిలిపివేత

మైలవరం: నివాసాల మధ్య రిలయన్స్ జియో టవర్ నిర్మాణ పనులను స్థానికులు గురువారం అడ్డుకున్నారు. ముఖ్యంగా బీసీ హాస్టల్ విద్యార్థులు, స్థానికులు టవరు నిర్మాణానికి అడ్డుచెప్పారు. హాస్టల్ విద్యార్థులు నిరసనకు దిగారు. జియో టవర్ నుంచి వెలువడే రేడియేషన్ పిల్లలకు హానికరంగా మారుతుందని, నిర్మాణాన్ని ఆపాలని స్థానికులు కోరారు. నివాసాల మధ్య నిర్మాణం, సమీపంలో రెండు వసతిగృహాలు, మూడు ప్రైవేట్, ఒక జడ్పీ హైస్కూల్ ఉండటం విశేషం. గత నాలుగు నెలల క్రితమే మైలవరం గ్రామపంచాయతీ టవర్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిసింది. ఆ తర్వాత కొందరు పెద్దల ప్రోద్బలంతో పనులు గురువారం ప్రారంభించారు. టవర్లను నివాసాల మధ్య గాకుండా గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని స్థానికులు కోరారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

మైలవరం: పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని మైలవరం సీడీపీవో ఎం. లలితకుమారి అన్నారు. మైలవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని చంద్రగూడెం సెక్టార్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాలను సీడీపీవో ప్రారంభించారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలని దీంతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి. గాయత్రీదేవి, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

అరగంటలోపు తల్లిపాలు ఇవ్వాలి

గొల్లపూడి : బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు ఇవ్వాలని అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని ఐసీడీఎస్ సెక్టార్ అధికారి సత్యశ్రీ తెలిపారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలోని అంగన్ వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపు పాలు ఇవ్వటం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు.



తల్లిపాల ఉపయోగాలు తెలుపుతున్న అధికారి సత్యశ్రీ

మొట్టమొదటిగా వచ్చే చిక్కని 'ముర్రుపాలు' బిడ్డకి చాలా మంచిదన్నారు. మొదటి ఆరు నెలల్లో బిడ్డకి కేవలం తల్లిపాలు తప్ప మరే ఇతర ఆహారం అవసరం లేదని చెప్పారు. తల్లిపాలల్లో బిడ్డకు అవసరమైన నీరుకూడా ఉంటుందని, తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకి తల్లీబిడ్డల అనుబంధాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ మండల కో-ఆర్డినేటర్ లావణ్య, అంగన్‌వాడీ టీచర్ సీత, పిల్లలు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా అంగన్‌వాడీ కేంద్రం



కోడూరులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అంగన్‌వాడీ భవనం

జి.కొండూరు: మండల పరిధిలోని కోడూరు గ్రామంలో బీసీ ఏరియాలో మండల పరిషత్ నిధులు రూ.6.70 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. గ్రామానికి చెందిన గుడిపూడి రామారావు (పెద్దగౌడ్) - విజయలక్ష్మి దంపతులు అంగన్‌వాడీ కేంద్రానికి ఐదు సెంట్ల స్థలాన్ని వితరణ ఇచ్చారు. దీంతో ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనాన్ని నిర్మించారు. చుట్టూ ప్రహరీ, గేటు, ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ప్రత్యేకంగా టాయిలెట్స్ నిర్మించారు. గేటు కూడా పెట్టారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు స్థానిక టీడీపీ నేతలు. త్వరలోనే ఈ భవనాన్ని ప్రారంభించనున్నట్లు వారు చెప్పారు.



పినపాకలో దోమల మందు పిచికారీ చేయిస్తున్న సర్పంచ్ స్వామిదాసు

దోమల మందు పిచికారి

పినపాక (జి.కొండూరు): మండల పరిధిలోని పినపాక గ్రామంలో గత కొద్ది రోజులుగా పారిశుధ్య మెరుగుదల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గురువారం ప్రధాన డ్రెయినేజీల వెంట దోమల మందును పిచికారి చేశారు. గత రెండు రోజుల క్రితం గడ్డి మందు పిచికారి చేయించారు. ఈ పనులను సర్పంచ్ గరికపాటి స్వామిదాసు పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్తులు కూడా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి రోగాలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.



మద్దులపర్వ గ్రామసభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి ఆంజనేయరెడ్డి

భూ సమస్యలపై 39 మంది దరఖాస్తు

మండల ప్రత్యేకాధికారి ఆంజనేయరెడ్డి

రెడ్డిగూడెం: రైతుల భూ సమస్యలు పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే 'మీ ఇంటికి మీ భూమి' అని మండల ప్రత్యేకాధికారి ఆంజనేయరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మద్దులపర్వ గ్రామంలో మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను గురువారం రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ గ్రామసభలో భూమి సమస్యలు పరిష్కారం కోరుతూ 39 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ జి. శివకుమార్ తెలిపారు. ప్రజా సాధికార సర్వేలో గ్రామంలో 442 మంది ఇళ్లు లేని వారిని గుర్తించారని, వీరిలో అర్హులను గుర్తించి ఇళ్లను మంజూరు చేస్తారని తెలిపారు. 35 మంది రైతులకు నూతనంగా మంజూరైన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేశారు. గ్రామసభలో గ్రామానికి చెందిన బొర్రా సుజాతకు ఆమె భర్త ప్రమాదంలో మృతి చెందడంతో ఇండియన్ బ్యాంక్ నుంచి ప్రమాద బీమాగా వచ్చిన రూ.4లక్షలను మేనేజర్ మహేందర్‌రెడ్డి, ఆంజనేయరెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వి రామకృష్ణనాయక్, జడ్పీటీసీ సభ్యురాలు పాలంకి విజయలక్ష్మీ, సర్పంచ్ కోమటి కృష్ణ, ఎంపీటీసీ గంగాధరరావు, మండల టీడీపీఅధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పాలంకి సురేష్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పవిత్ర సంగమానికి సరికొత్త శోభ



- పర్యాటకులను ఆకర్షించేందుకు వినూత్న ప్రయోగం
- విదేశీతరహాలో నదిలో లగ్జరీ బోటింగ్-స్పీడ్ బోట్ రైడింగ్
- నీటిపై తేలియాడే రెస్టారెంట్లు
- నది మధ్యలో క్యాండిల్ డిన్నర్‌లు

పవిత్రసంగమం(ఇబ్రహీంపట్నం): పవిత్ర సంగమం సరికొత్త శోభ సంతరించుకుంటుంది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సహంతో ఎన్ఆర్ఐ గుమ్మడపు పాపారావు చేపట్టిన వినూత్న ప్రయోగానికి పవిత్ర సంగమం వేదికగా మారింది. వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కలసి చేపట్టిన లగ్జరీ బోటింగ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇలాంటి లగ్జరీ బోటింగ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో ఉన్నప్పటికి ఇంకా పెద్దగా ప్రాచుర్యం లభించలేదు. ఇటీవల జరిగిన సమావేశాల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్ఆర్ఐ గుమ్మడపు పాపారావు విదేశాల్లో నదీతీర ప్రాంతాల్లో పర్యాటకులు లగ్జరీ బోటింగ్, బైక్ రైడింగ్ వాటిపై ఆసక్తిని గమనించి ఇక్కడ కూడ ప్రారంభించాలని తలచి ప్రభుత్వాన్ని సంప్రదించటంతో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీనికోసం అమెరికా నుంచి ప్రత్యేకంగా లగ్జరీ బోట్స్, కియాస్కి బోట్స్, బంపర్ బోట్స్‌ను దిగుమతి చేసుకుని పవిత్ర సంగమంనకు తీసుకువచ్చారు. ఈనెల రెండవ వారంలో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రిచే ప్రారంభించే విధంగా నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

లగ్జరీ, స్పీడ్ బోటింగ్

పర్యాటకులు హాయిగా నదిలో విహరించేందుకు సుమారు నాలుగు లగ్జరీ బోట్లను నిర్వహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క బోటులో సుమారు 8మంది కుటుంబసభ్యులు వాటిపై విహరించనున్నారు. యువతీ యువకులు స్పీడ్ బోటింగ్ చేసేందుకు అనువైన కియాస్కి బోట్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.




పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ప్రత్యేకతలు ఇవీ..

- పర్యాటకులను ఆకర్షించేందుకు నది మధ్య రెస్టారెంట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. మరి కొన్ని ఫ్లోటింగ్ రెస్టారెంట్లు, క్యాండిల్ డిన్నర్ లాంటివి ఏర్పాటు చేస్తున్నారు.
- ఉదయం టికెట్ తీసుకుని నదిలోకి వెళ్లిన జంట రాత్రి కూడ అక్కడే బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అల్పాహారం, వివిధ రకాల చైనీస్ ఐటెమ్స్, స్నాక్స్ బార్, నూతన దంపతులు ఏకాంతంగా గడిపే విధంగా నీటిపైనే అన్ని వసతులతో కూడిన గదులు నిర్మాణం చేస్తున్నారు.
- నది ఒడ్డున ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మెరినా పిష్ అక్వేరియంను ఏర్పాటు చేస్తున్నారు. నిన్న పిల్లలను ఆకర్షించే విధంగా క్వాడ్ బైక్‌లు ఏర్పాటు చేస్తున్నారు.



స్పీడ్ బోట్



మెరినా ఫిష్ అక్వేరియం



క్వాడ్ బైక్ రైడింగ్

పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం..
కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. పవిత్ర సంగమంలో వాటర్స్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా, ఎన్ఆర్ఐ గుమ్మడపు పాపారావు నేతృత్వంలో రూపుదిద్దుకుంటున్న లగ్జరీ బోటింగ్ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాలువల సుందరీకరణ, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్‌లలో ఫుడ్ ప్లాజాలు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పవిత్ర సంగమంనకు వచ్చే పర్యాటకులను ఆకర్షించేందుకు లగ్జరీ బోటింగ్, చిన్న పిల్లలకు ట్రంప్ పోలింగ్, క్యాండిల్ లైట్ డిన్నర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంగమంను మరింత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు.



సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

'లైట్ మెట్రో'కు డీపీఆర్ !

- ఇంటర్నేషనల్ కంపెనీకి అప్పగించాలని నిర్ణయం
- వారంలో టెండర్లు పిలిచే అవకాశం
- కేఎఫ్‌డబ్ల్యూ సంస్థతో సంప్రదింపులు
- లైట్ మెట్రోకు రుణ కీలక సంస్థగా.. కేఎఫ్‌డబ్ల్యూ
- పీపీపీ విధానంలో లైట్ మెట్రో

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు దిశగా ముందుకెళ్లటానికి అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) రంగం సిద్ధం చేస్తోంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రస్తుత మెట్రో కారిడార్‌లో సాకారం చేయటానికి ముందుగా డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)కు రూపకల్పన చేయాల్సి ఉంది. డీపీఆర్ రూపకల్పన జరిగిన తర్వాతే ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలో, వ్యయంపై పూర్తి స్పష్టత వ స్తుంది. సత్వరం డీపీఆర్ ప్రక్రియకు వెళ్లాలన్న ఆలోచనలో ఏఎం ఆర్‌సీ ఉంది. త్వరగా ప్రాజెక్టును సాకారం చేయాలంటే డీపీఆర్‌ను కూడా అంతే త్వరగా పూర్తి చేయించాల్సి ఉందన్న విషయాన్ని ఏఎంఆర్‌సీ గుర్తించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థకు బాధ్యతలు అప్పగించాలని భావిస్తోంది. అంతర్జా తీయంగా కన్సల్టెన్సీ ఎంపిక చేసేందుకు టెండర్లు పిలవనుంది. సమగ్ర ప్రాజె క్టు నివేదిక (డీపీఆర్)ను నెల రోజుల్లోనే రూపకల్పన చేసి అప్పగించేందుకు వీలుగా మార్గదర్శనం చేయనున్నట్టు తెలుస్తోంది. టెండర్లు పిలిచే ముందు జర్మనీ దేశానికి చెందిన రుణసంస్థ 'కేఎఫ్‌డబ్ల్యూ' సంస్థతో సంప్రదింపులు చేయాలని ఏఎంఆర్‌సీ భావిస్తోంది. సరైన ప్రత్యామ్నాయం అధ్యయనం చేయించటం లోనూ, లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఫీజుబిలిటీపై అధ్యయనానికి అంతర్జాతీయ నిపుణుడైన డాట్సన్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. డాట్సన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఆమోద ముద్ర వేసింది. 'కేఎఫ్‌డబ్ల్యూ' సూచనల మేరకు ముందుకెళ్లాలన్న ఉద్దేశంతో ఉన్న ఏఎంఆర్‌సీ డీపీ ఆర్ రూపకల్పనకు కన్సల్టెన్సీ సంస్థ కోసం టెండర్లు పిలిచే ముందు ఆ సంస్థ ఉన్నతాధికారులతో భేటీ కావాలని నిర్ణయించటం విశేషం.

పీపీపీ విధానంలోనే లైట్ మెట్రో

లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టును పీపీపీ విధానంలో టెండర్లు పిల వాలన్న ఆలోచనలో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎం ఆర్‌సీ) ఉంది. అయితే ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఎంత వర కు ఆమోదిస్తుందన్నది కూడా ప్రశ్నార్థకంగా ఉంది. మెట్రో ప్రాజెక్టును లైట్ మెట్రో రైల్‌గా మార్చుకున్న దాఖలాలు అయితే దేశ వ్యాప్తంగా ఒకటి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీకి కూడా ఇవ్వవచ్చేమోనన్న ఆశ ఉంది. విభజన నేపథ్యంలో రాష్ట్రానికి మెట్రో రైల్ ప్రాజెక్టును కేంద్రం కేటాయించడంతో దీనికి కేంద్రం ఆమోదముద్ర వేస్తుందా? అన్నది కూడా ఆసక్తికరంగా ఉంది.

జక్కంపూడిలో గృహాలకు గ్రీన్ సిగ్నల్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రాజధాని ప్రాంతంలో ఆర్థిక నగరం 'జక్కంపూడి'కి అడుగులు పడ్డాయి. జక్కంపూడిలో 28,152 ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్)ను కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థకు చెందిన సెంట్రల్ మానిటరింగ్ కమిటీ (సీఎంసీ) ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో) నేతృత్వంలో తక్షణం జక్కంపూడిలో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టవలసి ఉంది. జక్కంపూడిలో జిల్లా యంత్రాంగం 100 ఎకరాలను ఏపీ టిడ్కోకు కేటాయించింది. ఈ వంద ఎకరాలలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకంలో భాగంగా ఇళ్లను మంజూరు చేసింది. పీఎంఏవై పథకంలో వచ్చే ఇళ్లను జక్కంపూడిలో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందుకే అర్బన్ హౌసింగ్‌లో ఈ ఇళ్లను చేర్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇందులో భాగస్వామ్యం పంచు కుంటోంది. ఎన్టీఆర్ హౌసింగ్‌లో భాగంగా కొంత వాటాను భరిస్తోంది. వెరసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా కలిపితే రూ. 7 లక్షల మేర గృహ నిర్మాణానికి వ్యయం అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలను సబ్సిడీగా అందిస్తున్నారు. భూమి ఖరీదు, మౌలిక సదుపాయాలను కూడా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. వెరసి రూ. 4 లక్షల మేర రెండూ భరిస్తాయి. మిగిలిన రూ.3 లక్షలను బ్యాంకు రుణంగా 20 ఏళ్లలో సులభ వాయిదా లలో లబ్ధిదారులు చెల్లించేలా రుణాన్ని

● 28,152 ఇళ్లు, డీపీఆర్‌ను ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం

మంజూరు చేయించటానికి ప్రభుత్వమే చొరవ తీసుకుంటోంది. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి పూర్తిగా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) ఎంపిక చేస్తుంది. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపికను వీఎంసీ చేపట్టింది. విజయవాడలో ఇళ్లు లేని పేదలకు వీటిని కేటాయించనున్నారు. విస్తరణ సందర్భంలో గుర్తించిన బాధితులు, కాల్వగట్టు వెంబడి నివసించేవారికి, కృష్ణాతీరం వెంబడి నివసించేవారికి ఈ ఇళ్లను ముందుగా కేటాయించాలని నిర్ణయించారు. ఆ మేరకు లబ్ధిదారులను ఇప్పటికే గుర్తించారు. ఇళ్ల నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాలను మాత్రమే ఏపీ టిడ్కో చేపడుతుంది.

కేంద్ర ప్రభుత్వం 28,152 ఇళ్ల డీపీఆర్‌ను ఆమోదించటంతో ఏపీ టిడ్కో కూడా వెంటనే రంగంలోకి దిగింది. టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుతం ఇళ్ల అంచనాలను రూపొందించే పనిలో ఉన్నారు. మరో రెండు వారాల్లో ఈ ప్రక్రియ పూర్తి కాగానే టెండర్లు పిలవాలని భావిస్తున్నారు. బహుళ అంతస్థుల సముదాయాలలో ఇళ్ల నిర్మాణానికి టెండర్లు పిలవనున్నారు.

జీ ప్లస్ - 3, జీ ప్లస్ 5 విధానంలో ఇళ్ల నిర్మాణం

ఇళ్ల నిర్మాణాన్ని రెండు పద్ధతులలో నిర్మించాలని భావిస్తోంది. నగర ఇళ్లను జీ ప్లస్ 3 విధానంలో, మిగిలిన ఇళ్లను జీ ప్లస్ 5 విధానంలో నిర్మించాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. ఒక బెడ్రూమ్, ఒక హాల్, ఒక కిచెన్, ఒక బాల్కనీ, ఒక మరుగుదొడ్డి ఉండేలా డిజైన్లను ఇప్పటికే రూపొందించారు.

నిశ్చితార్థ వేడుకకు ఆహ్వానం..

సీఎంకు అందించిన మంత్రి సునీత, తనయుడు శ్రీరామ్



తాడేపల్లి : రాష్ట్ర మంత్రి పరిటాల సునీత దివంగత నేత పరిటాల రవి కుమారుడు పరిటాల శ్రీరామ్ వివాహ నిశ్చితార్థం ఈ నెల 10న హైదారాబాదులో జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం మంత్రి సునీత, ఆమె తనయుడు శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసానికి ఉండవల్లి విచ్చేసి నిశ్చితార్థ వేడుకకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పరిటాల శ్రీరామ్‌కు స్వీట్ తినిపించి నిశ్చితార్థ వేడుకకు హాజరవుతానని చెప్పారు. వారి వెంట మరో మంత్రి కాలువ శ్రీనివాసులు ఉన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకోవాలని..

ఇనిమెట్లలో అభివృద్ధి పనులు చేపట్టనున్న 'కొండ్రకుంట'



కొండ్రకుంట చలపతిరావు

రాజుపాలెం: ఎక్కడ ఉన్నా.. ఎలా జీవించినా.. జన్మించిన భూమి రుణం తీర్చుకోవాలనే తపనతోనే అభివృద్ధిలో తనవంతు కృషి చేయాలనుకుంటున్నారు కొండ్రకుంట చలపతిరావు. తానా పాలక మండలి అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టిన మండలంలోని ఇనిమెట్ల గ్రామ నివాశి చలపతిరావు గ్రామాభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. నేడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ఇనిమెట్ల, గణపవరం, రాజుపాలెం, అనుపాలెం, అంచులవారి పాలెం తదితర గ్రామాల్లో ఉన్న మొత్తం పది పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ప్రారంభించేందుకు తనవంతు ఆర్థికసాయం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఒక్కో తరగతి గదికి రూ.1.50లక్షలు ఖర్చు అవుతాయని వాటిలో రూ.45వేలు తన సొంత నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమానికి తనవంతు ఆర్థికసహాయంగా రూ.5లక్షలు అందజేశానన్నారు.



నీలిమా బృందాన్ని సత్కరిస్తున్న డైరెక్టర్ విజయభాస్కర్, తుర్లపాటి

కూచిపూడి నాట్యంపై నీలిమ కృషి అభినందనీయం

విజయవాడ కల్చరల్ : కూచిపూడి నాట్యాన్ని ఏ దేశస్థుడు తిలకించినా అందరూ ఒకేలా ఆస్వాదించే లక్షణం, విశిష్టత ఏమిటనే విషయంపై నర్తకి నీలిమా చేసిన కృషి అభినందనీయమని ఏపి ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ అన్నారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో గురువారం ఏపి ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్యాచార్యుడు సిహెచ్.అజయ్‌కుమార్ బృందం కూచిపూడి నృత్యాంశాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నీలిమాతో పాటు, ఆమె నాట్య బృందాన్ని డైరెక్టర్ విజయభాస్కర్, సీనియర్ పాత్రికేయులు తుర్లపాటి కుటుంబరావు, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కె.గోవిందరాజన్, మృదంగ విద్వాంసులు విజయకుమార్‌లు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం నాట్యాచార్య అజయ్‌కుమార్ ప్రదర్శించిన 'భామా కలాపం' ప్రవేశదరువు అంశానికి అద్భుత అభినయ, నృత్యాన్ని ప్రదర్శించారు.

పీజీ పరీక్షలో సిబార్ విద్యార్థికి మొదటి ర్యాంక్

అభినందించిన యాజమాన్యం, అధ్యాపకులు

పెదకాకాని : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ ఏడాది జూలైలో నిర్వహించిన పీజీ పరీక్షల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో సిబార్ విద్యార్థి విశ్వ చైతన్య మొదటిర్యాంకు సాధించారు. రెండు తెలుగురాష్ట్రాల్లో హెల్త్ యూనివర్సిటీ పీజీ పరీక్షల్లో 82శాతం మార్కులు సాధించి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. గురువారం తక్కెళ్లపాడు సిబార్ దంతవైద్య కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఆ విద్యార్థినిని అభినందించారు. డాక్టర్ విశ్వ చైతన్య బీడీఎస్ కోర్సును విష్ణు డెంటల్ కళాశాలలో చదివారు. ఎండీఎస్ (పీజీ) కోర్సు చదివేందుకు 2014లో సిబార్ కళాశాలలో చేరారు. తెనాలికి చెందిన నాగేశ్వరావు, అనురాధ దంపతుల కుమారుడైన చైతన్య చదువులో ప్రథమస్థానంలో నిలుస్తూ వస్తున్నాడు. ఈ ఏడాది జూలై 4,5 తేదీల్లో ఆంధ్రాలో, 8,9 తేదీల్లో తెలంగాణాలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పీజీ



విశ్వచైతన్యను అభినందిస్తున్న యాజమాన్యం

విద్యార్థులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ చైతన్యను సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణ ప్రసాద్, చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి కృష్ణ మోహన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

నేడు కృష్ణానది పరిరక్షణ యాత్ర

తుళ్లూరు: కృష్ణానది పరిశీలన - పరిరక్షణ యాత్ర శుక్రవారం తుళ్ళూరు మండలంలో జరుగుతుందని రాజధాని ప్రాంత రైతు, రైతు కూలీ హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ అనుమోలు గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రలో రామన్ మెగసెసె అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్, నేచురల్ సిటీస్ రూపకర్త ప్రొఫెసర్ విక్రమ్ సోని, ఏక్తా పరిషత్ చైర్మన్ రాజగోపాల్, ఆర్థిక, సామాజిక, పట్టణ పరిశోధన నిపుణులు ప్రొఫెసర్ రామచంద్రయ్య, జలసాధన సమితి అధ్యక్షుడు దూశర్ల సత్యనారాయణ, పర్యావరణ పరిరక్షకుడు గోవిందాచార్యులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో అనేకమంది నదీ పరిరక్షణ కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.

గురి తప్పని బాణం

● జ్యోతి సురేఖ పేరు అర్జున అవార్డుకు సిఫార్సు

● ఆనందం వెలిబుచ్చుతున్న క్రీడాకారిణి జ్యోతి సురేఖ, తల్లిదండ్రులు



ఆంధ్రజ్యోతి, విజయవాడ: అర్జున అవార్డు.. క్రీడల్లో ఆ ఘనత అతి కొద్ది మందికే దక్కుతుంది. ఆ శిఖరాన్ని చేరుకోవాలంటే కఠోర శ్రమతోపాటు ఎంతో ఓర్పు, నేర్పు అవసరం. చిన్న వయసులోనే విజయవాడకు చెందిన విలువిద్య క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఆ ఘనత దక్కనుంది. ప్రస్తుతం ఆమె పేరును అధికారులు అర్జున అవార్డుకు సిఫార్సు చేశారు. ఎంపిక ఇక లాంఛనమే. దీంతో నగరంతోపాటు జ్యోతి ఇంట్లో కూడా సందడి వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా జ్యోతి సురేఖ, ఆమె తల్లిదండ్రులు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. క్రీడలపై తమ కుటుంబానికి ఉన్న మక్కువ కొద్దీ ఆడపిల్ల అయినా.. క్రీడల్లో నిలదొక్కుకోగలదనే నమ్మకంతో ప్రోత్సహించామని తల్లిదండ్రులు సురేంద్రకుమార్, శ్రీ దుర్గాలు తెలిపారు. ఐదేళ్ల వయసులోనే కృష్ణానదిలో ఐదు కిలోమీటర్ల మేర ఈత కొట్టి రికార్డు సృష్టించిన తమ కుమార్తె భవిష్యత్తులో పేరు నిలబెడుతుందని ముందే ఊహించినట్లు తండ్రి సురేంద్ర వివరించారు. 2012లో సురేఖను రెండుసార్లు అమెరికాకు పంపించి శిక్షణ ఇప్పించామన్నారు. రాష్ట్రంలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, అవకాశాలు, సౌకర్యాలు కల్పిస్తే సత్తా చాటగలుగుతారని జ్యోతి తండ్రి తెలిపారు. తన కుమార్తెకు ఇంత పేరు వస్తున్నందుకు ఆనందపడాలో.. తమ రాష్ట్రం నుంచి ఆడనందుకు బాధపడాలో తెలియడంలేదని విచారం వ్యక్తం చేశారు. అధికారులు సకాలంలో స్పందించి సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో గోకరాజు గంగరాజుకు చెందిన స్థలంలో ప్రాక్టీసు చేయాల్సిన పరిస్థితిని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఇండియాలో ఆర్చరీ తరపున రికార్డుల్లో అధిక శాతం తన కుమార్తె పేరున ఉన్నందుకు ఆనందం వ్యక్తంచేశారు. దేశ రికార్డుల్లో ఒకటైన 720 గ్రేడుకు 699 మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకును సొంతం చేసుకుందని, అలాగే వరల్డ్ వైడ్‌గా ఉత్తమ ర్యాంకు 12ను సాధించిన తన కుమార్తె కొన్ని పోటీల్లో పాల్గొనని కారణంగా ప్రస్తుతం 22వ ర్యాంకులో కొనసాగుతుందని చెప్పారు.

అమ్మా నాన్న ప్రోత్సాహమే...

జర్మనీలో జరగబోవు వరల్డ్ ఛాంపియన్‌షిప్ వెళ్లబోతున్న కారణంగా న్యూఢిల్లీలో ఉన్న జ్యోతి సురేఖతో 'ఆంధ్రజ్యోతి' ఫోన్లో సంభాషించింది. తన పేరును సిఫారసు చేయడంపై ఆనందం వ్యక్తం చేసింది. తనకు మొదట్నుంచి క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువని, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం అందుకు ఊతమిచ్చిందని తెలిపింది.

మురిసిన 'నడింపల్లి'

చెరుకుపల్లి: జ్యోతిసురేఖకు అధికారులు అర్జున అవార్డుకు సిఫారసు చేయడంతో ఆమె స్వగ్రామం చెరుకుపల్లి మండలం నడింపల్లిలో పండగ వాతావరణం కనిపించింది. జ్యోతిసురేఖ గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఆర్చరీలో రాణిస్తూ ఆర్చరీ ఉమెన్స్ కాంపౌండ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో 12వ స్థానానికి చేరింది. తమ ప్రాంత క్రీడాకారిణి జ్యోతిసురేఖకు అర్జున అవార్డుకు సిఫారసు చేయడంపై రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్, చెరుకుపల్లి ఎంపీపీ మొఖమాటం పార్వతి, జడ్పీటీసీ పిట్టు శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అవ్వారు రామారావు, రేపల్లె మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నం కిషోర్, తహశీల్దారు ఎ.శేషకుమార్, ఎంపీడీవో సుభాని హర్షం వ్యక్తం చేశారు.

279 జీవోను రద్దు చేయాలి

విజయవాడ, సెంట్రల్: టీడీపీ అధికారంలోకి రాగానే 110 మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో పారిశుధ్య పనులను ప్రైవేటీకరించి ఆ కాంట్రాక్టును పచ్చచొక్కా నేత లకు దారాదత్తం చేయడానికి 279 జీవోను తీసుకొచ్చిందని ఏఐటీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు దుయ్యబట్టారు. హను మాన్‌పేట దాసరి భవన్‌లో ఏర్పాటు చేసిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఓబులేసు మాట్లాడుతూ 279 జీవో సరిపోక ఇటీవల 159, 160 జీవోలను తీసుకువచ్చి సామూహికం గా సొంతపార్టీ కాంట్రాక్టర్ల చేతికి టెండర్లు వచ్చేలా రూపొందించారని విమర్శించారు. 279 జీవో రద్దు చేసి పారిశుధ్య కార్మికులకు చెందిన సొసైటీల హక్కులు కాపాడేందుకు సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు జి.రామచంద్రయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కిర్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి ఆసుల రంగ నాయకులు,సుబ్బారాయుడు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ పోటీల ఎంట్రీ గడువు పెంపు

విజయవాడ: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మరింత మంది ఫొటోగ్రాఫర్లకు అవకాశం కల్పించేందుకు ఎంట్రీ గడువు పొడిగించనున్నట్లు సమాచార పౌర సంబధాల శాఖ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫొటోగ్రఫీ విభాగంలో మూడు కేటగిరీల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆఖరు తేది ఈనెల పది వరకు గడువు పొడిగించామన్నారు. ఈ పోటీల్లో కేటగిరీల వారిగా నిర్ధేశించిన అంశాలు మొదటిగా పోలవరం, పట్టిసీమ, పొలం పిలుస్తుంది, ఇంకా రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయ పండుగలు, స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఎన్టీఆర్ గృహ నిర్మాణం, చంద్రన్న చేయూత, ఉత్తమ వార్తా చిత్రాలు వంటి పలు కేటగిరీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

మరింత సమాచారం కోసం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అసిస్టెంట్ డైరెక్టర్, కమిషనర్ ఐఅండ్ పీఆర్ టెలిఫోన్‌లో సంప్రదించాలనుకునే వారు జి.శ్రీరామ్ 9849076758, ఎస్ రమేష్ 8977353470 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మేమేం చేశాం ?

- ●సీసీఎల్‌ఏను ఆశ్రయించిన వీఆర్‌ఏలు
- ● వివరణ కోరిన సీసీఎల్‌ఏ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పదోన్నతులకు అర్హత ఉన్నా.. తాత్కాలికంగా విధుల్లోకి తీసుకున్నారన్న ఉద్దేశ్యంతో తమ అవకాశాలపై తహసీల్దార్ నీళ్లు చల్లారంటూ అర్బన్ రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయ వీఆర్‌ఏలు ఆందోళన బాట పట్టారు. ఏకంగా రాష్ట్ర భూ పరిపాలనా కమిషనర్ (సీసీఎల్‌ఏ)కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించిన సీసీఎల్‌ఏ, తక్షణం దీనిపై నివేదికను పంపించమంటూ అర్బన్ తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వీఆర్‌ఏ పోస్టుల భర్తీకి సంబంధించి నిషేధం అమల్లో ఉండగా 2007, ఆ తర్వాత సంవత్సరాల్లో వరుసగా అప్పట్లో విజయవాడ రెవెన్యూ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా వీఆర్‌ఏలను నియమించుకోవటం జరిగింది. 2007లో 11 మందిని, 2008లో ఇద్దరు, 2009లో ఇద్దరి చొప్పున నియమించుకోవటం జరిగింది. తాత్కాలికంగా తీసుకున్న వారిలో బాబూరావు, జోజిబాబు, శ్రీనివాసులు, నాగరాజు, ఎండీ నజీర్ అహ్మద్, ఇసాక్, బెంజిమన్, అరుణకుమారి, రవి, రమేష్‌బాబు , శేషగిరిరావు, పద్మావతిలు ఉన్నారు. అప్పటి తహసీల్దార్ ఆదేశాల మేరకు స్టేట్‌గెస్ట్ హౌస్, కలెక్టర్ బంగళా, సబ్ కలెక్టర్ బంగళాలలో పనిచేశారు. అవసరార్ధం సేవలను ఉపయోగించుకుంటున్నారు. ఏడాది కిందట విధులను సక్రమంగా నిర్వహిస్తూ పదోన్నతికి అవకాశం ఉన్న వారి జాబితాలను జిల్లా హెడ్ క్వార్టర్ కోరింది. జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల నుంచి పదోన్నతులకు అర్హుల జాబితాలను పంపించటం జరిగింది. విజయ వాడ అర్బన్ కార్యాలయం పరిధిలో పనిచేసే తాత్కాలిక వీఆర్‌ఏలకు సంబంధించిన జాబితా మాత్రం వెళ్లలేదు. తాత్కాలికంగా గతంలో తీసుకున్నప్పటికీ అనేక సంవత్సరాల నుంచి వీరు వీఆర్‌ఏలుగా పని చేస్తున్నారు. ఆరు నెలల కాలానికి ముందుగా తీసుకున్నప్పటికీ ప్రతి సారి మరో ఆరు నెలల కాలానికి పొడిగిస్తున్నారు. దాదాపుగా ఏడు నుంచి పది సంవత్సరాలుగా వీరంతా పనిచేస్తున్నారు. ఏడాదికి మించి ఎవరైనా పనిచేస్తే ప్రభుత్వ రంగ సంస్థల్లో వారిని క్రమబద్ధీకరణ చేస్తారు. ఆర్టీసీ వంటి సంస్థలలో కూడా క్రమబద్దీకరణ ఉంటుంది. అలాంటిది ఒక ప్రభుత్వశాఖలో పనిచేసే వీఆర్‌ఏలు సంవత్సరాల కాలం నుంచి పనిచేస్తూ సీనియారిటీని సాధించినా.. పదోన్నతులకు దూరంగా ఉండాల్సి వస్తోంది. తాత్కాలికంగా తీసుకున్నారన్న పేరుతో వీరి పేర్లను పరిగణనలోకి తీసుకోకపోవటంతో వీఆర్‌ఏ లంతా ఆందోళన బాట పట్టారు. ప్రస్తుత తహసీల్దార్ శివరావు గెస్ట్‌హౌస్‌లో పనిచేయమని ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

మిర్చి అక్రమ రవాణా..!

- ●మింగుడు పడని యార్డు కొనుకోళ్లు
- ●మార్కెటింగ్ శాఖ కళ్లు గప్పుతున్న కోల్డ్ స్టోరేజీ యాజమాన్యాలు
- ●సెస్ చెల్లించకుండానే..

నందిగామ: మార్కెటింగ్ శాఖ అధికారుల కళ్లు గప్పి కోల్ట్ స్టోరేజీ యాజమాన్యాలు మిర్చిని అక్రమ రవాణా చేస్తున్నాయి. ఇటీవల పలు మార్లు దాడులు నిర్వహించి ఎనిమిది లారీలను పట్టుకున్న మార్కెటింగ్ అధికారులు సెస్ వసూలు చేశారు. పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. కానీ వారి హెచ్చరికలు బేఖాతరు చేస్తూ స్టోరేజ్ యజమానులు నిర్భీతిగా సెస్ చెల్లించకుండా సరుకు రవాణా చేస్తున్నారు. బుధవారం కూడా అక్రమంగా మిర్చి తరలిస్తున్న లారీని పట్టుకున్న మార్కెటింగ్ సిబ్బంది వారి నుంచి సెస్ వసూలు చేశారు. గతంలో మార్కెటింగ్ సిబ్బంది కూడా స్టోరేజ్ యాజమాన్యాల అవినీతితో అంటకాగడం వల్ల వారి హెచ్చరికలు యాజమాన్యాలు లైట్ తీసుకుంటున్నాయి. నిన్న మొన్నటి వరకూ కోల్డ్ స్టోరేజ్‌ల వద్ద జరిగిన వ్యాపారానికి సంబంధించిన సెస్ చెల్లించకుండా లబ్ది పొందిన స్టోరేజ్ యజమానులకు యార్డులో కొనుగోళ్లు చేపట్టడం మింగుడుపడని అంశంగా మారింది. సరుకు పూర్తిగా యార్డు ద్వారా రవాణా జరుగుతున్న నేపథ్యంలో అక్రమార్జనకు ఇటీవల కొంత కళ్లెం పడింది. అయినా వారి ప్రయత్నాలు మాత్రం మానలేదు. కొందరు బినామీలతో రెవెన్యూ సర్టిఫికెట్లు పుట్టించి వారిని రైతులుగా చిత్రీకరించి వారి ద్వారా సరుకు రవాణా చేసే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకు కొందరు మార్కెటింగ్ సిబ్బంది కూడా సహకారం అందిస్తున్నారు. రాత్రి వేళల్లో బినామీల పేరుతో సరుకు రాష్ట్రాలు దాటుతుంది. దీని వల్ల లక్షలాది రూపాయల మార్కెట్ సెస్ అక్రమార్కుల పాలవుతుంది. నందిగామ యార్డు పరిధిలోని పలు స్టోరేజ్‌లో సుమారు నాలుగున్నర లక్షల క్వింటాళ్ల మిర్చి నిల్వలు ఉన్నాయి. గత నెలలో యార్డు ద్వారా కేవలం 15 వేల క్వింటాళ్ల మిర్చి అమ్మకాలు జరిగితేనే సుమారు రూ. ఆరు లక్షల ఆదాయం యార్డుకు సమకూరింది. ఈమేరకు పూర్తి సరుకు యార్డు ద్వారా క్రయవిక్రయాలు జరిగితే కోట్లలో యార్డుకు ఆదాయం రానున్నది. ఎలాగైనా యార్డులో కొనుగోళ్లను దెబ్బతీసి మార్కెట్‌పై పట్టు సాధించేందుకు అవకాశం ఉన్న అన్ని దారులను యాజమాన్యాలు అన్వేషిస్తున్నాయి. ఇందుకు మార్కెట్ సిబ్బంది కూడా కొంత మేర సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంత వరకూ యార్డు పరిధిలోని స్టోరేజ్‌లలో మిర్చి నిల్వలు, రైతుల పేర్లు కూడా మార్కెట్ సిబ్బంది సేకరించకపోవడం అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. వాస్తవానికి స్టోరేజ్‌లలోకి మిర్చి నిల్వ చేసే సమయంలోనే రైతు పేరు, ఎంత నిల్వ చేసింది సేకరించాల్సి ఉంది.

కానీ ఇంత వరకూ మార్కెటింగ్ సిబ్బంది ఆపని చేయలేదు. ఇప్పటికైనా మార్కెటింగ్ సిబ్బంది స్పందించి స్టోరేజ్‌ల రికార్డులను స్వాధీనం చేసుకొని క్రయ విక్రయాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అక్రమాలకు పాల్పడితే సహించం

కోల్ట్ స్టోరేజ్‌ల అక్రమాలపై మార్కెటింగ్ జేడీ రామాంజనేయులను వివరణ కోరగా, ఇకపై సెస్ చెల్లించకుండా అక్రమ రవాణా చేస్తే సహించేది లేదన్నారు. నందిగామ యార్డులో కొనుగోళ్లు జరుగుతున్నందున యార్డు పరిధిలోని స్టోరేజ్‌లు బహిరంగ వ్యాపారం నిలిపివేయాలని ఆదేశించారు. తక్షణమే స్టోరేజ్‌ల రికార్డులు స్వాధీనం చేసుకొని రైతుల వివరాలు సేకరిస్తామని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే స్టోరేజ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే విజిలెన్స్‌ను వినియోగిస్తామని చెప్పారు.

నోటీసులు ఇచ్చాం..

స్టోరేజ్‌లలో నిల్వలు, రైతుల వివరాలు తెలియజేయాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు యార్డు కార్యదర్శి గోవిందు తెలిపారు. నోటీసులు ఇచ్చి ఐదు రోజులు దాటిందని, తక్షణమే రికార్డులు తీసుకురావాలని మరో మారు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. స్టోరేజ్‌లలో మిర్చి, రైతుల వివరాలు యార్డులో పొందు పరుస్తామని, బినామీల పేరుతో సరుకు రవాణా చేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నిర్బంధ ఆంగ్ల మాధ్యమం దారుణం

ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

గుడివాడ (రాజేంద్రనగర్) : రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల్లో నిర్బంధంగా ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దుతూ నేటి వరకు తెలుగు మీడియం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయకపోవడం దారుణమని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో గురువారం ఆంగ్లమాధ్యమ విద్యకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఎంతమంది మొర పెట్టుకున్నా మున్సిపల్ మంత్రి ఏకపక్ష వైఖరితో మున్సిపల్ పాఠశాలను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఏకపక్ష వైఖరితో మున్సిపల్ మంత్రి మున్సిపాలిటిల్లో కార్పొరేట్ విద్యపేరుతో తన ఇష్టారాజ్యంగా ప్రయోగాలు చేస్తున్నారన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జీవో నెం 14 ద్వారా తెలుగు మీడియంను పూర్తిగా ఎత్తివేస్తూ 2017 జనవరి రెండున ఉత్తర్వులు జారీ చేశారని, ఆనాడు ఆందోళనలకు తలొగ్గిన మున్సిపల్ శాఖ తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా వేధిస్తుందన్నారు. దీంతో డ్రాప్‌ఔట్‌లకు కారణంగా మారిందన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మిగిలిన ఉద్యోగుల్లాగా 010 పద్దు కింద జీతాలు పొందుతున్నప్పటికీ పీఎఫ్ ఖాతాల నిర్వహణకు ఖజానా శాఖ అంగీకరించినా పీఎఫ్ కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పండిట్, పీఈటీ పోస్టులు ఉన్నతీకరించి నెలలు గడిచినా పదోన్నతులు కల్పించడంలేదన్నారు. అనేక ఉపాధ్యాయ సమస్యలపై ఈనెల 17న అమరావతిలో పురపాలక శాఖ సంచాలకు కార్యాలయాన్ని ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, డీటీఎఫ్, నాయకులు ప్రసాద్, పరసా శ్రీను, బి గోవర్ధనరావు, మీరా హుస్సేన్, భానుమతి పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలి

కలెక్టర్ లక్ష్మీకాంతం


విజయవాడ: జిల్లా వ్యాప్తంగా ఆయ మండల గ్రామాల్లో పని చేస్తున్న నీటి యాజమాన్యాలు సాగునీరు వృథా కాకుండా పొదుపు చర్యలు తీసుకోవాలనికలెక్టర్ బి.లక్ష్మీకాంతం సభ్యులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో నీటి యాజమాన్య సంస్థల సభ్యులు, డిస్కం, జల వనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సాగునీరు పంట భూములకు మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్ నీటి మట్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం నీటి వినియోగం జరగాలన్నారు. జలసిరి పథకం అమలులో భాగంగా లబ్ధిదారులకు బోర్లుకు విద్యుత్ కనెక్షన్లు సకాలంలో మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ జలసిరి లబ్ధిదారులకు విద్యుత్ కనెక్షన్లు, బోర్లుకు సబ్సిడి సక్రమంగా అందేలా చూడాలన్నారు.



సమావేశంలో సూచనలిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

● రూ.698.21 కోట్ల అంచనా వ్యయంతో పిలిచిన సీఆర్డీయే
● ఇటీవలే రూ.632.90 కోట్లతో 2 లేఅవుట్లకు బిడ్ల ఆహ్వానం

మరో 5 ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి టెండర్లు



(ఆంధ్రజ్యోతి, అమరావతి)
రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన వారికి ఇచ్చిన హామీల్లో ప్రధానమైనదైన ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి వాగ్దానాన్ని నెరవేర్చే క్రమంలో సీఆర్డీయే మరొక 5 లేఅవుట్లకు సంబంధించిన టెండర్లను పిలిచింది. రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లతో కూడిన ఈ లేఅవుట్లలో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల కల్పనను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశానుసారం వేగం పెంచిన సీఆర్డీయే తాజా బిడ్లను ఆహ్వానించింది. వీటి మొత్తం అంచనా విలువ రూ.698.21 కోట్లు.

రాజధాని ప్రాంతంలోని జోన్-2 లో ఉన్న అనంతవరం, నెక్కల్లు, నేలపాడు, శాఖమూరు, తుళ్లూరు (కొంత భాగం) ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి తాజా టెండర్లను పిలిచారు. వీటిల్లో రాజధాని నగరంలో కల్పించబోయే ప్రధాన మౌలిక వసతులు (ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)కు దీటైన సౌకర్యాలను అభివృద్ధి పరచేందుకు మొత్తం రూ.698.21 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ నిధులతో ఈ 5 లేఅవుట్లలో అత్యాధునిక రహదారులు, మురుగుకాల్వలు, నీటి సరఫరా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పునరుపయోగానికి ఉద్దేశించిన నీరు ఇత్యాది వాటికి సంబంధించిన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. వీటితోపాటు పర్యావరణానికి మేలు చేకూర్చేలా, వాతావరణ కాలుష్యానికి అడ్డుకట్ట వేసేలా పెద్దసంఖ్యలో మొక్కలను పెంచుతారు. ఈ పనులన్నింటినీ ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో చేయించనున్నారు. ఎంపికైన నిర్మాణ సంస్థలు సీఆర్డీయే నిర్దేశిత ప్రమాణాల మేరకు తాము అభివృద్ధి పరచిన మౌలిక వసతులను 7 సంవత్సరాల పాటు నిర్వహించాల్సి ఉంటుంది.

ఈ పనులను చేపట్టాలనే ఆసక్తి ఉన్న సంస్థలు సంబంధిత బిడ్లను ఈ నెల 7వ తేదీ నుంచి ఏపీ ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేసిన టెక్నికల్ బిడ్ల సమర్పణకు వచ్చే నెల 11వ తేదీ వరకు సీఆర్డీయే గడువునిచ్చింది. అదే రోజు సాయంత్రం 4 గంటలకు వాటిని తెరచి, వాటిల్లో అర్హత సాధించిన సంస్థలను గుర్తిస్తారు. అనంతరం అవి సమర్పించిన ఫైనాన్షియల్ బిడ్ల ఆధారంగా నిర్మాణసంస్థలను ఎంపిక చేస్తారు.

కాగా.. సీఆర్డీయే కొద్ది రోజుల క్రితమే రూ.632.90 కోట్ల అంచనా వ్యయంతో నెక్కల్లు, శాఖమూరు (కొంత భాగం) గ్రామాల లేఅవుట్లలో ప్రపంచస్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనకు బిడ్లను ఆహ్వానించిన సంగతి విదితమే.

నేడు రాయపూడిలో భూసేకరణపై సదస్సు

తుళ్లూరు: రాయపూడి లాండ్ పూలింగ్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు భూసేకరణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల తమ అభ్యంతరాలు, సమస్యలను, సూచనలను సదస్సులో తెలపవచ్చన్నారు.

మున్సిపల్ స్కూళ్లలో తెలుగు కొనసాగించాలి: ఫ్యాప్టో

ఆంధ్రజ్యోతి, అమరావతి: మున్సిపల్ స్కూళ్లలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి.హృదయరాజు డిమాండ్ చేశారు. మున్సిపల్ స్కూళ్లలో మాధ్యమం, ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం గురువారం నగరపాలక సంస్థలు, మున్సిపల్ కార్యాలయాల ముందు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు జయప్రదమయ్యాయని తెలిపారు. తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా తొలగిస్తూ, ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టాలంటూ జారీచేసిన జీవో నెం.14ను రద్దు చేయాలని, తెలుగు మాధ్యమ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని కోరారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు 'తత్కాల్ స్కీమ్'

ఆంధ్రజ్యోతి, అమరావతి: ఈ ఏడాది సెప్టెంబర్ 20 నుంచి జరగనున్న టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు 'తత్కాల్ స్కీమ్' కింద ఈనెల 7 నుంచి 11 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉందని ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) డైరెక్టర్ కె.రామశేషు ఓ ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఫీజుకు అదనంగా టెన్త్ పరీక్షలకు రూ.500, ఇంటర్ పరీక్షలకు రూ.1000 ఈ స్కీమ్ కింద చెల్లించాలని పేర్కొన్నారు. ఏపీ ఆన్‌లైన్ / మీసేవ/ పేమెంట్ గేట్‌వే ద్వారా ఫీజు చెల్లించవచ్చని ఆయన సూచించారు.

జీవో నెంబర్ 64ను తక్షణమే రద్దు చేయాలి


తరగతులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

బాపట్ల టౌన్: జీవో నెంబర్ 64ను రద్దు చేసి పాత జీవో 16ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు గురువారం తరగతులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఎంసెట్‌లో ర్యాంకులు తెచ్చుకుని ప్రభుత్వ కళాశాలల్లో చదువుకున్న తమకు ఉద్యోగాలు రావటం లేదని, ప్రైవేటు కళాశాలలకు ఇష్టానుసారంగా అనుమతులు మంజూరు చేసి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసీఏఆర్ ఎక్రిడేషన్ అవసరం లేకుండా ప్రైవేటు కళాశాలలకు అనుమతులివ్వటంతో నెలకు 4 రోజులు కళాశాలకు వెళ్లే విద్యార్థులు కూడా సర్టిఫికెట్లు పొంది వ్యవసాయశాఖలో ఎంపీఈవోలు, ఏవోలు, ఏడీఏలుగా ఉద్యోగాలు తెచ్చుకుంటున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం 64వ నెంబర్ జీవోను రద్దు చేయాలని, లేకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రుల సహకారం

● ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్


డిజిటల్ తరగతి గదులు ప్రారంభిస్తున్న జయరామ్

ఏబీపాలెం(పెదనందిపాడు): రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ అన్నారు. మండలంలోని ఎంఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో అమరావతి ఫౌండేషన్ కార్యదర్శి పెద్ది సాంబశివరావు సహకారంతో నిర్మించిన డిజిటల్ తరగతి గదులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. డిజిటల్ తరగతులతో హాజరు శాతం మెరుగవుతుందన్నారు. డిజిటల్ తరగతుల ద్వారా విద్యాబ్యాసం సులభతరమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నారని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. రాష్ట్రంలో 2,200 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్‌ఆర్ఐలు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, గ్రామాల్లో శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన రూ.7 లక్షలతోపాటు రూ.3 లక్షల ఎన్ఆర్ఐ నిధులతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఇందులో గుంటూరులో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్స్‌కు ఎన్ఆర్ఐలు సహకారం ఉంటుందన్నారు. మాజీమంత్రి మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో గ్రామస్తుల పర్యవేక్షణ అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు జయప్రసాద్(జేపీ), ప్రసాద్, చిట్స్ కళాశాల చైర్మన్ సుబ్బారావు, డిప్యూటీ డీఈవో రమేష్, ఎంపీడీవో షేక్ భాజాబీ, హెచ్ఎం లీలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నదులు, పరివాహక ప్రాంతాల పరిరక్షణ అవశ్యం

● సీఆర్డీయే కమిషనర్ శ్రీధర్‌ను కలిసిన 'వాటర్‌మ్యాన్' డాక్టర్ రాజేంద్రసింగ్
● 'వాటర్ పార్లమెంట్'కు హాజరు కావాల్సిందిగా ఆహ్వానం
● అమరావతిలో జలసంరక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నామన్న శ్రీధర్


రాజేంద్రసింగ్ తదితరులతో చర్చలు జరుపుతున్న శ్రీధర్, రామమనోహరరావు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)
జీవన ప్రదాతలైన నదులు, వాటి పరివాహక ప్రాంతాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని 'వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరొందిన డాక్టర్ రాజేంద్రసింగ్ అన్నారు. దేశవ్యాప్తంగా పలు ప్రదేశాల్లో జలసంరక్షణ కార్యక్రమాలను ఉద్యమస్ఫూర్తితో చేపట్టడం ద్వారా ప్రతిష్ఠాత్మక రామన్ మెగసెసే పురస్కారాన్ని పొందిన ఈయన కొద్ది రోజులుగా 'కృష్ణానది పరిరక్షణ యాత్ర' పేరిట ఈ నదీపరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాడాయన విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయానికి వచ్చి కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను కలిసి, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రసింగ్ దేశంలోని పలు నదుల స్థితిగతులపై తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. 'ఫ్లడ్ ప్లెయిన్స్' ప్రాధాన్యతను వివరించారు. జల సంరక్షణ, నదుల పరిరక్షణ, అభివృద్ధి అంశాల్లో తన మద్దతు ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానంగా అమరావతికి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో నీరు- మీరు పథకం అమలు సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని బీజాపూర్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న 'వాటర్ పార్లమెంట్'కు హాజరు కావాల్సిందిగా శ్రీధర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడి ఆదేశాను సారం అమరావతి రూపకల్పనలో జలసంరక్షణ, నీటివనరుల పరిరక్షణకు తాము అత్యంత ప్రాధాన్యమిచ్చినట్లు రాజేంద్రసింగ్‌కు తెలిపారు. రాజధానిలో ఉపరితలనీటిని మాత్రమే వినియోగిస్తామని, భూగర్భజలాల వాడకాన్ని నిరోధిస్తామని చెప్పారు. కేవలం జలవనరుల పరిరక్షణకే పరిమితమవకుండా వాటి అభివృద్ధి, విస్తరణకు పలు చర్యలు తీసుకుంటున్నామంటూ 30 మీటర్ల వెడల్పు మాత్రమే ఉండే కొండవీటి వాగును 175 మీటర్ల మేర వెడల్పు చేస్తున్నట్లు తెలిపారు. దానికి ఇరువైపులా సుమారు 60 మీటర్లలో వేలాది మొక్కలను పెంచబోతున్నట్లు చెప్పారు. ఈ వాగు విస్తరణకు 1500 ఎకరాలను కేటాయించామన్నారు. దీంతో ఇప్పటితో పోల్చితే కొండవీటి వాగులో మూడురెట్లు ఎక్కువ పరిమాణంలో నీరు ప్రవహించగలుగుతుందన్నారు. చట్టాలకు లోబడే అభివృద్ధి సాధనకు చర్యలు గైకొంటున్నామని చెప్పారు. ఈ భేటీలో జలసంరక్షణ, బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్‌పై సింగ్, శ్రీధర్‌లు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ అంశాలపై పరస్పరం సలహాలు, సూచనలు ఇచ్చి పుచ్చుకునేందుకు రానున్న రోజుల్లో ఇలాంటి మరి కొన్ని సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. డాక్టర్ విక్రంసోని, సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ వి.రామమనోహరరావు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పరిశోధనలు



నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉంది. శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పరిశోధనలు చేయాలి. దాని ఫలితాలు అధ్యయనం చేసి క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. జనాభా ఆహార అవసరాలు తీర్చడంలో వర్టికల్ ఫార్మింగ్ మంచి ఆలోచన. దీంతో సత్ఫలితాలు వస్తాయి.

- బి.ప్రసాద్, పీడీ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మా), కృష్ణాజిల్లా

కూరగాయల తోటల్లో సత్ఫలితాలు



ఇంటి పెరటి, డాబాలపై కూరగాయల పెంపకానికి సబ్సిడీపై కిట్‌లు అందిస్తున్నాం. మూడేళ్లుగా కూరగాయలు, తోటల పెంపకం చేపట్టే వారు పెరుగుతున్నారు. ఒక్క విజయవాడలోనే 1,656 కిట్‌లు గతేడాది అందజేశాం. ఔత్సాహికులు ముందుకు వస్తే అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఎక్కువ నీరు అవసరం లేకుండా పురుగుమందులు, కృత్రిమ ఎరువులతో పనిలేకుండా కేవలం వేప కషాయంతోనే చీడపీడలు నివారణ ఈ పద్ధతిలోనే సాధ్యం. - వి.సుజాత, ఏడీ, ఉద్యానవన శాఖ

ఆదా.. ఆరోగ్యం



గత ఏడాదిగా ఇంటిపై కూరగాయలు పెంచుతున్నాం. నలుగురు సభ్యులున్న మా కుటుంబానికి అవసరమైన కూరగాయలు పండుతున్నాయి. పురుగు మందులు వాడకుండా, వీటిని పెంచడంతో వ్యాధుల భయం తొలగింది. చీడపీడల మాటే తలెత్తడం లేదు. అన్ని రకాల కూరగాయలు పెంచుతున్నాం.

-బొబ్బిలి ఆల్ఫ్రెడ్స్, విజయనగర్ కాలనీ, గుణదల

పురుగుమందుల భయంతోనే డాబాపై సాగు



పది నెలలుగా కూరగాయల పెంపకం చేపట్టాను. ఆకుకూరలు బాగా పెరిగాయి, టమోటా, వంకాయలు పండించాం. మార్కెట్‌లో కొనాలంటే పురుగుమందుల భయం వెంటాడుతోంది. పెరటిలో స్థలంలో లేక డాబాపై పెంచుతున్నాం. పొట్ల, కాకర వంటి తీగ జాతి కూరలు కాస్తున్నాయి. ముగ్గురికి అవసరమైన కూరగాయల్లో 50 శాతం ఇంటిలోనే పండించుకుంటున్నాం.

-పి. విజయలక్ష్మి, న్యూ పోస్టల్ కాలనీ, పటమట

హైడ్రోపోనిక్స్ పద్ధతిలో పశువుల మేత



పశువుల మేతను పెంచడానికి హైడ్రోపోనిక్స్ టెక్నాలజీ వాడేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. మంచి ఫలితాలు వచ్చాయి. పచ్చమేతను క్రేట్లలో పొడుగ్గా పెంచుతున్నారు. హైడ్రోపోనిక్స్ పరికరాలు వ్యయం ఎక్కువ కావడం సమస్యగా ఉంది. తక్కువ ఖర్చుతో వాటిని రూపొందిస్తే చాలు. దీనికికూడా ఇదే ఇబ్బంది ఎదురవుతుంది.

- సాయిగోపాల్, పశుసంవర్ధక శాఖ

ఏరోపోనిక్స్ వస్తే చిరుధాన్యాలు కూడా పండిస్తాం



ఐదేళ్ల నుంచి కూరగాయలను టెర్రస్ (డాబా)పై తోటలో పెంచుతున్నాం. ప్రారంభంలో తక్కువ స్థాయిలో పెంచినా ఏడాదిగా కూరగాయలు, పండ్ల పెంపకం చేపట్టాను. ఆరోగ్యకరమైన ఆహారం అందుతోంది. మా కుటుంబంలో ఐదుగురికి అవసరమైన కూరగాయలు ఇంటిలోనే పండించుకుంటున్నామని ఆనందంగా ఉంది. ఏరోపోనిక్స్ సాంకేతికత అందుబాటులోకి వస్తే చిరు ధాన్యాలను కూడా పండించవచ్చు.

- కె.చాముండేశ్వరి, సీతారామపురం, విజయవాడ

గాల్లో సేద్యం... చేసేద్దాం...!

పెరిగిపోతున్న జనాభా కారణంగా వ్యవసాయ భూములు జనావాసాలుగా మారుతున్నాయి. సారవంతమైన సాగుభూములు తగ్గిపోతున్నాయి. జనం పెరిగి సేద్యం చేసే స్థలం లేక, నీళ్లు సరిపోక పోతే ఉత్పాదకతపై ప్రభావం పడుతుంది. ఆహార భద్రతకు ముప్పు రావచ్చు. ఇలా మనకేర్పడుతున్న, ఏర్పడబోయే సమస్యలకు పరిష్కారంగా భవిష్యత్తు కోసం తయారవుతున్న అత్యాధునిక వ్యవసాయ పద్ధతే ఏరోపోనిక్స్. దీనిలో వ్యవసాయానికి నేల అక్కర్లేదు. తోటలు పెంచేందుకు నీరు అవసరం లేదు. మందులు, ఎరువుల ఊసే రాదు. మరి మొక్కలు ఎలా పెరుగుతాయి. గాల్లోనా?! నిజమే ఇక మొక్కల్ని గాల్లోనూ పెంచవచ్చు. పెరిగిపోతున్న కూరగాయల ధరలకు కళ్లెం వేయవచ్చుంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

నీటి తేమతోనే మొక్కలు పెంచే విధానం

కేవలం నీటి తేమతో గాల్లో మొక్కలను పెంచడాన్ని ఏరోపోనిక్స్ అంటారు.

ఏరోపోనిక్స్ అనే పదం గ్రీకు భాష నుంచి వచ్చింది. ఏరో అంటే గాలి, పోనిక్ అంటే శ్రమ లేదా పని అని అర్థం. ఈ పద్ధతిలో మొక్క కాండం ఒక ఉపరితలాన్ని ఆధారం చేసుకుని గాల్లో వేలాడుతూ ఉంటుంది. దాని వేరు భాగాన్ని మాత్రం వెలుతురు నుంచి కాపాడేందుకు పూర్తిగా మూసి ఉన్న, లేకపోతే సగం మూసి ఉన్న ఛాంబర్లలో ఉంచుతారు. వీటిలో మొక్కల వేళ్లకు ఒక పైపు ద్వారా నీటితుంపర్లను చల్లే స్ప్రింక్లర్లు ఉంటాయి. న్యూట్రియెంట్ వాటర్ పేరిట పోషకాలతో నిండిన నీళ్లను నిర్ణీత కాల వ్యవధుల్లో స్ప్రింక్లర్లు మొక్కలకు అందజేస్తుంటాయి. దీనిలో నైట్రోజన్, పొటాషియం, ఫాస్పరస్, మాంగనీసు, ఇనుము వంటి రకరకాల ఖనిజ లవణాలు పోషకాలు ఉంటాయి. కేవలం స్ప్రింక్లర్లు చిమ్మిన నీటిలోని తేమను పీల్చుకుని మొక్క పెరుగుతుంది. మిగిలిన నీటి బిందువులు మళ్లీ డ్రెయిన్ పైపు నుంచి రిజర్వాయర్‌లోకి చేరతాయి.



హైడ్రోపోనిక్స్ పద్ధతిలో పెంచిన పశువుల మేత

- ● నీటి కొరత, నేల కొరతలకు విరుగుడు
- ● పురుగు మందుల రహిత ఆహారానికి మార్గం
- ● నీటి తేమతో మొక్కలు పెరుగుతాయి
- ● రైతు ఆర్థికప్రగతి, పల్లె స్థితిగతిని మార్చే ఏరోపోనిక్స్



విజయలక్ష్మి డాబాపై విరగకాసిన పొట్లకాయలు, ఇతర కూరగాయలు

తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడులు



డాబా తోట పనిలో సేద తీరుతున్న విశ్రాంత ఉద్యోగి ఆల్ఫ్రెడ్

ఈ విధానంలో సేద్యం చేస్తే 98 శాతం నీరు ఆదా అవుతుందని నాసా ఒక పరిశోధనలో తేల్చింది. ఈ పద్ధతిలో మొక్కలు పెంచితే 60 శాతం తక్కువ ఎరువుల వాడకం, 100 శాతం పురుగు మందుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. నాసా అధ్యయనం ప్రకారం ఈ విధానంలో మామూలు కన్నా మూడు రెట్లు త్వరగా మొక్కలు పెరుగుతాయి. మిసిసిపీ విశ్వవిద్యాలయం సాధారణ పంట దిగుబడులకూ, ఈ పద్ధతిలో ఉత్పత్తికి నడుమ పోలికలతో అధ్యయనం చేయగా పలు ఆసక్తికరమైన ఫలితాలు వెలుగు చూశాయి. ఏరోపోనిక్‌లో సగటున 30 శాతం అధిక రాబడి వచ్చినట్లు తేలింది. అందులో తులసి వంటి పంటలు 19 శాతం అధిక దిగుబడిని ఇస్తే చెర్రీ, టమోటాలు 35 శాతం, దోసకాయలు 7 శాతం, గుమ్మడి కాయలు 50 శాతం, క్యాప్సికమ్ 53 శాతం అధిక దిగుబడి సాధించాయని తేలింది. ఇలా ఏడాది పొడవునా సేద్యం చేయవచ్చు. ఈ విధానంలో తెగుళ్ల అరుదుగా సోకుతాయి.

వర్టికల్ టవర్స్, వర్టికల్ ఫార్మింగ్(నిట్టనిలువుగా పెంచే తోటలు)తో సేద్యాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల పంట మొత్తానికి అవసరమైన స్థలంలో కంటే పది శాతం చోటులోనే చేయవచ్చు. ఇప్పటికే భారత్‌తో సహా అనేక దేశాల్లో ఈ విధానాన్ని అవలంబిస్తున్నారు. ఇళ్ల బాల్కనీలు, డాబాలపైన కూరగాయల పెంపకం ఇప్పటికే విజయవాడలో సైతం ప్రారంభమైంది. పంటలకు మాత్రం ఇంకా పాకలేదు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించి సబ్సిడీపై అవసరమైన పరికరాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ విధానం విజయవంతమై పల్లెటూళ్లకు చేరువైతే రైతే రాజుగా మారిపోతాడు.

డిటెన్షన్..

- ● 5, 8 తరగతులకు బోర్డు పరీక్షలు
- ● డ్రాపవుట్స్ అధికమవుతాయని పలువురి ఆందోళన
- ● విద్యా ప్రమాణాలు పెంపునకే అంటున్న కేంద్ర ప్రభుత్వం
- ● ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాకే అమలు చేయాలంటున్న విద్యావేత్తలు



ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానం మంచిదే అయినా పలు దుష్పరిణామాలకు దారితీసే ప్రమాదముందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 5. 8 తరగతుల్లో డిటెన్షన్ వల్ల పై క్లాసులకు వెళ్లలేని పిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న వాదన వినిపిస్తోంది. వీరంతా బాలకార్మికులుగా మారే ప్రమాదం ఉంది. డిటెన్షన్ విధానం అమలు చేయడానికి ముందు పాఠశాలలను బలోపేతం చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయు డిని నియమించాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి. ముందుగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, పేద విద్యార్థులకు రెండు పూటలా భోజనం, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పాదరక్షలు, ఆర్థిక సహాయం అందజేయాలి. అప్పుడే పేదపిల్లలు పాఠశాలలకు రాగలుగుతారు. అందరికి విద్య అనేది సాధ్యమవుతుంది. ఇవన్నీ అమలు చేయకుండా డిటెన్షన్ విధానం అమలు చేస్తే పేద పిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.

- విజయవాడ సెంట్రల్

విద్యా వ్యవస్థలో ప్రస్తుతం కొనసాగుతున్న నాన్-డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసి 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానం తిరిగి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం ప్రధాని అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం విద్యారంగంలో సంచలనంగా మారింది. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులను 5, 8 తరగతుల్లో నిలిపివేయడానికి రాష్ట్రాలకు వీలుగా బాలల ఉచిత, నిర్బంధ విద్య హక్కు సవరణ బిల్లులో తగిన మార్పులు చేయనున్నారు. ఈ మేరకు బిల్లును ఆమోదం నిమిత్తం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థులు ఆయా తరగతుల్లో ఉత్తీర్ణులు కాకపోయినా 8వ తరగతి వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పైతరగతికి వెళ్లగలుగుతున్నారు. డిటెన్షన్ విధానం పట్ల అనుకూల, వ్యతిరేక వాదనలు వినిపిస్తున్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1969 నుంచి డిటెన్షన్ విధానం రద్దు చేసి నాన్ డిటెన్షన్ విధానాన్ని అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అమల్లోకి తీసుకువచ్చారు. విద్యార్థుల డ్రాపవుట్స్ తగ్గించాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులందరు బడుల్లో చేరి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేశారు. కేవలం 7, 10 తరగతులకు మాత్రమే డిటెన్షన్ అమలు చేశారు. 2008 నుంచి 7వ తరగతికి కూడా డిటెన్షన్ తొలగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 70 లక్షల మంది విద్యార్థులు పాఠశాల విద్యలో ఉన్నారు. ఇందులో 40 లక్షల మంది ప్రైవేట్, 30 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పుడు డిటెన్షన్ విధానం తీసుకువస్తే వీరందరిపై ఇది ప్రభావం చూపే అవకాశం ఉంది. డిటెన్షన్ అమలు చేస్తే 5, 8 తరగతులకు 10వ తరగతి తరహాలో కామన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో పాస్ మార్కులు తప్పనిసరి. విద్యార్థి ఏదైనా ఒక సబ్జెక్టులో ఫెయిలైతే మేలో మళ్లీ పరీక్ష రాసి పాస్ కావాల్సి ఉంటుంది. ఈ మేరకు విద్యా హక్కు చట్టాన్ని సవరిస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

డిటెన్షన్ విధానంపై ఆందోళనలు...

- ◆ డ్రాపవుట్స్ పెరిగే అవకాశం ఉంటుంది.
- ◆ ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలు ఎక్కువగా చదువుతున్నారు. వారిలో ఫెయిల్ అయిన వారు చదువుకు దూరమయ్యే అవకాశం ఉంది.
- ◆ డ్రాపవుట్ అయిన వారు బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉంది.
- ◆ ఇప్పటికి ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లోని అనేక పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం చేర్చుకోలేని పరిస్థితిలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో డిటెన్షన్ విధిస్తే ప్రయోజనం ఏమి ఉందని విద్యావేత్తలు అంటున్నారు.

డిటెన్షన్ విధానం ప్రయోజనాలు...

- ◆ విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంది.
- ◆ ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది.
- ◆ ప్రస్తుతం 6వ తరగతిలో ప్రవేశించే విద్యార్థుల్లో చాలా మందికి కనీస స్థాయి అభ్యసన స్థాయి ఉండటం లేదు. డిటెన్షన్‌తో ఈ సమస్య తప్పుతుంది.
- ◆ విద్యా ప్రమాణాలు పెరిగి పిల్లల భవిష్యత్తుకు దోహదం అవుతాయి.
- ◆ అభ్యసన స్థాయిలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మధ్య వ్యత్యాసం తగ్గుతుంది. తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి.
- ◆ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతుంది.

డిటెన్షన్ విధానాన్ని స్వాగతిస్తున్నాం



డిటెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలనే ఆలోచనను స్వాగతిసున్నాం. దీని వల్ల విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. కనీస అభ్యాసన స్థాయి మెరుగుపడుతుంది. పాఠశాల స్థాయి పూర్తి చేసి బయటకు వెళ్లే విద్యార్థి తగిన నైపుణ్యాలు కలిగి ఉంటాడు. అయితే ఈ విధానం విజయవంతం కావాలంటే ముందుగా ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి.

- కె.శ్రీనివాస్, ప్రిన్సిపాల్, మాస్టర్‌మైండ్స్ సీఏ విద్యా సంస్థ

డ్రాపవుట్స్ పెరుగుతాయి



డిటెన్షన్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. దీనివల్ల డ్రాపవుట్స్ పెరుగుతాయి. దీనికి బదులు నాణ్యమైన విద్య గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందించాలి. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి. పేద విద్యార్థులకు రెండు పూటలా భోజనం, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పాదరక్షలు, ఆర్థిక సహాయం అందజేయాలి. డిటెన్షన్ వల్ల సమస్య మరింత జటిలమవుతుంది. డ్రాపవుట్స్ పెరిగి విద్యార్థులు బాల కార్మికులుగా మారే ప్రమాదం ఉంది. డిటెన్షన్ విధానం వల్ల సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం చేరుకోవడం కష్టమవుతుంది.

- మూకల అపారావు, ఎస్‌టీయూ (ఉపాధ్యాయ సంఘం) నాయకులు

డిటెన్షన్ విధానం సరికాదు

డిటెన్షన్ విధానం సార్వజనిక ప్రాథమిక విద్య అమలుకు విరుద్ధం. పాఠశాల స్థాయిలో డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టడం సమంజసం కాదు. అందరికీ విద్య రాజ్యాంగపు హక్కు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ భౌతిక వనరులు కల్పించాలి. గురుకులాల మాదిరిగా అన్ని పాఠశాలల్లో రెండు పూటలా భోజనం అందించాలి. అన్ని వర్గాల పిల్లలకు పుస్తకాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలి. కులాలకు అతీతంగా విద్యనందించాలి.

- ఏ. రవిచంద్ర, పీడీఎస్‌యూ (విద్యార్థి సంఘం)-రాష్ట్ర అధ్యక్షులు

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

గుణదల: స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఫ్లాగ్‌షిప్‌కు సంబంధించిన పరీక్ష కేంద్రాల వద్ద శనివారం నుంచి 24వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. భవానీపురం, సూర్యారావుపేట పరిధిలోగల రెండు కేంద్రాల్లో పరీక్షలు మూడు షిఫ్టులుగా జరగనున్నాయన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్న ప్రాంతంలో 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గణేష్‌ని విగ్రహం రాష్ట్రానికే గర్వకారణం

అంబికా కృష్ణ

విజయవాడ : డూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అతి పెద్ద గణేష్‌ని విగ్రహం రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ అంబికా కృష్ణ అన్నారు. గాంధీనగర్ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్మిస్తున్న 72 అడుగుల గణేష్‌ని విగ్రహ నమూనాను అంబికాకృష్ణ గురువారం ప్రారంభించారు. ఆధ్యాత్మికతకు ప్రతిరూపం అయిన గణేష్‌ని విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వినాయక చవితి మొదటి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, బొండా ఉమా తనయుడు బొండా సిద్ధార్థ సేవా సమితి ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, విస్సంశెట్టి శ్రీనివాసరావు, పేర్ల రవి, ముక్తేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బందరులో నాలుగు 'అన్న క్యాంటిన్లు'

మచిలీపట్నంటౌన్: పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మికులకు ఒక పూట తక్కువ ధరకు భోజనం పెట్టాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం బందరు పట్టణంలో నాలుగు 'అన్న క్యాంటీన్లు' ప్రారంభించనుంది. పేదవర్గాలు, కార్మికులు ఉండే ప్రాంతాల్లో రూ.5లకు 250 గ్రాముల భోజనం పెట్టేవిధంగా ఈ క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు పురపాలక సంఘ అధికారులు యోచిస్తున్నారు. ఇటీవల అన్న క్యాంటీన్లపై అధ్యయనం చేసేందుకు మున్సిపల్ కమిషనర్లు 16 మంది చెన్నై వెళ్లారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం క్యాంటీన్లను ప్రారంభించింది. ఈ రెండు నగరాల్లోని క్యాంటీన్లను పరిశీలించి మున్సిపల్ కమిషనర్లు నివేదికలు సమర్పించారు. ఎన్టీఆర్ పేరున ఏర్పాటు చేయనున్న ఈ క్యాంటీన్లలో ఎన్ని గ్రాముల భోజనం పెడతారన్నది ఈ వారంలో నిర్ణయించనున్నారు.

లోకేష్‌ను కలిసిన హరిశ్చంద్రప్రసాద్



కల్చరల్ సెంటర్ కార్యకలాపాలను మంత్రి నారా లోకేష్‌కు వివరిస్తున్న మాలక్ష్మిగ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు వై.హరిశ్చంద్రప్రసాద్

విజయవాడ కల్చరల్ : మాలక్ష్మి గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ చైర్మన్ వై.హరిశ్చంద్రప్రసాద్ పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను సచివాలయంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాలక్ష్మిగ్రూపు అనుబంధ సంస్థయైన కల్చరల్ సెంటర్ వ్యవస్థాపన ఉద్దేశాలు గత రెండున్నర ఏళ్లగా చేపట్టిన చిత్ర, శిల్పకళా ప్రదర్శనలు, పుస్తక సమీక్షాలు, ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి, నెలవారి నృత్య ప్రదర్శనలు గత రెండేళ్లుగా నిర్వహించిన అంతర్జాతీయ కవి సమ్మేళనం, వార్షిక నృత్యోత్సవాలు, చేతివృత్తుల కళాకారుల సామర్థ్యం-నైపుణ్యం పెంపుదల కోసం ఇచ్చిన శిక్షణ కార్యక్రమాలు తదితర కార్యకలాపాలను హరిశ్చంద్రప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కవిసమ్మేళన కవితా సంకేళనం(అమరావతి పోయెటిక్ ప్రిజమ్) పుస్తకాన్ని ఆయనకు బహూకరించారు. కల్చరల్ సెంటర్ సేవా కార్యక్రమాలను లోకేష్ అభినందించారు. ఆయనతో పాటు మాలక్ష్మి ప్రాపర్టీస్ సందీప్ మండవ , కల్చరల్ సెంటర్ సీఈఓ డాక్టర్ శివనాగిరెడ్డి ఉన్నారు.

రేపు శనైశ్చరస్వామికి ప్రత్యేక తైలాభిషేకం

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దత్తత దేవాలయం శనైశ్చరస్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా ప్రత్యేక తైలాభిషేకం నిర్వహిస్తున్నట్లు దత్తత దేవాలయ సహాయక కార్యనిర్వహణాధికారి శ్రవణం అచ్యుతరామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తెల్లవారుజామున 2.30 గంటల నుంచి సుప్రభాత సేవతో ప్రారంభమై స్వామి వారికి విశేష ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం ఐదు గంటలకు సర్వ దర్శనం ప్రారంభమవుతుందని, 9 గంటలకు జేష్ఠాదేవి సమేత శనైశ్చర స్వామికి దుర్గాఘాట్‌లో స్నపన నిర్వహిస్తారని ఏఈవో తెలిపారు. ఆ రోజు రాత్రి 7 గంటలకు దివ్యరథోత్సవం, జ్యోతుల ఊరేగింపు జరుగుతుందని, 10వ తేదీ తెప్పోత్సవం 13వ తేదీన పూర్ణాహుతి జరుగుతుందని ఆయన వివరించారు. మరిన్ని వివరాలకు 79812 83888 ఫోన్ నెంబరును సంప్రదించాలని ఏఈవో సూచించారు.

పులిచింతల నీటిని దిగువకు అందిస్తాం

కృత్తివెన్ను: సాగునీటి కష్టాలను తీర్చేందుకు అత్యవసరంగా విడుదల చేస్తున్న పులిచింతల నీటిని దిగువకు అందించేందుకు కృషి చేస్తామని జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు అన్నారు. గురువారం జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, అడిషనల్ జాయింట్ కలెక్టర్ మార్కండేయులు, ఇతర అధికార బృందం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా బంటుమిల్లి ప్రధాన పంట కాలువను పరిశీలించిన అనంతరం లక్ష్మీపురం ఇరిగేషన్ బంగ్లా వద్ద ఇరిగేషన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో సమావేశమయ్యారు. శివారు ప్రాంతంలో సాగునీటి కష్టాలపై గంధం చంద్రుడు ఆరా తీశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు నీటి కష్టాలను ఆయనకు వివరించారు

దుర్గమ్మ అన్నదాన పథకానికి విరాళాలు



విరాళాలు ఇచ్చిన దాతలకు అమ్మ చిత్రపటాలను అందజేస్తున్న ఆలయ సిబ్బంది

విజయవాడ: దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి పలువురు భక్తులు విరాళాలను గురువారం అందజేశారు. అన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన చావలి అగ్నిహోత్ర దక్షిణామూర్తి-హేమలత దంపతులు రూ.1,01,116, అనకాపల్లికి చెందిన బొడ్డు శ్రీమన్నారాయణమూర్తి -కస్తూరిబాయి దంపతులు రూ.1,01,111 విరాళంగా ఆలయ సిబ్బంది అందజేశారు.

ఈ సందర్భంగా సిబ్బంది వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులు అందజేశారు. అనంతరం లడ్డూ ప్రసాదం, అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్నగ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!




మీకుతెలుసా?

'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.





బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



చలో... కౌన్సిల్

● ఎస్టేట్ అధికారుల తీరుపై స్టాండింగ్ కమిటీ ఫైర్
● పది నెలల సమయాన్ని వృథా చేశారంటూ ఆగ్రహం
● నోటరీ రిజిస్ట్రేషన్లకు నో చెప్పిన కమిటీ ● కౌన్సిల్‌లో తేల్చాలంటూ నిర్ణయం
● ఆంధ్రా హాస్పిటల్ సమస్యను కమిటీకి రుద్దే యత్నం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పది నెలల విలువైన కాలం వృథా అయింది. ప్రజాప్రతినిధుల తీర్మానాలు చెల్లని చిత్తు కాగితాలయ్యాయి. షాపుల లీజుల వ్యవహారాన్ని ఎవరి లాభాపేక్ష కోసం వెనక్కి లాగుతున్నారంటూ స్టాండింగ్ కమిటీ ఫైర్ అయింది. చివరి సమావేశంలోనూ వెనకడుగులు వేస్తున్న అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుత స్టాండింగ్ కమిటీకి గురువారం జరిగిన చివరి సమావేశంలో పలు ఆసక్తికర సంఘటనలు జరిగాయి. ఎన్నడూ లేని విధంగా 25 నిమిషాల్లో ముగిసిపోయిన సమావేశంలో అధికారుల తీరును తప్పుపడుతూ షాపుల లీజుల వ్యవహారాన్ని కౌన్సిల్‌కు తీసుకురావాల్సిందిగా సభ్యులు తీర్మానించారు. అలాగే ఆంధ్రా హాస్పిటల్‌కు సంబంధించి క్యాన్సర్ హాస్పిటల్‌కు షోకాజ్ నోటీసులు పంపించేందుకు కమిటీ ఆమోదం కోరుతూ ఉంచిన ప్రతిపాదనపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిషనర్ నేరుగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశాన్ని తమపై రుద్దడం ఏంటంటూ ప్రశ్నించారు.

నెలల తరబడి కాలయాపన చేసి, చివరి సమావేశంలో రిజిస్ట్రేషన్లకు ముందే లీజులు పొడిగించాలంటూ ప్రతిపాదన చేసిన అధికారుల తీరు కార్పొరేషన్ తలదించుకునేలా ఉందని కమిటీ సభ్యులు విమర్శించారు. కార్పొరేషన్‌కు అధిక ఆదాయ వనరులను సమకూర్చే అంశం కాబట్టి ఆ అంశాన్ని కౌన్సిల్‌లో పొందుపరిచి అధికార పక్షంతోపాటు విపక్షాల అభిప్రాయాలను కూడా తీసుకోవాలని సభ్యులు తీర్మానించారు.

నిబంధనలను వెక్కిరించినట్లు...

లీజుల వ్యవహారంలో అధికారుల సలహా మేరకు కొనసాగితే కార్పొరేషన్‌కు రావాల్సిన రూ.85కోట్ల ఆదాయం అవినీతి పాలవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. అసలే అప్పుల్లో మునిగి ఉన్న వీఎంసీ ఇలాంటి అవకాశాన్ని చేజార్చుకుంటే సరిదిద్దుకోలేని తప్పు చేసినట్టవుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఒక దశలో ఎస్టేట్ విభాగాధిపతులు మినహాయించి తక్కిన అధికారులు సభ్యుల అభిప్రాయాన్ని సమర్థించారు. కౌన్సిల్‌కు పెట్టడం ద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సూచించినట్లు సమాచారం. దీంతో నోటరీ ద్వారా రిజిస్ట్రేషన్ల పర్వాన్ని ముగించి లీజుల వ్యవహారాన్ని ముగించాలని ప్రయత్నించిన పలువురికి గొంతులో గులకరాయి పడ్డట్టయింది. నెలల సమయాన్ని చేతులారా వృథా చేసిన అధికారుల తీరు ప్రభుత్వ నిబంధనలను వెక్కిరించినట్లుగా ఉందని సభ్యులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మళ్లీ ఆలస్యం జరగకుండా తదుపరి జరిగే కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని పొందుపరచాల్సిందిగా ఎస్టేట్ అధికారులకు కమిటీ సూచించింది.


సభ్యులకు సమాధానమిస్తున్న అధికారులు

ఆంధ్రా హాస్పిటల్

కార్పొరేషన్‌కు చెందిన సీవీఆర్ కాంప్లెక్సులోని 700 చదరపు గజాల ఖాళీ స్థలంలో నిర్మించదలచిన కేన్సర్ ట్రీట్‌మెంట్ యూనిట్‌కు సంబంధించి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని నిర్ణయించిన అధికారులు, మేయర్ కోనేరు శ్రీధర్ సహకారంతో స్టాండింగ్ కమిటీకి ప్రతిపాదించారు. అయితే షోకాజ్ నోటీసులు ఇవ్వడం, మానేయడం అనేది కమిషనర్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, తమపై రుద్దే యత్నం చేస్తున్నారంటూ ఆమోదానికి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పై స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతూ, పక్కా పత్రాలతో తదుపరి సమావేశంలో పొందుపరచాల్సిందిగా తీర్మానించారు. అలాగే మంత్రి కొల్లు రవీంద్ర నివాసం ఉంటున్న గెస్ట్ హౌస్ లీజు పొడిగింపును కమిటీ ఆమోదించింది.

నూతన స్టాండింగ్ కమిటీ సిద్ధం

ప్రస్తుత స్టాండింగ్ కమిటీ కాలపరిమితి ముగియగా, అప్పుడే నూతన కమిటీ ఎంపికకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే అభ్యర్థుల పేర్ల ప్రతిపాదనలు జోరందుకోగా, మరికొందరు ఆశావహులు కూడా క్యూలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల నుంచి ప్రతిపాదిత పేర్లు మేయర్ చాంబర్‌కు చేరినట్లు సమాచారం. అయితే తదుపరి కార్యాచరణ నిమిత్తం పేర్లను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పు నియోజకవర్గం నుంచి 12వ డివిజను కార్పొరేటర్ కొత్త రమాదేవి, 11వ డివిజను కార్పొరేటర్ వీరంకి కృష్ణకుమారి, పశ్చిమ నియోజకవర్గం నుంచి 38వ డివిజను కార్పొరేటర్ కొణపర్తి వెంకటేశ్వర్రావు, 28వ డివిజను కార్పొరేటర్ యేదుపాటి రామయ్య అలాగే సెంట్రల్ నుంచి పలువురి పేర్లు ప్రతిపాదనలో ఉండగా, అక్కడి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నంద్యాల ఉప ఎన్నికల హడావుడిలో ఉన్న కారణంగా పేర్ల ఖరారు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. కొద్ది రోజుల్లోనే కమిటీ నిర్ధారణ జరగాల్సి ఉండగా, అవకాశాన్ని బట్టి శుక్రవారమే ఆ పేర్లను ఖరారు చేసే అవకాశమున్నట్లుగా తెలుస్తోంది.


సాఫ్ట్ వేర్ పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

సాంకేతిక పరిజ్ఞానంతో మౌలిక సేవలు

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: నగర పాలక సంస్థలు అమలు చేస్తున్న మౌలిక సదుపాయాల కల్పనకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో సెట్రిక్ సొల్యూషన్ సంస్థ ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థల మౌలిక వసతులు కల్పనలో భాగంగా వీధి దీపాలు, మంచినీటి సరఫరా, పార్కింగ్, పన్ను విధానం, వాతావరణ మార్పులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రాంతాల వారిగా ఎక్కడైన వీధి దీపాలకు అంతరాయం కలిగిన, త్రాగునీటి సరఫరా వంటి సమస్యలు అధిగమించే అవకాశం ఉంటుందన్నారు.అనంతరం సెట్రిక్ సొల్యూషన్ సంస్థ ప్రతినిధులు సాఫ్ట్‌వేర్ వినియోగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో కలెక్టర్‌కు వివరించారు. సంస్థ ప్రతినిధులు కార్తిక్, కె.పట్నాయక్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో హెడ్‌కానిస్టేబుల్ మృతి

సూర్యారావుపేట (వన్‌టౌన్) : శాతవాహన కాలేజీలో ఇంటర్ మీడియట్ సప్లిమెంటరీ పరీక్ష పేపర్ బాక్సుల వద్ద విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి.కృష్ణంరాజు (54) గురువారం మృతి చెందారు. ఆయన సివిఆర్ స్కూల్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటారు. గురువారం ఉదయం విధుల్లో ఉండగా లోబీపీ రావడంతో సమీపంలో ఉన్న డ్రెయినేజీలో పడి మృతి చెందాడు. సహ ఉద్యోగి పైస్థాయి అధికారులకు సమాచారం తెలియపరిచాడు. సూర్యారావుపేట పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

సంఘ్ డీఆర్ఎం బ్రాంచ్ నూతన కార్యవర్గం

రైల్వేస్టేషన్: విజయవాడ రైల్వే డివిజన్ ఎంప్లాయిస్ సంఘ్ డీఆర్ఎం కార్యాలయం శాఖ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా అల్లంశెట్టి వెంకటేశ్వర రావు, సుబ్బారావులు నియమితులయ్యారు. కోశాధికారిగా ఎం.వీరాజు, ఉపాధ్యక్షులుగా డి.నేతాజీ, వసుంధర జోషి, సహాయ కార్యదర్శులుగా మణికుమార్, వెంకటేశ్వర్‌రావు, మేరీ గ్రేస్‌లు నియమితులయ్యారు. సంఘ్ డివిజనల్ కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరరావు వీరిని అభినందించారు.

తడిచెత్తను వర్మీ కంపోస్ట్‌కు తరలించాలి

నగర కమిషనర్ జె. నివాస్

కార్పొరేషన్: నగరంలో ప్రతిరోజు చెత్త సేకరణ ద్వారా వచ్చే తడి చెత్తను తప్పనిసరిగా వర్మీకంపోస్ట్ ప్లాంట్‌లకు తరలించాలని నగర కమిషనర్ జె. నివాస్ ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా 2,3,11,14 డివిజన్‌లలోని పలు ప్రాంతాలను పర్యవేక్షించారు. ముందుగా 14వ డివిజన్‌లోని రామలింగేశ్వరనగర్ స్క్రూబ్రిడ్జి వద్ద ఉన్న వర్మీ కంపోస్ట్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్రతిరోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చెత్త విభజన ద్వారా సేకరించిన తడి చెత్తను కంపోస్ట్ ప్లాంట్‌లో ఎరువుల తయారీ చేసేందుకు వినియోగించుకోవాలన్నారు. 11వ డివిజన్‌లోని ఎలక్ట్రిసిటీ కాలనీలోని వర్మీ కంపోస్ట్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఎక్కడైనా ప్లాంట్‌లు లేని డివిజన్‌లలో, దగ్గరలో ఉన్న ప్లాంట్‌లకు ఈ తడిచెత్తను తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెటర్నరీ కాలనీలో పలు ప్రాంతాల్లో చెత్త, వ్యర్థాలు గమనించి సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి బహదూర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


వర్మీ కంపోస్టును పరిశీలిస్తున్న కమిషనర్ జె. నివాస్

ఇళ్లు ఇప్పించండి

మేయర్‌ను కోరిన దివ్యాంగుల హక్కుల పోరాట సమితి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తుందని మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. కార్పొరేషన్‌లోని మేయర్ ఛాంబరులో ఆయనను ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి గురువారం కలిసి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఇచ్చే మూడు శాతం రిజర్వేషన్‌పై జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద ఇళ్లను మంజూరు చేయాలని మేయర్‌ను కోరారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గృహాల కేటాయింపు పై సీఎంతో మాట్లాడి ఇళ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, రామిరెడ్డి, జిల్లా నేతలు మధుకిరణ, బాలు పాల్గొన్నారు.


ఆకుల శ్రీనివాస్‌కుమార్‌ను సత్కరించిన ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి

పార్టీని మరింత బలోపేతం చేయాలి

టీఎస్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ పి.సుధాకర్‌రెడ్డి

వన్‌టౌన్ : నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి పార్టీ సీనియర్లతో పార్టీ కార్యకర్తలను కలుపుకుని కష్టపడి పని చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆంధ్రరత్న భవన్‌కు వచ్చిన సుధాకర్‌రెడ్డి సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన ఆకుల శ్రీనివాస్‌కుమార్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, పీసీసీ అధికార ప్రతినిధి రాజేశ్వరరావు, సెంట్రల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గురునాథం, ఎస్సీ సెల్ కన్వీనర్ పి.చంటిబాబు, రాష్ట్ర యువజన నాయకులు ప్రదీప్ పాల్గొన్నారు.

స్టేడియంలను ఆధునీకరించండి

నగర కమిషనర్ ఆదేశం

కార్పొరేషన్: నగరపాలక సంస్థ స్టేడియంలను ఆధునీకరించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని నగర పాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ ఆదేశించారు. దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, ఇందిరాగాంధీ అవుట్ డోర్ స్టేడియం, పటమట చెన్నుపాటి రామ కోటయ్యఇండోర్ స్టేడియం, వన్‌టౌన్‌లోని గాంధీజీ ఇండోర్ స్టేడియంను ఆయన గురువారం పరిశీలించారు. దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో సింథటిక్ మ్యాట్‌లను ఏర్పాటు చేసి, క్రీడాకారులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలని, స్టేడియం ప్రాంగణంలో అదనపు లైట్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేడియం బయట పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇందిరాగాంధీ అవుట్ డోర్ స్టేడియంను పరిశీలించారు. హ్యాండ్‌బాల్ కోర్టును మెరక చేసి క్రీడలకు అందుబాటులోనికి తీసుకురావాలన్నారు. వాలీబాల్ కోర్టు, కబడ్డీ కోర్టును ఎర్రమట్టితో అభివృద్ధి పరచాలని, స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను మెరుగుపరిచేందుకు అవసరమైన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పటమట చెన్నుపాటి రామకోటయ్య స్టేడియంను అభివృద్ధి పరిచేందుకు అవసరమైన అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. గాంధీజీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలోని ఉడెన్ ఫ్లోరింగ్‌కు మరమ్మతులు నిర్వహించి, సింథటిక్ మ్యాట్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంను, గాంధీజీ ఇండోర్ స్టేడియంలలో అవసరమైన మరమ్మతులు చేపట్టి, సత్వరమే పూర్తి చేసి ఆగస్టు 15 నాటికి క్రీడాకారులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ పి. ఆదిశేషు, ఈఈ ప్రభాకర్, స్పోర్ట్స్ సెల్ ఇన్‌చార్జ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term investment credit lending in agriculture, contributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a	5) e	9) d	14) b	19) a	24) a
2) e	6) a	10) d	15) e	20) a	25) b
3) e	7) a	11) b	16) a	21) e	26) b
4) d	8) a	12) e	17) a	22) a	27) b
		13) b	18) b	23) b	28) a

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) $NaOH$
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) $Nacl$ జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. పాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెప్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పోటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్ట్రాన్షియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.
విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత: హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89
గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.
డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్
ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది
అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఇంద్రకీలాద్రిపై అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఘాట్ రోడ్డును సిమెంట్ రోడ్డుగా వేస్తున్నారు. ఆలయం రాజగోపురం ఎదుట ఇప్పుడిప్పుడే పనులు ప్రారంభమయ్యాయి. వచ్చేనెల మూడో వారంలో ప్రారంభం కానున్న దసరా ఉత్స వాల నాటికి ఘాట్‌రోడ్డును సిద్ధం చేయాల నుకుంటున్నారు.



కొత్తగా నిర్మిస్తున్న సిమెంట్ ఘాట్‌రోడ్డు

మల్లేశ్వరాలయంలో

మల్లేశ్వరాలయంలో ప్రత్యేక గ్రానైట్ స్టోన్ వర్క్ ఇంకా మొదలు కావాల్సి ఉంది. చుట్టూ పనులు పూర్తయ్యేసరికి మరికొంత సమయం పట్టవచ్చునని చెబుతున్నారు. ఈ పనులు దసరాకు పూర్తయ్యేలా కనపించడం లేదు. గతంలో భవానీ దీక్షా మండపం ఉన్న ప్రాంతంలో కృత్రిమ జలపాతా న్ని ఏర్పాటు ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించారు. మధ్యలో వానలు, ఇతర ఆటంకాలు రాకుంటే పనులు వేగంగా సాగుతాయని అధికారులు చెబుతున్నారు.అర్జునవీధిలో నిలిపివేసిన పనులు ప్రారంభించారు. ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ అధికారులు పెర్గోలాను నిర్మించవద్దని గతంలో నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయినా. దేవస్థానం అధి కారులు భక్తుల సౌకర్యం కోసం నిర్మిస్తామని బదులిచ్చారు.



పెర్గోలా ద్వారం

ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డును సిమెంట్ రోడ్డుగా వేస్తున్నారు. భవానీ దీక్షా మండపంలో కృత్రిమ జలపాతాన్ని ఏర్పాటు చేస్తు న్నారు. అర్జున వీధిలో నిలిపి వేసిన పనులు మరలా ప్రారంభించారు. మల్లేశ్వర ఆలయం లో పనులు దసరాకు పూర్తయ్యేలా లేవు. ఈ పనుల్లో కొన్ని అయినా పూర్తి చేయడానికి ప్రయ త్నాలు చేస్తున్నారు.

దుర్గగుడిలో మార్పులు చేర్పులు

ప్రస్తుతం అమ్మవారిని దర్శించుకుని బయటకు వచ్చిన వీఐపీలకు ఆలయానికి కుడివైపున ఉన్న ప్రదేశంలో ఆశీస్సులు అందజేసేవారు. ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని మహామండపంలోకి తరలించారు. కుడివైపున ఉన్న ప్రదేశంలో వేదపండితులు, పురో హితులు జపం, పారాయణాలు చేసేందుకు సింహా సనాలను తయారు చేయించారు దసరా నాటికి కొన్ని పూర్తయ్యేలా పనులు చేస్తున్నారు.



కొత్తగా రూపుదిద్దుకుంటున్న మల్లేశ్వర స్వామి ఆలయం



దుర్గగుడిపై పార్కు ఏర్పాటు పనులు



సింహాసనాలు



కృత్రిమ జలపాతం కోసం ఏర్పాట్లు

పరిశ్రమలు, విద్యా సంస్థలు

ఇస్రోతో కలిస్తే మరిన్ని విజయాలు

- ప్రజా సమస్యల పరిష్కారమే ఇస్రో లక్ష్యం
- పీవీపీలో ప్రారంభమైన సిస్టమ్స్ ఫర్ ఇంజనీరింగ్ రెండు రోజుల కార్యశాల
- విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్ డైరెక్టర్ కె.శివన్



శివన్, కున్నికృష్ణన్‌లను సత్కరిస్తున్న సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: పరిశ్రమలు, విద్యా సంస్థలు ఇస్రోతో కలసి పనిచేస్తే భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించగలమనడానికి ఏడేళ్లుగా అప్రహతి హతంగా సాగిస్తున్న అంతరిక్ష జైత్రయాత్ర నిదర్శనమని తిరువనంతపురంలోని విక్రం సారాభాయి స్పేస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె. శివన్ అన్నారు. పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఐఎస్ఎస్ఈ) అమరావతి చాప్టర్, పీవీపీఎస్ఐటీల సంయుక్త ఆధ్వర్యాన ఫైనైట్ ఎలిమెంట్ అనాలిసిస్ (పరిమిత మూలకాల విశ్లేషణ) ఆఫ్ స్ట్రక్చర్ (ఎఫ్.ఈ.ఏ.ఎస్.టి, ఫీస్ట్) సాఫ్ట్‌వేర్‌పై నిర్వహించ నున్న రెండు రోజుల కార్యశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం మన శాటిలైట్ లాంచింగ్ వెహికల్స్ కేవలం నాలుగు టన్నుల పేలోడ్‌ను మాత్రమే తీసుకువెళ్లగలుగుతున్నాయని, దాన్ని ఆరు టన్నులకు చేర్చాలని లక్ష్యంగా నిర్దా రించుకున్నామని తెలిపారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ జాతీయ అధ్యక్షుడు, షార్ డైరెక్టర్ డాక్టర్ పి. కున్నికృష్ణన్ మాట్లాడుతూ జీఎస్ఎల్‌వీ మ్యాక్ 3తో ఈనెల 31న నావిగేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు. అక్టోబర్‌లో చండీఘర్‌లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఐఎస్ఎస్ఈ సంస్థ అమరావతి చాప్టర్ అధ్యక్షుడు, ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంస్థలు, పరిశ్రమలు, ఇస్రో నడుమ దూరాన్ని తమ సంస్థ తగ్గిస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శివాజీబాబు తదితరులు ప్రసంగించారు. డాక్టర్ కె.శివన్, డాక్టర్ పి.కున్నికృష్ణన్‌లు సదస్సు సావనీర్, ఇస్రో విజ యాల సీడీలను ఆవిష్కరించారు. వీరిని సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సత్కరించారు. ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ కార్యదర్శి సిహెచ్.పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం) ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గురువారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ, డీఆర్‌డీఏ శాఖలు ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్క రించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3.75 లక్షల మందికి సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామనీ, అలాగే 11 లక్షల కుటుంబాలు రేషన్ పొందు తున్నాయన్నారు. వీటికి సంబంధించి ప్రభుత్వం చేస్తున్న వ్యయం, అందిస్తున్న సబ్సిడీని కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

టీడీపీ అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం వాయిదా

విజయవాడ: టీడీపీ జిల్లా అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం వాయిదా పడినట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరగాల్సి వుంది. ప్రమాణస్వీకారం జరిగే తేదీ, వేదిక వివ రాలు త్వరలో వెల్లడించనున్నట్లు చెప్పారు. పార్టీ నాయ కులు, కార్యకర్తలు మార్పును గమనించాలని కోరారు.

ఐటీఐలో రెండో విడత ప్రవేశాలకు

దరఖాస్తుల ఆహ్వానం

17,18న కౌన్సెలింగ్

పటమట : ఐటీఐలో 2017-18 విద్యా సంవత్సరానికి రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నెల రెండో తేదీ నుంచి 15వ తేదీ వరకు దరఖాస్తులను అందజేయనున్నట్లు తెలిపారు. విజయవాడ, గుడివాడ, నూజివీడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో ఈ దరఖాస్తులను అందిస్తున్నట్లు తెలిపారు. రూ 10 చెల్లించి వీటిని పొందాలన్నారు. 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు తాము చేరబోయే ఐటీఐ కళాశాలలో దరఖాస్తును అందజేయాలని సూచించారు. ఈ నెల 17న ప్రభుత్వ ఐటీఐలలో, 18న ప్రైవేటు ఐటీఐలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 0866 2475575 ఫోన్ నెంబరును సంప్రదించాలన్నారు.

ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

క్రిషి విజయవాడ ఫీల్డ్ అధికారి సుబ్బారావు



యువత నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న యువజన సర్వీసుల శాఖ క్రిషి ఫీల్డ్ అధికారి సుబ్బారావు

మచిలీపట్నం-రూరల్ : గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తోందని యువజన సర్వీసు శాఖ క్రిషి విజయవాడ ఫీల్డ్ అధికారి సుబ్బారావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాల కోసం ప్రీ సెలక్షన్లో భాగంగా నిరుద్యోగ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులు, శారీరక దారుఢ్యం, రోగ నిరోధక శక్తి వున్నా రాత పరీక్షలో విఫలం అవుతున్నారన్నారు. వీరికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని విభాగాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగం పొందే అవకాశం కల్పించనున్నదని తెలిపారు. .యువజనులు, సర్వీసులశాఖ అధీనంలో ప్రీ సెలక్షన్ నిర్వహించి, రాత, ఫిజికల్ టెస్ట్‌లు యువత పాసయ్యే విధంగా నెల శిక్షణ కూడా ఇస్తుందన్నారు. ఈ ఉద్యోగాలకు 13 జనవరి 1998 నుంచి 27 జూన్ 2001 మధ్య జన్మించినవారై వుండాలని, విద్యార్హత ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన డివిజన్ పరిధిలో మచిలీపట్నం హిందూ కళాశాలలో జిల్లా యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు.

కేసీపీ చక్కెర కర్మాగారానికి బంగారు పతకం

ఉయ్యూరు: కేసీపీ చక్కెరకర్మాగా రానికి షుగర్‌టెక్నాల జీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం లభిం చింది. శక్తిని పొదు పుచేసినందుకుగాను కేరళలోని కొచ్చిన్‌లో గురువారం జరిగిన ఒక సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సంజయ్ అవాస్తీనుంచి బంగారుప తకం, జ్ఞాపిక కేసీపీ కర్మాగార సీవోవో జి.వెంకటేశ్వరరావు అందుకున్నారు. ఉద్యోగులు, కార్మికుల సమష్టి కృషితో పుర స్కారం లభించిందని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కృష్ణా రావు, బాలసుబ్రహ్మణ్యం అభినందనలు తెలిపారు.



సంజయ్ అవాస్తీ నుంచి బంగారు పతకం, పురస్కారం అందుకుంటున్న కేసీపీ సీవోవో వెంకటేశ్వరరావు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	జబ్‌హరిమెట్‌సెజలే
అన్నపూర్ణ	నిన్నుకోరి
అప్సర	గౌతమ్‌నంద
శ్రీదుర్గాకళామందిర్	నిజం
జయరామ్	నక్షత్రం
కళ్యాణచక్రవర్తి	వైశాఖం
కపర్థి	ఫిదా
నవరంగ్	జబ్‌హరిమెట్‌సెజలే
నీలిమ	నక్షత్రం
రాజ్	దర్శకుడు/నక్షత్రం/ఫిదా
రామ్‌గోపాల్	నక్షత్రం
రాజకుమారి	గౌతమ్‌నంద
రాఘవేంద్ర	నక్షత్రం
స్వర్ణప్యాలెస్	వాసుకి
శకుంతల	నక్షత్రం
శైలజ	గౌతమ్‌నంద
శ్రీనివాసమహల్	నక్షత్రం
స్వాతి	గౌతమ్‌నంద
సౌమ్య	దర్శకుడు
వెంకటేశ్వరప్యాలెస్	గ్రీన్‌కార్డు
వెంకటస్వర్ణప్యాలెస్	ఇదేం దెయ్యం
యువరాజ్	దర్శకుడు/నక్షత్రం/ఫిదా
పాయకాపురం	
రవీంద్ర సినిమాస్	నక్షత్రం/ఫిదా/గౌతమ్‌నంద
స్వర్ణలక్ష్మి	నక్షత్రం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	ఇదేం దెయ్యం
పటమట	
దుర్గామహల్	నక్షత్రం
రామకృష్ణ	వశం
వినాయక్	ఫిదా
విజయలక్ష్మి (కానూరు)	నక్షత్రం
పోరంకి	
బాలాజీ సినీవిల్లా	నక్షత్రం
వెంకటకృష్ణ	గౌతమ్‌నంద
శ్రీనివాస	దర్శకుడు
కంకిపాడు	
శ్రీవిజయలక్ష్మి	గౌతమ్‌నంద
శ్రీచంద్ర	ఫిదా
శ్రీరామచంద్ర	నక్షత్రం
గన్నవరం	
శాంతి	నక్షత్రం
శ్రీవెంకటేశ్వర	దర్శకుడు
ఇబ్రహీంపట్నం	
బాలాజీ	ఫిదా
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నక్షత్రం
శివకృష్ణ(కొండపల్లి)	నక్షత్రం

ఊర్వశి ఐనాక్స్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, జబ్‌హరిమెట్‌సెజల్, గౌతమ్‌నంద

మీరజ్ సినిమాస్: నక్షత్రం, దర్శకుడు, జబ్‌హరిమెట్‌సెజల్

వైస్క్రీన్స్: నక్షత్రం, దర్శకుడు, గౌతమినంద, ఫిదా

పీవీఆర్ సినిమాస్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, గౌతమ్‌నంద, జబ్‌హరిమెట్‌సెజల్

క్యాపిటల్ సినిమాస్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, గౌతమ్‌నంద, జబ్‌హరిమెట్‌సెజల్, బాహుబలి -2, డంకిర్క్, దర్శకుడు, నిన్నుకోరి

ఎల్ఈపీఎల్ఐనాక్స్: నక్షత్రం, దర్శకుడు, ఫిదా, జబ్‌హరిమెట్‌సెజల్, గౌతమ్‌నంద

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	73, 80, 90	ఫారం ధర	69
చికెన్ విత్ స్కిన్	144	రిటైల్ ధర	83
చికెన్ స్కిన్‌లెస్	154	చికెన్ విత్ స్కిన్	116
		చికెన్ స్కిన్‌లెస్	137

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.08

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,94,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,300
వెండి (కిలో)	రూ.39,000
వెండి (10 గ్రా)	రూ.390



పరిసరాలు శుభ్రం చేస్తున్న సమాచార సహాయ సంచాలకులు ఐ.సూర్యచంద్రరావు

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి వ్యక్తిగత బాధ్యత

విజయవాడ: పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర సమాచార శాఖ సహాయ సంచాలకులు ఐ.సూర్యచంద్రరావు అన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో గురువారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమం చేపట్టారు. నగరంలోని స్వరాజ్య మైదానం, జిల్లా జలవనరుల శాఖ కార్యాలయం ఆవరణలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతి మనుగడకు పరిసరాల పరిశుభ్రత అవసరమన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయాయన్నారు. నివాస గృహాలతో పాటు నిత్యం విధులు నిర్వర్తించే కార్యాలయాలు శుభ్రంగా ఉంచుకోవడం వ్యక్తిగత బాధ్యత అన్నారు. సహాయ పౌరసంబంధాల అధికారులు ఎం.లక్ష్మణచార్యులు, ఎం.డి.విలాయత్ ఆలీ, జి.రాంబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిటీ డైరీ

కార్యక్రమాలు

విషయం: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కార్యక్రమాలు
సమయం: ఉదయం 8.30 గంటలకు
వేదిక: 14వ డివిజన్

ర్యాలీ

విషయం: మునిసిపల్ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ
సమయం: ఉదయం 11 గంటలకు
వేదిక: తుమ్మలపల్లి కళాక్షేత్రం

పుస్తకావిష్కరణలు

విషయం: పుస్తకావిష్కరణలు
సమయం: సాయంత్రం 5 గంటలకు
వేదిక: కల్చరల్ సెంటర్

ప్రారంభం

విషయం: సుమధుర కళానికేతన్ నాటికల పోటీలు ప్రారంభం
సమయం: సాయంత్రం 5.30 గంటలకు
వేదిక: సిద్ధార్థ ఆడిటోరియం

హరికథా గానం

విషయం: అన్నమయ్య హరికథా గానం
సమయం: సాయంత్రం 6.30 గంటలకు
వేదిక: సంగీత కళాశాల

'చౌక' దుకాణాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ: నగర పరిధిలోని ఏఎస్‌వో సర్కిల్ -1లో ఖాళీగా ఉన్న 21 చౌక ధరల దుకాణాల భర్తీకి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సబ్‌కలెక్టర్ ఎస్.హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారుడు స్థానికుడై ఉండాలన్నారు. ఈ నెల 10వ తేదీ వరకు గడువు ఉందని, దరఖాస్తుతో పాటు నివాస ధ్రువీకరణ పత్రం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి రిజిష్టర్ పోస్టు చేయాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 2017 ఆగస్టు ఒకటికి 18 ఏళ్లు నిండి ఉండాలని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 20న శ్రీదుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో రాత పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థుల రిజర్వేషన్లకు లోబడి కేటాయింపులు జరిగాయని వాటిలో దుకాణం నంబరు 684058 (బీసీ ఈ), 062,084 (ఎస్సీ మహిళా), 072,129,132 (ఓసీ మహిళా), 076 (బీసీబి), 091 (బీసీఎ మహిళ), 092, 127, 128, 131, 133, 134 (ఓసీ జనరల్), 130 (ఎస్టీ), 135 (ఎస్టీ మహిళ), 136 (ఓసీ దివ్యాంగులు), 137 (బీసీ మహిళ), 138 (ఎస్సీ), 139 (ఓసీ మాజీ సైనికుడు), 201 (బీసీ ఏ మహిళ)గా కేటాయించారు.

'ఆడలేక మద్దెల ఓడు'లా టీడీపీ పరిస్థితి

సీపీఎం నగర కార్యదర్శి కాశీనాథ్ ఎద్దేవా



మాట్లాడుతున్న కాశీనాథ్

విజయవాడ సెంట్రల్: నగర ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక, నగరాభివృద్ధికి కమ్యూనిస్టులు అడ్డంకి అని ఆరోపించడం 'ఆడలేక మద్దెల ఓడు' అన్న చందంగా టీడీపీ పరిస్థితి తయారైందని సీపీఎం నగర కార్యదర్శి దోనేపూడి కాశీనాథ్ ఎద్దేవా చేశారు. గవర్నర్‌పేటలోని శ్రీ శ్రీ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, తాము విసిరిన సవాల్‌కు మంత్రి నారా లోకేష్ స్పందించాలన్నారు. మేము సిద్ధమంటూ పట్టాభి లాంటి చోటామోటా నాయకులు ముందుకు వస్తే తాము స్పందించాల్సిన పనిలేదన్నారు. మూడేళ్లలో టీడీపీ ప్రభుత్వం నగరాభివృద్ధికి, నగర పాలక సంస్థ బలోపేతానికి చేసిన ప్రతిపాదనలు ఏమిటి? ఎన్ని నిధులు కేటాయించారు? ఎన్ని ఖర్చు చేశారు? కమ్యూనిస్టులు ఎలా అడ్డుపడ్డారో చెప్పాలంటే వ్యాఖ్యలు చేసిన నారా లోకేష్ లేదా ప్రభుత్వ ప్రతినిధులు చర్చకు రావడం సముచితంగా ఉంటుందన్నారు. లెనిన్ సెంటర్‌లో ప్రజల మధ్య బహిరంగ చర్చకు రావాలని లోకేష్‌ను కోరుతున్నామన్నారు. చేసింది చెప్పుకునే దమ్ము, ధైర్యం టీడీపీ ప్రభుత్వానికి లేదన్నారు. ఏ పనులు చేస్తుంటే కమ్యూనిస్టులు అడ్డుపడుతున్నారో మంత్రి ప్రజలకు వివరిస్తే బాగుంటుందని, ఇతరులను ఆడిపోసుకుంటే ప్రజలు క్షమించరన్నారు. కమ్యూనిస్టుల వల్ల అభివృద్ధి ఆగిపోయిందనడం విడ్డూరంగా ఉందన్నారు. సీపీఎం నాయకుడు డి.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానంపై దేశ వ్యాప్తంగా విస్తృత ప్రచారం

విజయవాడ: అవయవదానంపై దేశ వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయనున్నట్లు మూఖీ మీడియా సంస్థ సీఈవో శివలెంక పావని ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అవయవ దానంపై ప్రజల్లో అవగాహన కల్పించే విదంగా 'పునర్జన్మ' బ్యాక్ టు ద ఫ్యూచర్ లనే లఘు చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు నజీరుద్దీన్ షా ప్రధాన పాత్రలో నటించిన 68 సెకన్ల వీడియో చిత్రాన్ని మొదటిగా రాష్ట్రంలోని అన్ని సినిమా థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్ కోడెల శివప్రసాద్ విలువైన సందేశాలు కూడా చిత్రంలో పొందుపర్చామన్నారు. అవయవదానం కోసం ఎదురు చూస్తున్న ఐదు లక్షల మందికి పైగా బాధితులకు అండగా చిత్రం ఉపయోగపడుతుందని మూఖీ మీడియా డైరెక్టర్ కె.ఎస్.కృష్ణమోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కళలన్నీ కలబోసిన కదంబం హరికథా కళారూపం

విజయవాడ కల్చరల్: తెలుగు కళలన్నీ కలబోసిన కదంబం హరికథా కళారూపమని ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయభాస్కర్ అన్నారు. ఎక్స్‌రే సంస్థ, ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న హరికథా సప్తాహంలో భాగంగా గురువారం రుక్మిణీ కల్యాణం కథను గానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ కళా సంప్రదాయంలో అన్ని కళలు ఒకే చోట నేర్చుకోగలిగిన సమగ్ర కళారూపాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

పొత్తిళ్లలోనే బిడ్డకు తల్లిపాలు తాగించాలి

తల్లిపాల వారోత్సవాల్లో డాక్టర్ రేఖా సుదర్శన్

విజయవాడ, సెంట్రల్: స్త్రీకి మాతృత్వం అనేది ఒక విభిన్నమైన ప్రయాణమని, కొత్తగా తల్లియైన ప్రతి స్త్రీ మొట్టమొదటి సారి తీసుకోవాలసిన ముఖ్యమైన నిర్ణయం బిడ్డకు అందించాల్సిన ఆహారమని ప్రముఖ లాక్టేషనిస్ట్ రేఖా సుదర్శన్ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని రెయిన్‌బో హాస్పిటల్‌లో గురువారం తల్లి పాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రేఖా సుదర్శన్ మాట్లాడుతూ స్వయంగా తన పొత్తిళ్లలో తానే అమృతతుల్యమైన తల్లిపాలను తాగించాలని తపన మాతృత్వానికి చక్కని ఉదాహరణగా నిలుస్తుందన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, అమ్మ పాలు అప్పుడే కళ్లు తెరచిన బిడ్డకు అమృతతుల్యమైనవే కాకుండా రోగ నిరోధక శక్తిని అందించే దివ్య ఔషధమన్నారు. ఇది ఎప్పటి నుంచో చెబుతున్న మాటే అయినా చాలా మంది దీని ఆవశ్యకతను గుర్తించలేదన్నారు. శిశువులకు ఏర్పడే లాభాలే కాకుండా తల్లిపాలు ఇవ్వడం వలన మాతృమూర్తికి కూడా ప్రత్యేక లాభాలు ఉన్నాయన్నారు. రొమ్ము క్యాన్సర్ వ్యాధి వచ్చే ముప్పును తగ్గించడంతో పాటు అస్తియోపారోషన్, ఇతర అనేక ఫ్యాక్చర్లను తగ్గిస్తుందన్నారు. తల్లిపాలను అందించే స్త్రీలు ప్రసవానంతరం బరువు తగ్గడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రెయిన్‌బో హాస్పిటల్ పిల్లల వైద్యులు డాక్టర్ ఎస్. రాంప్రసాద్ మాట్లాడుతూ శిశువు జీర్ణ వ్యవస్థ, కోలోస్ట్రమ్‌లు విజయవంతంగా ఏర్పడడానికి తల్లిపాలను ఇవ్వడం చాలా అవసరమన్నారు. తల్లిపాల వలన శిశువుకు వ్యాధి నిరోధకత, సరైన శారీరక మానసిక ఎదుగుదల, ఆకస్మిక శిశు మరణాలు సంభవించవని, మధుమేహం, ఊబకాయం లాంటివి రాకుండా ఉంటాయన్నారు. ఈవే కాకుండా బిడ్డ జీర్ణ వ్యవస్థపై కూడా తల్లి పాల ప్రభావం ఉంటుదన్నారు. ఈ అవగాహనా సదస్సులో గర్భిణులు, బాలింతలు పాల్గొని విలువైన సలహాలను పొందారు. సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరుపమ, ఆర్. సుబ్బారావు పాల్గొన్నారు.



అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రేఖ

ఊసరవెల్లి భవకుమార్

విజయవాడ, సెంట్రల్: ఇప్పటికి ఐదు సార్లు పార్టీలు మార్చిన రాజకీయ ఊసరవెల్లి బొప్పన భవకుమార్‌కు టీడీపీ అర్బన్ అధ్యక్షుడు బుద్దా వెంకన్నను విమర్శించే స్థాయి, హోదా లేదని టీడీపీ అర్బన్ అనుబంధ సంఘాల అధ్యక్షుడు కోగంటి రామారావు అన్నారు. గురువారం 21వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వెంకన్నపై చేసిన వ్యాఖ్యల్ని భవకుమార్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ భవకుమార్ తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. వ్యవసాయం తెలియని కాంగ్రెస్ నాయకులు మీసాల రాజేశ్వరరావు, కొలనుకొండ శివాజీ రైతుల కష్టాలు గురించి మాట్లాడటం హేయమన్నారు. సమావేశంలో పులిబండ్ల కృష్ణ, రాము, రమణ, అప్పారావు పాల్గొన్నారు.





























అయ్యో గులాబీబాల..!

వివిధ వర్ణాల్లో కనువిందు చేసే గులాబీలు ఎండవేడికి వాడిపోతున్నాయి. వాతావరణ కాలుష్యం పెరగడం, వానలు పూర్తిస్థాయిలో కురవకపోవడంతో భానుడు అల్లాడిస్తున్నాడు. మానవులతోపాటు మొక్కలకు, విరబూసిన పుష్పాలకు ఎండదెబ్బ తగులుతోంది. ఈ చిత్రాలను చూశారుగా.. నగరంలోని ఓ నర్సరీలో ఆహ్లాదం, పరిమళాలు వెదజల్లే రోజాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఎండ దెబ్బకు ఇవి వాడిపోవడంతో నర్సరీ నిర్వాహకులు వీటి రక్షణకు నీళ్లు చిమ్ముతూ వారి ప్రయత్నాలు చేస్తున్నారు.





సర్వ మంగళ ప్రదాయిని వరలక్ష్మి



విజయవాడ కల్చరల్ : శ్రావణమాసంలో వచ్చే పర్వదినాల్లో వరలక్ష్మీ వ్రతం ఎంతో ముఖ్యమైంది. ముఖ్యంగా రెండో శుక్రవారం ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ రోజున వరలక్ష్మిని ఆరాధిస్తే వల్ల ధనం, ధాన్యం, ఆరోగ్యం, ఆయుష్షు, ఆనందం, విద్యా, విజ్ఞానం, విజయం, సంతానం, సౌభాగ్యం, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటి అష్టైశ్వర్యాలు లభిస్తాయి.

సన్మంగళదాయకం వరలక్ష్మీవ్రతం

అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీదేవి పూజ, లక్ష్మీ పూజలకంటే శ్రేష్ఠమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయి. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాల కోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారత దేశంలో ఈ వరలక్ష్మీవ్రతాన్ని వివిధ సంప్రదాయాల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించినా శ్రీ లక్ష్మిని కొలిచే తీరు మాత్రం అందరిదీ ఒక్కటే !

వ్రత విధి విధానం

పసుపుతో వరలక్ష్మి రూపు ప్రతిబింబించేటట్లు కొబ్బరికాయకు తీర్చిదిద్ది కలశంపై ఉంచుతారు. పూజకు ఎర్రటి అక్షింతలు, పద్మములు, ఎర్రటి కలువలు, గులాబీలు ఉపయోగిస్తారు. తొలుత పసుపు గణపతిని చేసి పూజిస్తారు. ఆ తరువాత వరలక్ష్మీ దేవిని ఆవాహన చేసి షోడశోపచార పూజ తరువాత అథంగ పూజ చేస్తారు. తరువాత అష్టోత్తర శత నామాలను శ్రీ లక్ష్మి సహస్రనామం, వరలక్ష్మి వ్రత కథ పారాయణ చేస్తారు. తోరగ్రంధి పూజ చేసి తోరబంధన మంత్రం పఠిస్తూ ఆ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకుంటారు. అమ్మవారికి తొమ్మిది రకాల పిండి వంటలు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. కర్పూర నీరాజనం, మంత్రపుష్పం, మంగళహారతి ఇచ్చి చివరగా వాయనదాన మంత్రం పఠిస్తూ ఒక ముత్తైదువుకు తాంబూలం సమర్పిస్తారు. ఆమెను వరలక్ష్మిగా భావించి వాయనం ఇస్తారు.

స్కంద పురాణం వరలక్ష్మి వ్రతం చేయమని చెపుతోంది



సకల భువనాలలోనూ మహిళలు సకల ఐశ్వర్యాలను, పుత్ర పౌత్రాదులను పొందడానికి వీలైన ఓ మహత్తర వ్రతం ఏదైనా సూచించమని జగన్మాత పరమేశ్వరుడిని వేడుకుంటుంది. అప్పుడు వరలక్ష్మి వ్రతం ఈశ్వరుడు పార్వతికి తెలియజేస్తాడు. ఈ వ్రతాన్ని పార్వతీదేవికూడా ఆచరించిందని స్కంద పురాణం చెప్తోంది. మిగిలిన రోజుల్లో చేసే లక్ష్మీ పూజలకంటే శ్రావణ మాసంలో చేసే వరలక్ష్మీ వ్రతానికి అధిక ఫలం ప్రాప్తిస్తుందని నమ్మిక. నిత్య సుమంగళిగా వర్ధిల్లేందుకు పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేయాలి.

- వేదాంతం రాజగోపాలం చక్రవర్తి (ఆధ్యాత్మికవేత్త)

ఇక ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్

● ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కమిటీ పరిశీలనలో సంతృప్తి ● డీపీఆర్ రూపకల్పనకు త్వరలో టెండర్లు
● పీఐబీ ఆమోదించిన తర్వాత నిర్మాణానికి టెండర్లు



ఆంధ్రజ్యోతి, విజయవాడ : నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతానికి తలమానికమైన విజయవాడ ఎయిర్‌పోర్టులో అంతర్జాతీయ స్థాయిలో శాశ్వత ప్రాతిపదికన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ ఏర్పాటు కాబోతోంది. కేంద్రం నుంచి దీనికి సంబంధించి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ విషయాన్ని ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కమిటీ (పీఎంసీ) దృష్టికి కేంద్ర పౌర విమానయాన సంస్థ తీసుకు వెళ్లింది. విజయవాడ ఎయిర్‌పోర్టు అధికారులు రూ. 546 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్‌కు ప్రతిపాదిస్తే.. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కమిటీలో రూ. 601 కోట్ల అంచనాలతో ప్రతిపాదన రూపుదిద్దుకుంది. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్‌కు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు టెండర్లకు వెళ్లాలని పీఎంసీ నిర్ణయించింది. రెండు వారాల్లో టెండర్లను పిలిచి డీపీఆర్ తయారు చేయించాలని నిర్ణయించారు. విజయవాడ ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌లో భాగంగా 2025 - 30 సంవత్సరాల మధ్య కాలంలో నిర్మించాలనుకున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్‌ను ఈ ఏడాదిలోనే నిర్మించే పరిస్థితి కనిపిస్తోంది. విజయవాడ విమానాశ్రయానికి పెరుగుతున్న ట్రాఫిక్ , సాధిస్తున్న వృద్ధిరేటును కేంద్ర పౌర విమానయాన సంస్థ ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరితగతిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు చేపట్టాలని పదే పదే కోరటంతో పౌర విమానయాన సంస్థ సానుకూలంగా స్పందించింది. ముందుగానే ఇంటిగ్రే టెడ్ టెర్మినల్ బిల్డింగ్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే విజయవాడ ఎయిర్‌పోర్టులో రూ. 148 కోట్ల వ్యయంతో ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఇది 20 సంవత్సరాల అవసరాలను తీర్చుతుంది. తాజాగా రెండవ దిగా నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ విజయవాడ ఎయిర్‌పోర్టు శాశ్వత అవసరాల కోసం ఏర్పాటు చేస్తారు. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్‌కు ఏరో బ్రిడ్జిలను కూడా ఏర్పాటు చేస్తారు. ప్రస్తుత ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్‌కు ఎలాంటి ఏరో బ్రిడ్జిలు లేవు. ఏరో బ్రిడ్జిల వల్ల ప్రయాణికుడు నేరుగా విమానం ఉన్న ప్రాంతానికి చేరుకుంటాడు. ఇలాంటివి అంతర్జాతీయ స్థాయి ఎయిర్‌పోర్టుల్లో ఉంటాయి. ఏరో బ్రిడ్జిలు ఏర్పాటు చేయాల్సి ఉంది కాబట్టి అంచనా వ్యయం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్‌ను ప్రస్తుత ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్ పక్కనే బుద్ధవరం వైపుగా నిర్మిస్తారు. ప్రస్తుత ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్ కేసరపల్లికి అభిముఖంగా ఉంది. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్‌కు డీపీఆర్ పూర్తయిన తర్వాత వెంటనే టెండర్లు పిలవటం కష్టమే. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ ఇన్వెస్ట్ మెంట్ బోర్డు (పీఐబీ) అనుమతి తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంది. డీపీఆర్ ను ప్రామాణికంగా తీసుకుని పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు విస్తృత పరిశీలన చేసిన మీదట అనుమతి ఇస్తుంది. ఒక్కసారి అనుమతి రాగానే శరవేగంగా ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్‌కు టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారు.

బాధితులకు సంపూర్ణ న్యాయమే లక్ష్యం

● విజిలెన్స్, మానిటరింగ్ సమావేశంలో కలెక్టర్



ఆంధ్రజ్యోతి- మచిలీపట్నం : బాధితులకు సంపూర్ణ న్యాయమే లక్ష్యంగా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీకాంతం అధికారులకు సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం ఆయన అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు, దాడులు, నిరోధక చట్టం పరిరక్షణకు సమిష్టి కృషి జరగాలన్నారు. అధికారులు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. డివిజన్‌ల వారీగా నమోదైన కేసులను సమావేశంలో క్షుణంగా సమీక్షించారు. అత్యాచారం, దాడులు జరిగిన వెంటనే పోలీసులతో పాటు ఇతర అధికార యంత్రాంగం తక్షణం స్పందించాలన్నారు. ఇకపై ప్రతి మూడు నెలలకొకసారి కమిటీ సమావేశం తప్పకుండా నిర్వహిస్తామన్నారు. ప్రజల్లో చట్టాలపై నమ్మకం, బాధితులకు ఆసరాగా ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులకు సరైన న్యాయం జరగకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఇక నుంచి ప్రతి కేసును సమగ్రంగా సమీక్షిస్తామన్నారు. నిర్లక్ష్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి నెలాఖారు రోజున పౌరహక్కుల దినోత్సవాలు నిర్వహించాలని, చట్టాల గురించి తగిన అవగాహన కల్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు మాట్లాడుతూ, పెండింగ్ ట్రైల్ కేసుల్లో అధికశాతం ఎందుకు రాజీ పడుతున్నారో కారణాలు పరిశోధించాలన్నారు. ఈ కేసులను ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్ అధికారులు సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ-2 మార్కండేయులు, ఇన్‌చార్జ్ డీఆర్వో వేణుగోపాలరెడ్డి, విజయవాడ డీసీపీ బ్రహ్మారెడ్డి, ఏఎస్పీ సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ ప్రసాదరావు, ఆర్‌డీవోలు సాయిబాబు, రంగయ్య, చక్రపాణి, హరీష్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ శుక్రవారం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజిసర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నెంబర్ 9959545058 (పటమట)

రోడ్డుపై డ్రెయినేజీ నీరు



బెంజిసర్కిల్ సమీపంలో ఎంజీ రోడ్డు పక్కన ఉన్న వరుణ్ బజాజ్ షోరూం ఎదురుగా డ్రెయినేజీలోని మురుగు నీరు రోడ్డు మీదకు చేరుతుంది. రెండు రోజులుగా ఈ మురుగు నీరు ఇక్కడే నిలిచిపోయింది. ఈ షోరూంకి వెళ్ళడానికి ఇబ్బందికరంగా ఉంది.

- గంగారావు, బృందావన కాలనీ

చర్యలు తీసుకుంటాం

మురుగు నీటిని కార్మికుల చేత శుభ్రం చేయిస్తాం. మురుగు నీరు రహదారిపైకి చేరకుండా చర్యలు తీసుకుంటాం.

- బలవర్ధిరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గడువు రెండు రోజులే!

పోరంకిలో బందరు రోడ్డు విస్తరణ బాధితులకు తేల్చి చెప్పిన సబ్ కలెక్టర్

పోరంకి (పెనమలూరు): మండలంలో బందరు రోడ్డు విస్తరణకు ప్రధాన సమస్యగా మారిన పోరంకి బాధితులకు సబ్‌కలెక్టర్ హరీష్ షాక్ ఇచ్చారు. రెండు రోజుల్లో బాధితులు బ్యాంక్ అకౌంట్లు ఇచ్చారా? లేకపోతే పోలీస్ బలగాలతో కట్టడాలను బలవంతంగా తొలగించడం తథ్యమని తేల్చి చెప్పారు. దీంతో ఎంతో ఆశ తో ఉన్న బాధితుల్లో ఆందోళన మొదలైంది. మచిలీ పట్నం నుంచి కామయ్యతోపు పెట్రోల్ బంక్ వరకు ఫేజ్-1 కింద నేషనల్ హైవే వారు విస్తరణ పనులు చేపట్టారు. దాదాపు 95 శాతం వరకు ప్రైవేట్ భూ య జమానులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి భూము లు స్వాధీనం చేసుకొంది. పెనమలూరు మండలానికొస్తే కానూరు, గోసాల, పెనమలూరు, గంగూరు గ్రామాల వారు భూ సేకరణ ద్వారా కేటాయించిన ధరకు నష్ట పరిహారం అందుకున్నారు.

ఇక పోరంకి బాధితులు కొందరు మొండిగా వ్యవహ రించడంతో రెవెన్యూ అధికారులకు సమస్యగా మారింది. రెవెన్యూ అధికారులు ఇప్పటికే బాధితులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి నచ్చజెప్పుకుంటూ వ స్తున్నారు. చివరికి సబ్‌కలెక్టర్ పోరంకి బాధితులతో సమావేశమై ఖరాకండిగా తేల్చి చెప్పారు. నష్టపరిహారం తీసుకొని తరువాత పై అధికారికి అప్పీల్ చేసుకోవచ్చని లేదా న్యాయస్థానంలో పోరాటం చేసుకోవచ్చని చెప్పా రు. దీనిపై బాధితులు 15 రోజుల గడువు ఇవ్వాలని కో రారు. సబ్‌కలెక్టర్ స్పందిస్తూ రెండు రోజులే గడువు ఇస్తున్నానని, మీ బ్యాంక్ అకౌంట్లు అందిస్తే మంచిదని, లేకుంటే పోలీసు బల గాలతో బలవంతంగా తొలగింపు చర్యలు చేపడతామని, అడ్డొస్తే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. దీంతో పోరంకి లో ఇంకా నష్టపరిహారం తీసుకొని వారు 105 మంది ఉండగా సబ్‌కలెక్టర్ నిర్ణయంతో సగం మంది దిగి వస్తున్నారు.

బుధవారం కొందరు పోరంకి బాధితులు రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. ఏదిఏమైనా సోమ వారం నుంచి తొలగింపు చర్యలు చేపట్టవచ్చని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

గ్యాస్ ధర పెంపు నిర్ణయంపై నిరసన



లెనిన్‌సెంటర్‌లో సీపీఎం నిరసన

అజిత్‌సింగ్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం నెలకు గ్యాస్ సిలిండర్‌కు రూ. 4 పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీఎం గురువారం అజిత్‌సింగ్‌నగర్ లెనిన్‌సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది. మహిళలు గ్యాస్ సిలిండర్‌కు పూజలు చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం సెంట్రల్ జోన్ కార్యదర్శి డి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ జీఎస్టీ, రూ.1000, 500 నోట్ల రద్దు కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ప్రకటించిన మోదీ సర్కార్ గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసే కుట్రకు పాల్పడుతోందని విమర్శించారు. గ్యాస్ ధరల పెంపుపై రాష్ట్రంలోని అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ నోరుమెదపకపోవడం బాధాకరమన్నారు. గ్యాస్‌ధర పెంపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కరోతి దుర్గారావు, పి.హరి, పి.శాంతి పాల్గొన్నారు.

సురేఖకు అవినాష్ అభినందనలు



సురేఖ తల్లిదండ్రులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తున్న దేవినేని అవినాష్

పటమట : ఆర్చరీ క్రీడకు సంబంధించి ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డుకు విజయవాడకు చెందిన జ్యోతి సురేఖ ఎంపిక కావడంపై టీడీపీ యువ నాయకుడు దేవినేని అవినాష్ గురువారం అభినందనలు తెలిపారు. లయోలా కాలేజీ సమీపంలోని ఆమె నివాసానికి వెళ్ళి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం ఆమె జర్మనీలోని వరల్డ్ చాంపియన్ షిప్ పోటీల నిమిత్తం వెళ్ళిందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు.. వారికి ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు.

ఓటమి భయంతో టీడీపీ ఆరోపణలు

విద్యాధరపురం : నంద్యాల ఉపఎన్నిక ఓటమి భయంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నగర అధికార ప్రతినిధి ఏలూరు వెంకన్న అన్నారు. విద్యాధరపురంలోని 26వ డివిజన్ వైసీపీ కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం జరిగింది.



పతకాలు పొందిన విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి చంద్రమోహన్‌రెడ్డి

నోబుల్ విద్యార్థుల ప్రతిభ

గంగూరు (పెనమలూరు): సొసైటీ ఫర్ అడ్వాన్స్‌డ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నెల్లూరు వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ అండ్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో గంగూరు నోబుల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదో తరగతి విద్యార్థులు ఎ.భార్గవి సాయి ద్వితీయ, డి.సాయి ప్రశాంతి ఆరవ, బి.కీర్తి పదో స్థానాల్లో నిలిచారు. వి.గిరిష్ జిల్లా ఫస్ట్ ర్యాంక్, ఎం.డి.తాహసిన్ కాసర్ 3వ ర్యాంక్, కె.సుగమ్య 4వ ర్యాంక్ సాధించారు. విజేతలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బంగారు, వెండి పతకాలను బహూకరించారు. విద్యలవాడ విజయవాడ పేరు నిలబెట్టారని నోబుల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జయమ్మ, డైరెక్టర్ వి.ఈ.రామ్ అభినందించారు. సంస్థ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ జి.నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరి అరెస్టు

తాడిగడప (పెనమలూరు): విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పని చేస్తున్న వి.వెంకటరామన్ రెండు రోజుల క్రితం తాడిగడప వద్ద విధి నిర్వహణలో ఉండగా దాడి జరిగింది. ఈ కేసులో తాడిగడప శ్రీనివాస నగర్‌కు చెందిన నిందితులు అంగలకుదురు జోజికుమార్, అంగలకుదురు తిరుమలరావును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ప్రతి ఇంటి పెద్ద కొడుకు చంద్రబాబు

● ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ, సెంట్రల్ : ప్రతి ఇంటి పెద్ద కొడుకు చంద్రబాబు అని, వృద్ధాప్య పెన్షన్‌ను ఒక్కసారిగా రూ. వెయ్యికి పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందని టీడీపీ అర్బన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు.

టీడీపీ 21వ డివిజన్ కార్యాలయంలో గురువారం థామస్ అనే దివ్యాంగుడికి కొత్తగా మంజూరైన రూ. 1500 పింఛన్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఆర్థిక లోటు ఉన్నా పేదల పరిస్థితిని అర్థం చేసుకున్న చంద్రబాబు పింఛన్‌ను పెంచారన్నారు. కార్యక్రమంలో టీడీపీ అనుబంధ సంఘాల అధ్యక్షుడు కోగంటి రామారావు, కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, నేతలు పి. రమణ, పులిబండ్ల కృష్ణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటీపీ నెంబరు ఆధారంగా నగదు బదలాయింపు

మాచవరం పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు

గుణదల: ఓటీపీ నెంబరు ఆధారంగా నగరంలోని ఇద్దరి బ్యాంకు ఖాతాల్లో నగదు మాయమైనట్లు మాచవరం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. క్రీస్తురాజపురంలో నివాసం ఉంటున్న ఎం.బెర్నార్డ్ ఆర్‌సీఎం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయనకు ఎస్‌బీఐ బ్యాంకులో అకౌంట్ ఉంది. రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి ఆయనకు ఫోన్‌చేసి తాను ఎస్‌బీఐ హెడ్‌ఆఫీస్ ముంబాయ్ నుంచి ఫోన్ చేస్తున్నాను... మీ అకౌంట్‌కు సంబంధించిన ఓటీపీ నెంబరును తెలియజేయాలని కోరడంతో ఆయన తన నెంబరును చెప్పాడు. నెంబరు చెప్పిన గంట వ్యవధిలోనే విడతల వారీగా అకౌంట్‌లోని రూ 50 వేల నగదు తీసుకున్నారు. దీంతో కంగారు పడ్డ ఆయన ముందుగా బ్యాంకువారిని ఆశ్రయించగా తాము ఎవరినీ ఓటీపీ నెంబరు ఫోన్లో అడగమని చెప్పారు. దాంతో మోస పోయానని గ్రహించిన బెర్నార్డ్ మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అకౌంట్లో నగదును తస్కరించింది బీహార్‌కు చెందిన వ్యక్తి అన్నది మాత్రం ఫోన్ నెంబరు ఆధారంగా బాధితుడు తెలుసుకున్నాడు.

● గాయత్రినగర్‌కు చెందిన మరొకరి అకౌంట్‌నుంచి కూడా ఇదే తరహాలో 13వేల నగదు బదలాయింపు జరిగిపోయిందని మాచవరం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. కస్టమ్స్‌శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన టి.నాగేంద్రవరప్రసాద్ ఆంధ్రా బ్యాంకు అకౌంట్‌నుంచి ముంబాయికి చెందిన మరో వ్యక్తికి చెందిన ముంబాయ్ అకౌంట్‌కు 13వేలు బదలాయింపు జరిగిపోయింది. గతనెల 28వ తేదీ తర్వాత తాను బ్యాంకు లావాదేవీలు జరపలేదని తనకు సంబంధం లేకుండా 13వేల నగదు మరొకరి అకౌంట్‌కు ఎలా బదలాయింపు జరిగిందో అర్థం కావడం లేదని బాధితుడు మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచవరం పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

భారతీనగర్ : రింగ్ రోడ్డు సెక్షన్ పరిధిలోని విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు రింగ్ రోడ్డు సెక్షన్ ఏఈ కె.వీరయ్య చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీనగర్, నిర్మల కాన్వెంట్ , ఓల్డ్ పీ అండ్‌టీ కాలనీ, కె.వి. నగర్, వర్క్‌మెన్‌పేటలలో విద్యుత్ వుండదని తెలిపారు.

జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

పాయకాపురం : పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్య అతిథి నగర మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, చైల్ట్‌యాక్ట్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వీవీరెడ్డి, పాయకాపురం సీఐ సహేరా బేగం పాల్గొన్నారు.

మలుపు తిరగాలంటే దడే..

● డ్రెయిన్‌పై చప్టాలు ధ్వంసం ● ప్రమాదకరంగా గొయ్యి

పటమట : ఆటోనగర్ గేట్ సమీపంలోని లక్ష్మీపతినగర్ 11వ డివిజన్ కాలనీకి వెళ్లే మొదట్లో వున్న మలు పు వద్ద ఉన్న డ్రెయిన్‌పై చప్టాలు ధ్వంసం కావడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రివేళల్లో చప్టాలు సరిగా లేక వాహనాలు అందులో ఇరుక్కుని ప్రమాదాలు జరుగుతున్నా యని వాహనచారులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు ఇక్కడ డ్రెయినేజీకి ఆనుకుని బందరు రోడ్డు పక్కన గొయ్యి తీసి వదిలేశారు. రెండు నెలలుగా ఆ గొయ్యి అలాగే వుంది. ఆటోనగర్ గేట్ వద్ద సిగ్నల్‌ను దాటుకుని లక్ష్మీపతినగర్ కాలనీలోకి వేగంగా వచ్చే వాహన దారులు ఆదమరిస్తే ఈ గోతిలో పడి గాయాలపాలవుతున్నారని స్థాని కులు తెలిపారు. యనమలకుదురు వైపునకు వెళ్లే వారు ఈ కాలనీ నుంచే ఆటోనగర్ వైపునకు రాకపోకలు సాగించాల్సి వుంది. ఇక్కడ డ్రెయిన్‌పై చప్టాలను ఏర్పాటు చేసి, గొయ్యిని పూడ్పించవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.



లక్ష్మీపతినగర్ కాలనీకి వెళ్లే ప్రారంభంలో డ్రెయిన్‌పై ధ్వంసమైన చప్టాలు (అంతరచిత్రంలో గొయ్యి)

డ్రగ్స్ వాడకాన్ని అరికట్టాలి

పటమట: డ్రగ్స్ వాడకాన్ని అరికట్టాలంటూ ఎన్ఆర్ఐ ఇండియన్‌స్ప్రింగ్స్ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి న్యూ పోస్టల్ కాలనీ వరకు బందరు రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వద్దు క్రమశిక్షణే ముద్దు అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమం టీడీపీ ధ్యేయం

మొగల్రాజపురం : నిరుపేదల సంక్షేమం తెలుగుదేశం ప్రధాన ధ్యేయమని ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు అన్నారు. ఎనిమిదో డివిజన్ కార్యాలయంలో డివిజన్ పార్టీ కార్యదర్శి పామర్తి కిషోర్ ఆధ్వర్యంలో గురువారం పింఛన్ల పంపిణీ జరిగింది. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ ఎన్టీయార్ భరోసా కింద పెన్షన్ ఇవ్వడానికి 170 మంది అర్హులను గుర్తించి వారికి పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు.



ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేస్తున్న జాస్తి సాంబశివరావు

విజయలక్ష్మి కాలనీ పార్కుకు దాత పేరు పెట్టాలి

భారతీనగర్ : విజయలక్ష్మి కాలనీ వీఎమ్‌సీ పార్కును 6.5 లక్షలు పెట్టి అభివృద్ధి పరిచామని ఆ పార్కుకు తన తండ్రి బోయపాటి మలికార్జున్ పేరు పెట్టాలని బోయపాటి కుమారుడు కోరారు. స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణతో కలిసి నగర మేయర్ కోనేరు శ్రీధర్ మున్సిపల్ కమిషనర్ జె.నివాస్‌ను గురువారం కలిసి పార్కు అభివృద్ధికి మరో లక్ష చెక్కును అందజేశారు. పార్కు అభివృద్ధికి సహకరించాలని అధికారులను బోయపాటి మల్లికార్జున్ కుమారుడు కోరారు. ఆయనతో పాటు కాలనీ అధ్యక్షుడు జె.జయశేఖర్ కాలనీ పెద్దలు ఉన్నారు.



మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ నివాస్‌కు చెక్కును అందజేస్తున్న కాలనీ వాసులు



న్యూఆర్‌ఆర్ పేటలో పోలీసులు

న్యూఆర్ఆర్‌పేటలో కొనసాగుతున్న గస్తీ

● అదుపులో ఐదుగురు అనుమానితులు

అజిత్‌సింగ్‌నగర్ : న్యూరాజరాజేశ్వరిపేటలో పోలీస్ గస్తీ కొనసాగుతునే ఉంది. గత నెల 27న న్యూఆర్ఆర్ పేటలో గంధసిరి వెంకటేశ్వర్లును నగర బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్ ఖల్‌నాయక్, అతని కుమారులతో కలసి పట్టపగలు, నడిరోడ్డుపై హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానికుల్లో నెలకొన్న భయాందోళనలు తగ్గించేందుకు పోలీసులు నిఘా పెంచారు. హత్య జరిగిన ప్రాంతంలో అప్పటి నుండి పోలీస్ పహరా కొనసాగుతోంది. గురువారం అజిత్‌సింగ్‌నగర్ ఎస్సైలు నరేష్‌కుమార్, రామకృష్ణ ఆధ్వర్యంలో ఏపీఎస్‌పీ బెటాలియన్ న్యూరాజరాజేశ్వరిపేటలో నడుచుకుంటూ వెళ్లి అనుమానితులను విచారించారు. ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఎస్సై నరేష్‌కుమార్ మాట్లాడుతూ నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.

మార్కింగ్ రిఫ్లక్టింగ్ స్టడ్స్ పనులు



గద్దె రామ్మోహన్ సర్వీసు రోడ్డులో మార్కింగ్ రిఫ్లక్టింగ్ స్టడ్స్ పనులను 23వ డివిజన్ కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. రోడ్డు మార్జిన్‌కు, మధ్యలో పెయింట్‌తో గీతలు వేసి రిఫ్లక్టింగ్ రేడియం ప్లేట్లను అతికిస్తారు. వీటి వల్ల వాహన చోదకులకు రాత్రి సమయాల్లో కూడా రోడ్డు అంచు, ఎక్కడ స్పీడు బ్రేకర్లు వున్నాయి అనేది తెలుస్తుంది. వీటి వల్ల ప్రమాదాలు నివారించవచ్చునని గొరిపర్తి తెలిపారు. టీడీపీ నాయకులు సూరపనేని నాగేశ్వరరావు, ఎం.చిన్నా, పలిశెట్టి అన్నారావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, కాంట్రాక్టర్ లోకేశ్వరరావు పాల్గొన్నారు.

-కృష్ణలంక

సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోండి



బాధితులకు ఎల్‌వోసీ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట : అనారోగ్యానికి గురై కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే కొంత మొత్తాన్ని ఆర్థిక సాయంగా అందజేస్తుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. వైద్య చికిత్స చేయించుకోకముందే సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నామని తెలిపారు. అశోక్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న 13 మందికి మంజూరైన రూ 14,67,720లకు చెందిన ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే గద్దె అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ ఉపాధ్యాక్షుడు ముమ్మనేని ప్రసాద్, గద్దె ప్రసాద్, ఫిరోజ్, ఎస్‌కె కరీముల్లా, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

సావరగూడెం(గన్నవరం) : మండలంలోని పురుషోత్తపట్నం, సావరగూడెం గ్రామాల్లో గురువారం హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి సుధాకర్ మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లను పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో ఇందిరాప్రియ దర్శిని, సర్పంచ్‌లు వెంకటేశ్వరరావు,శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.


గ్రామ సభలో ప్రత్యేకాధికారి సుధాకర్

ఎన్‌జీ ఫెర్టిలైజర్స్‌లో విజిలెన్స్ తనిఖీలు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం కోడూరుపాడు పంచాయతీపరిధిలోని ఎన్‌జీ ఫెర్టిలైజర్స్, కెమికల్స్ (ఎరువుల కర్మాగారం) ఫ్యాక్టరీలో విజిలెన్స్‌అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ శాఖ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. కర్మాగారంలో ఎన్.పి.కె మిశ్రమ ఎరువుల తయారీని కర్మాగారంలోని నిల్వలను పరిశీలించారు. అమ్మకాలు,స్టాకు నిల్వలు వ్యత్యాసాలను గుర్తించారు. షాపులో 160టన్నుల 100 కేజిలు ఉన్నాయని వీటి విలువ రూ.21,73,970లు ఉందని అధికారులు తెలిపారు. నిల్వఉన్న స్టాకు, అమ్మకాలు నిలుపుదల చేయాలని మండల స్థాయి వ్యవసాయాధికారులను ఆదేశించారు. నిల్వఉన్న స్టాకు అమ్మకాల రిజిష్టర్‌లో వ్యత్యాసాలు ఉన్నాయని, కంపెనీ వారికి వివరించారు. రైతులకు నకిలీఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మకాలపై అనుమానం కలిగితే తక్షణమే ఉన్నతాధికారులను ఫోన్‌లో సంప్రదించాలని అధికారులు రైతులకు సూచించారు. అధికారులకు సంబంధించిన ఫోన్‌నంబర్లు వెల్లడించారు. విజిలెన్స్ డీఎస్పీ విజయ్‌పాల్ సెల్‌నంబర్ 8008203278, వ్యవసాయశాఖ సహాయసంచాలకులు సిహెచ్ శ్రీనివాసరావు సెల్‌నంబర్ 8008203281 నంబర్లకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డీఎస్పీ సిహెచ్ విజయ్‌పాల్, మండల వ్యవసాయశాఖ అధికారి డి.శ్రీనివాస్, విస్తరణ అధికారి ఆర్.దివ్య, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించేందుకే మీ ఇంటికి మీ భూమి

బుద్ధవరం(గన్నవరం)

రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని మూడవ విడత నిర్వహిస్తుందని వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య అన్నారు. మండల పరిధిలోని బుద్ధవరం పంచాయతీ కార్యాలయంలో గురువారం రెవెన్యూ అధికారులు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరందామయ్య మాట్లాడుతూ భూమి ధరలు పెరగటంతో సమస్యలు కూడా తలెత్తుతున్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు ఇవి వేదికగా ఉన్నాయన్నారు.

రైతు లు తమ భూ సమస్యలను అర్జీ రూపంలో అంద జేస్తే త్వరితగతిన పరిశీలించి తగిన చర్యలు తీసు కుంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరివీధి మరియమ్మ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, ఆర్ఐ సునీల్, సర్వేయర్ విజయవర్మ, ఎండోమెంట్ ఈవో తాతా వీరాస్వామి, వీఆర్వో సుజన్ తదితరులు పాల్గొన్నారు.


మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు


ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ విజయ్‌కుమార్

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

నున్న (విజయవాడ రూరల్) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని నున్న సర్పంచ్ కర్రె విజయ్ కుమార్ అన్నారు. నున్న (మెయిన్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీ అయిన సునీతాభాయి, మంజుల, బాల, అరుణ కుమారికి సన్మానం పాఠశాలలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అందరూ కృషిచేయాలన్నారు. కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన జరిగితే విద్యార్థుల సంఖ్య తప్పకుండా పెరుగుతందనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాదు కిరణ్‌కుమార్, పంచాయతీ వార్డు సభ్యురాలు గుంటక హేమలత, ప్రధానోపాధ్యాయురాలు భారతి పాల్గొన్నారు.


విజేతలతో రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమ

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

నున్న (విజయవాడ రూరల్) : పాఠశాలస్థాయిలోనే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని, ప్రతి ఒక్కరూ సమాజంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన వసరం ఎంతైనా ఉందని నున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమ అన్నారు. పాఠశాలలోని విద్యార్థుల ఎన్నికలను పార్లమెంట్ తరహా బుధవారం నిర్వహించారు. సాధారణ ఓటింగ్ మాదిరిగానే బ్యాలెట్‌ను ఉపయోగించి పోలింగ్ నిర్వహించారు. స్కూల్ పీపుల్ లీడర్‌గా (ఎస్‌పీఎల్) తొమ్మిదవ తరగతికి చెందిన కె ఉదయ తేజ, ఉప ఎస్‌పీఎల్‌గా ఎ సుప్రియ ఎన్నికయ్యారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు నున్నలోని రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నీలిమ పర్యవేక్షణలో వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు.


ఈ క్రాప్ నమోదు చేస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

పంటలకు ఈ క్రాప్ చేయించాలి

పురుషోత్తపట్నం(గన్నవరం): రైతులు పండించే పంటలకు తప్పని సరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి తేజస్వీ అన్నారు. మండల పరిధిలోని పురుషోత్తపట్నంలో ఎంపీఈవోలు ఈ క్రాప్ విధానంలో పంటలను గురువారం నమోదు చేశారు. ఈ సందర్భంగా తేజస్వీ మాట్లాడుతూ ఈ క్రాప్ విధానం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. పంటల నమోదులో ఎంపీఈవోలు శివనాగరాజు, నరేంద్ర పాల్గొన్నారు.

ఇంట్లో బంగారు ఆభరణాలు చోరీ

గుణదల: ఇంట్లో భద్రపరచిన 160గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ అయినట్లు పటమట పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ప్రసాదంపాడు లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న టాటా స్వాతి నగరంలోని ఓ ప్రైవేట్ సెల్‌ఫోన్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంది. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా స్వాతీ భర్తకు దూరంగా ఉంటుంది. తాను పనిచేస్తున్న సంస్థలోనే చుక్కా భార్గవ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. భార్గవ్ ఫ్యామిలీ ఫ్రెండ్‌లా ఇంటికి వచ్చివెళుతుంటాడు. ఫంక్షన్‌కు బంగారు ఆభరణాలతో వెళ్లి వచ్చిన ఆమె బంగారు ఆభరణాలు తీసి బెడ్‌రూమ్‌లోని షెల్ఫ్‌లో పెట్టింది. శ్రావణ శుక్రవారం కదా బంగారు ఆభరణాలు పెట్టుకుందామన్న ఆలోచనతో బెడ్‌రూమ్‌లోని షెల్ఫ్‌తీసి చూసింది. అందులో భద్రపరచిన ఆభరణాలు కనిపించలేదు. తాను ఇంట్లో లేని సమయంలో భార్గవ్ ఇంటికి వచ్చి వెళ్లి ఉంటాడేమోనని అతనిపై స్వాతి అనుమానం వ్యక్తం చేస్తుంది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట పోలీసులు తెలిపారు.

పాఠశాలకు స్టవ్ అందజేత

బల్లిప ర్రు(గన్నవరం) : మండల పరిధిలోని బల్లిపర్రు ఎంపీపీ పాఠశాలకు టీడీపీ బీసీసెల్ నాయకులు జొన్నలగడ్డ భాస్కరరావు గ్యాస్ స్టవ్‌ను గురవారం అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మకూరి భూషణం మాట్లాడుతూ పాఠశాలలకు సహకారం అందించాలన్నారు. హెచ్‌ఎం నాగబాబు, అంగన్వాడీ కార్యకర్త వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

దావాజీగూడెం(గన్నవరం) : మండలంలో పలు గ్రామాల్లో ఎక్సైజ్ సీఐ జి.పాండు రంగారావు ఆధ్వర్యంలో గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బెల్టు షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సరఫరా చేసే దుకాణాలను సీజ్ చేస్తామని చెప్పారు.

ప్రభుత్వం బెల్టు షాపులను పూర్తి స్థాయిలో నిషేధించిందని చెప్పారు. గ్రామాల్లో ఎక్కడా బెల్టు షాపు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు

గుణదల: పేదల పక్షపాతి సీఎం చంద్ర బాబు అని నిడమానూరు టీడీపీ అధ్యక్షుడు ఐనంపూ డి వెంకటేశ్వరరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఈలప్రోలు శ్రీనివాసరావుకు ముఖ్య మంత్రి సహానిధి నుంచి మంజూరయిన రూ.16,500ల చెక్కును గురువారం బాధత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఐనంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఇస్మాయేల్, పాలక వర్గం సభ్యులు ఎం.రత్నాకరరావు,ఎస్‌కె. మౌలాలి,ఎస్.సాయిబాబు,పార్టీ నాయకులు అవరపల్లి రమేష్, కానూరు యుగంధర్,జి.రామ్మోహన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


సహాయ నిధి చెక్కును అందజేస్తున్న టీడీపీ నేతలు

ఆకట్టుకున్న జాతీయ నేతల వేషధారణ

గన్నవరం: నేటి సమాజంలో ప్రతి ఒక్కరు దేశ భక్తి కలిగి ఉండాలని, స్వాతంత్ర్య యోధుల పట్ల గౌరవభావం పెంపొందించుకోవాలంటూ స్థానిక వీఎస్ సెయింట్ జాన్స్ హైస్కూల్ ఒకటవ తరగతి విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. జాతీయ నేతల వేషధారణలు ధరించి ప్రత్యేకంగా ఆకర్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్రదర్ బాలశౌరి మాట్లాడుతూ చిన్ననాటి నుండే దేశ భక్తి కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఇందిరాగాంధీ, మదర్ థెరిసా వంటి నాయకుల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ధన్యా, వైస్ ప్రిన్సిపాల్ జేసురాజు, బ్రదర్ జిమ్మి పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

గన్నవరం : మండల పరిధిలోని సూరంపల్లికి చెందిన జంపన శుభాలక్ష్మికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును గురువారం స్థానిక టీడీపీ కార్యాల యంలో అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ మాట్లాడుతూ పేదవర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, మెండెం రాంబాబు, సొంగ నరేంద్ర, చింతల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న పడమట సురేష్

లైట్‌మెట్రోపై రైతుల హర్షం

గుణదల: మెట్రో రైలు ఏర్పాటుకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే లైట్ మెట్రోను విజయవాడలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేయడంతో నిడమానూరు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గురువారం నిడమానూరు రైతులులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రైతు లింగమనేని సర్వేశ్వరరావు మాట్లాడుతూ బస్టాండ్, రైల్వే స్టేషన్ల నుంచి నిడమానూరు వరకు మెట్రోరైలు ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిన విషయం అందరికి తెలిందేనన్నారు. ఇదిలా ఉండగా మెట్రో రైలు కోచ్‌ను నిడమానూరులో ఏర్పాటు చేసేందుకు గ్రామంలోని 60ఎకరాల భూమిని మెట్రో ప్రాజెక్టు వారు భూసేకరణ ద్వారా తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. ఇంతలో మెట్రో ప్రాజెక్టు ఏర్పాటుకు భారీ బడ్జెట్ అవసరమౌంతుందని గ్రహించిన ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఏర్పాటయ్యే రవాణా మార్గాలను ఆలోచన చేయడం గర్వించదగిన విషయం అన్నారు. ఈ నేపథ్యంలో విదేశాలకు వెళ్లి


మిఠాయిలు పంచుతున్న రైతులు, టీడీపీ నాయకులు

వచ్చిన బృందం లైట్‌మెట్రో ప్రాజెక్టు ఏర్పాటును రూ.750కోట్లతో పూర్తి చేయవచ్చని అదికూడా గన్నవరం వరకు పొడిగించుకునే అవకాశం ఉందని చెప్పడంతో ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని చెప్పారు.

నిడమానూరులో 60ఎకరాల భూమిని సేకరించడానికి రూ 600కోట్లు ఖర్చేయ్యేవని తెలిపారు. అలాంటిది లైట్ మెట్రో ఏర్పాటుకు మొత్తం రూ. 750 కోట్లతో పూర్తయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం లైట్‌మెట్రో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో ఊపిరి పీల్చుకున్న నిడమానూరు రైతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, నారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.


గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

నీటిని పొదుపుగా వాడాలి

వీరపనేనిగూడెం(గన్నవరం): నీటిని పొదుపుగా వాడితే ఇబ్బందులు దూరమవుతాయని ప్రిన్సిపాల్ కె. ప్రేమావతి అన్నారు. మండల పరిధిలోని వీరపనేనిగూడెం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు గురువారం ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ ఫర్ రివర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీటి వినియోగం, నదుల నీటి పరిరక్షణ అవసరమన్నారు. ఇంకుడు గుంతలు, పంట సంజీవని కుంటలపై అవగాహన కల్పించారు. పోలవరం కాలువ వరకూ ర్యాలీ జరిపారు. పోలవరం కాలువ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, స్వరూప, రమాదేవి, సుజని, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

వర్గీకరణతోనే మాదిగ, ఉపకులాల అభివృద్ధి

గన్నవరం : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ, ఉప కులాల అభివృద్ధి సాధ్యమని పొలిటికల్ జేఏసీ కన్వీనర్ తాడిగడప రవిబాబు అన్నారు. వర్గీకరణ కోరుతూ స్థానిక వీనస్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, పొలిటికల్ జేఏసి, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలు గురువారం నాటికి ఏడవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ 25ఏళ్లుగా వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతున్నాయన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నల్లమోతు రమేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి మంద వేణుబాబు, మండల అధ్యక్షుడు సిహెచ్. వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎన్ చిన్నారావు, సతీష్, సురేష్ పాల్గొన్నారు.


సరుకులు అందజేస్తున్న బీజేపీ నాయకులు

వృద్ధులను ఆదుకోవడం మానవ ధర్మం

గన్నవరం : వృద్ధులను ఆదుకోవటం మానవ ధర్మమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. గురువారం స్థానిక బాల కోటేశ్వరరావు వృద్ధాశ్రమానికి రూ.10వేలు విలువ చేసే సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఆసరా లేని వృద్ధులను చేరదీసి ఆదరణ కల్పించటం ఎంతో గొప్ప విషయమన్నారు. టిఫిన్, భోజనం వృద్ధులకు ప్రతి రోజు అందజేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఆర్థిక స్తోమత లేనప్పటికీ వృద్ధులకు చేయూతనివ్వటం ముదావహమన్నారు. కార్యక్రమంలో గుడిపాటి సుష్మ, మనోహర్, నాగార్జున, అంజి, నిర్వాహకురాలు కానూరు శేష మాధవి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఎమ్మార్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

అల్లాపురం(గన్నవరం) : ఎమ్మార్ వ్యాక్సిన్‌తో ప్రాణాంతక వ్యాధులు నివారించవచ్చునని గ్రామ ప్రత్యేకాధికారి జె.సత్యవాణి అన్నారు. మండల పరిధిలోని అల్లాపురంలో గురువారం రుబెల్లా, మీజిల్స్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రెండు వ్యాధులకు ఒకే టీకాతో నివారించవచ్చునని చెప్పారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల పిల్లలు వరకూ ఈ టీకాను వేయించాలన్నారు. 120 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంటా సత్యసాయి బాబు, నాగమణి, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అర్హులకు గృహాలు అందించేందుకే సభలు

ఉంగుటూరు: గృహ నిర్మాణ పథకం అర్హులకు అందించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ప్రసాద్ అన్నారు. గురువారం తేలప్రోలు, ఎలుకపాడు గ్రామాల్లో గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సామాజిక సర్వే జాబితాలోని అర్హులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముత్యాల శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ చౌదరి, వీఆర్‌వోలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరి అరెస్టు

తాడిగడప (పెనమలూరు): విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న వి.వెంకటరామన్ రెండు రోజుల క్రితం తాడిగడప వద్ద విధి నిర్వహణలో ఉండగా దాడి జరిగింది.

మీఇంటికి మీభూమితో భూ సమస్యలు పరిష్కారం

తేలప్రోలు(ఉంగుటూరు): రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం మీఇంటికి మీ భూమి గ్రామసభలు నిర్వహిస్తుందని తహసీల్దార్ ముత్యాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం తేలప్రోలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో రెవెన్యు శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు అర్జీలు అందజేస్తే సత్వరం పరిష్కరిస్తామన్నారు. ఇప్పటి వరకు ఆత్కూరు, పెద్ద అవుటపల్లి, తేలప్రోలు గ్రామాల నుంచి 130 అర్జీలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమవరపు హరిణి కుమారి, ఎంపీడీవో ప్రసాద్, సర్వేయర్ సురేష్‌బాబు, సుబ్బయ్య పాల్గొన్నారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్

వైమానికదళ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

ఉంగుటూరు: భారత వైమానిక దళం నియామకాల్లో పాల్గొను అభ్యర్థులు 30 రోజులు ఉచిత శిక్షణకు ఈ నెల 5వ తేదిన ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడలో సెప్టెంబరు తొమ్మిది నుంచి 11వరకు భారత వైమానిక దళం నందు నియామకాలు జరుగుతాయన్నారు. ఈ నెల ఐదున ఉదయం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, మచిలీపట్నం నేషనల్ కళాశాల గ్రౌండ్‌లో ఉచిత శిక్షణకు ఎంపికలు నిర్వహిస్తారన్నారు. 1998 జనవరి 13 నుంచి 2001 జూన్ 27 మధ్య జన్మించి, ఇంటర్ ఇంగ్లీష్‌లో 50 శాతం మార్కులు, మిగతా సబ్జెక్టులో50శాతం మార్కులు సాధించిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల యువకులు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు ఆధార్ జిరాక్స్ , పుట్టిన తేది ధ్రువీకరణ, విద్యార్హతల సర్టిఫికెట్‌లతో హాజరు కావాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో నోబుల్ విద్యార్థుల ప్రతిభ

గంగూరు (పెనమలూరు): సొసైటీ ఫర్ అడ్వాన్స్‌డ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నెల్లూరు వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ అండ్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో గంగూరు నోబుల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదో తరగతి విద్యార్థులు ఎ.భార్గవి సాయి ద్వితీయ, డి.సాయి ప్రశాంతి ఆరవ, బి.కీర్తి పదో స్థానాల్లో నిలిచారు. వి.గిరిష్ జిల్లా ఫస్ట్ ర్యాంక్, ఎం.డి.తాహసిన్ కాసర్ 3వ ర్యాంక్, కె.సుగమ్న 4వ ర్యాంక్ సాధించారు. విజేతలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బంగారు, వెండి పతకాలను బహూకరించారు. విద్యలవాడ విజయవాడ పేరు నిలబెట్టారని నోబుల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జయమ్మ, డైరెక్టర్ వి.ఈ.రామ్ అభినందించారు. సంస్థ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ జి.నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.



బంగారు గొలుసు మాయంపై కేసు

కానూరు (పెనమలూరు): కానూరు అశోక్‌నగర్‌లోని షాపు నిర్వహకురాలు బంగారు గొలుసు చోరీ అయినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయ్యప్ప నగర్ ధనేకుల వారి వీధికి చెందిన కొల్లూరి వెంకట నాగకుమారి అశోక్‌నగర్‌లో నేచర్ ఫుడ్ బజార్ నిర్వహిస్తున్నారు.

తన మెడలోని 20 గ్రాముల గొలుసు తన సొరుగులో ఉంచింది. ఇంటికి వెళ్లే సమయంలో గొలుసు కోసం చూడగా కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మందులు పంపిణీ చేస్తున్న మంచినేని పరమేష్

600 మందికి వైద్య పరీక్షలు

పోరంకి (పెనమలూరు): పోరంకిలో మంచినేని వెంకట రత్నం చారిటీస్, గుడివాడ గురురాజ హోమియోపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 600 మందికి వైద్య పరీక్షలు చేశా రు. శిబిరాన్ని జడ్పీటీసీ సభ్యుడు బొగ్గవరపు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచినేని చారిటీస్ చైర్మన్ మంచినేని పరమేష్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా చారిటీస్ సేవలందిస్తుందన్నారు. సర్పంచ్ ఎ.స్వరూపరాణి, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, తోటకూర వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

యనమలకుదురులో 150 మందికి..

యనమలకుదురు (పెనమలూరు): యనమలకుదురులో ఎన్టీఆర్ ట్రస్ట్, బోడె ప్రసాద్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు మొక్కపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పేదలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక టీడీపీ నాయకురాలు అన్నపూర్ణ పాల్గొన్నారు.

భార్యాభర్తలపై దాడి

యనమలకుదురు (పెనమలూరు): పాత కక్షలను పురస్కరించుకొని యనమలకుదురులో భార్యాభర్తలపై దాడి జరిగింది. గ్రామంలోని తాడిగడప డొంకరోడ్డులో నివసిస్తున్న పొట్టిపడగల సాయిప్రతాప్ భార్య సుకుమారిలు గతంలో ప్రైవేట్ చీటీల వ్యాపారం నిర్వహించేవారు. నాలుగేళ్ల నుంచి చీటీల వ్యాపారం మానివేశారు. అయితే అప్పట్లో చీటీల సభ్యుడిగా ఉన్న పోతురాజు బుధవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చి తనకు డబ్బులు ఎగ్గొట్టారంటూ గొడవపడ్డాడు. స్థానికులు సర్దిచెప్పి పంపివేయగా రాత్రి 11 గంటల సమయంలో పోతురాజు మరో ముగ్గురితో కలిసి వచ్చి భార్యాభర్తలపై దాడిచేసి పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మధ్యవర్తిపై స్థల యజమాని దాడి

పోరంకి (పెనమలూరు): స్థలం కొనుగోలు విషయమై మధ్యవర్తిపై స్థల యజమాని దాడికి పాల్పడ్డాడు. పోరంకికి చెందిన మోదిగళ్ల సూర్యనారాయణ గుణదలలో స్థలం కొనుగోలు చేశాడు. ఆ సమయంలో చాపరుల సత్యనారాయణస్వామి మధ్యవర్తిగా వ్యవహరించాడు. అయితే ఆ స్థలం కొలతల్లో తేడాలు వచ్చాయని కొంత స్థలం పోయే అవకాశం ఉందని సూర్యనారాయణ మధ్యవర్తి సత్యనారాయణ స్వామితో ఘర్షణ పడి కర్రతో దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నంబరు 1 చానల్‌కు సాగునీరు వదలాలి

తోట్లవల్లూరు : గుర్విందపల్లి లాకుల నుంచి ఉన్న నంబర్ 1 చానల్‌కు సాగునీరు సక్రమంగా విడుదల చేయక వరినాట్లకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఐలూరు, గుర్విందపల్లి, మేడూరు వైపు పొలాలకు నంబర్ - 1 చానల్ నుంచి ఇంత వరకు సాగునీరందలేదని రైతులు గుర్రం వెంకట బాపనయ్య, ఎ.ఆదినారాయణ, అరికట్ల నాగేశ్వరరావు, గుర్రం చంటి తదితరులు విలేకర్లకు తెలిపారు. అరకొరగా వచ్చిన నీరు పొలాలకు తూముల నుంచి ఎక్కకపోవటంతో ఆయిల్ ఇంజన్‌లతో తోడి నాట్లు వేస్తున్నామంటున్నారు. ఇరిగేషన్ అధికారులు నంబర్1 చానల్‌కు సాగునీరు సక్రమంగా అందించటం లేదని ఆరోపించారు. ఇప్పటికి 150 ఎకరాలలో నాట్లు పడలేదన్నారు. ఇరిగేషన్ అధికారులు నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గడువు రెండు రోజులే!

బందరు రోడ్డు విస్తరణ బాధితులకు తేల్చి చెప్పిన సబ్ కలెక్టర్

పోరంకి (పెనమలూరు): మండలంలో బందరు రోడ్డు విస్తరణకు ప్రధాన సమస్యగా మారిన పోరంకి బాధితులకు సబ్‌కలెక్టర్ హరీష్ షాక్ ఇచ్చారు. రెండు రోజుల్లో బాధితులు బ్యాంక్ అకౌంట్లు ఇచ్చారా? లేకపోతే పోలీస్ బలగాలతో కట్టడాలను బలవంతంగా తొలగించడం తథ్యమని తేల్చి చెప్పారు. దీంతో ఎంతో ఆశతో ఉన్న బాధితుల్లో ఆందోళన మొదలైంది. మచిలీపట్నం నుంచి కామయ్యతోపు పెట్రోల్ బంక్ వరకు ఫేజ్-1 కింద నేషనల్ హైవే వారు విస్తరణ పనులు చేపట్టారు. దాదాపు 95 శాతం వరకు ప్రైవేట్ భూ యజమానులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి భూములు స్వాధీనం చేసుకొంది. పెనమలూరు మండలానికొస్తే కానూరు, గోసాల, పెనమలూరు, గంగూరు గ్రామాల వారు భూ సేకరణ ద్వారా కేటాయించిన ధరకు నష్టపరిహారం అందుకున్నారు.

ఇక పోరంకి బాధితులు కొందరు మొండిగా వ్యవహరించడంతో రెవెన్యూ అధికారులకు సమస్యగా మారింది. రెవెన్యూ అధికారులు ఇప్పటికే బాధితులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి నచ్చజెప్పుకుంటూ వస్తున్నారు. చివరికి సబ్‌కలెక్టర్ పోరంకి బాధితులతో సమావేశమై ఖరాకండిగా తేల్చి చెప్పారు. నష్టపరిహారం తీసుకొని తరువాత పై అధికారికి అప్పీల్ చేసుకోవచ్చని లేదా న్యాయస్థానంలో పోరాటం చేసుకోవచ్చని చెప్పారు. దీనిపై బాధితులు 15 రోజుల గడువు ఇవ్వాలని కోరారు. సబ్‌కలెక్టర్ స్పంది స్తూ రెండు రోజులే గడువు ఇస్తున్నానని, మీ బ్యాంక్ అకౌంట్లు అందిస్తే మంచిదని, లేకుంటే పోలీసు బల గాలతో బలవంతంగా తొలగింపు చర్యలు చేపటతామని, అడ్డొస్తే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. దీంతో పోరంకి లో ఇంకా నష్టపరిహారం తీసుకొని వారు 105 మంది ఉండగా సబ్‌కలెక్టర్ నిర్ణయంతో సగం మంది దిగి వస్తున్నారు.

బుధవారం కొందరు పోరంకి బాధితులు రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. ఏదిఏమైనా సోమవారం నుంచి తొలగింపు చర్యలు చేపట్టవచ్చని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్



గుర్తింపు కార్డులు అందిస్తున్న రెవెన్యూ అధికారులు

టీడీపీ ప్రభుత్వంలోనే రైతులకు మేలు

ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

చినఓగిరాల (ఉయ్యూరు): టీడీపీ ప్రభుత్వంతోనే రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా చినఓగిరాల పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వెబ్‌సైట్, 1బీ రికార్డుల్లో ఉన్న భూముల తప్పొప్పులు సరిచేసుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రారంభించిందన్నారు. గ్రామాల్లో రైతుల వద్దకు అధికారులు వచ్చి రికార్డులు సరిచేస్తున్నారన్నారు. రైతుల సం క్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2018 నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి గ్రావిటీతో సాగు నీరందించేందుకు విశేషంగా కృషి చేస్తున్న చంద్రబాబుకు అందరూ అండగా నిలవాలన్నారు. మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహ సీల్దార్ రోహిణిదేవి, ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెనమలూరు: రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం గురువారం పెనమలూరులో జరిగింది. ఎం పీపీ బి.కనకదుర్గ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతుల వద్దకే అధికారులను రప్పించి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

సభలో 117 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేశారు. 18 మంది రైతులకు అడంగల్‌లో పేర్ల మార్పులు, చేర్పులు చేశారు. ఎనిమిది మందికి పాస్‌బుక్‌లు అందించారు. సర్పంచ్ బాలాజీ నాయక్, ఉప సర్పంచ్ అర్వపల్లి చంటి, వైస్ ఎంపీపీ కోయా ఆనందప్రసాద్, లంకే శ్రీనివాస్, రామకృష్ణ, ఎంపీడీవో విమాదేవి, తహసీల్దార్ వి.మురళీకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకుడు మరుపూడి ధనకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంతెన (కంకిపాడు): ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ ఇంటికి - మీ భూమిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎల్లారావు అన్నారు. మంతెనలో మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డారు. సర్పంచ్ వెంకాయమ్మ, డిప్యూటీ తహసీల్దార్ దుర్గాప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు కొండవీటి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరి అరెస్టు

తాడిగడప (పెనమలూరు): విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న వి.వెంకటరామన్ రెండు రోజుల క్రితం తాడిగడప వద్ద విధి నిర్వహణలో ఉండగా దాడి జరిగింది. ఈ కేసులో తాడిగడప శ్రీనివాసనగర్‌కు చెందిన నిందితులు అంగలకుదురు జోజికుమార్, అంగలకుదురు తిరుమలరావును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

వృద్ధురాలిపై దాడి

కంకిపాడు: స్థల వివాదంలో వృద్ధురాలిపై దాడి చేసిన వ్యక్తిపై స్థానిక పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. కంకిపాడు గ్రామానికి చెందిన కె.శాంతమ్మ పులి రామారావు నగర్‌లో నివసిస్తుంది. స్థల వివాదంలో ఆమె మనవడు చిన్నా బత్తుల కృష్ణ ఆమెపై దాడి చేసి గాయపరిచాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెల్టుషాపు నిర్వాహకులపై బైండోవర్

తోట్లవల్లూరు: పెనమకూరు బెల్టుషాపు నిర్వాహకులు మరీదు శ్రీనివాసరావు, బోబత్తిన వెంకటేశ్వరరావులను గురువారం ఎక్సైజ్ సీఐ సుబ్రహ్మణ్యం తహసీల్దార్ భద్రు ఎదుట హాజరు పరిచారు. బెల్టుషాపులను నిర్వహించొద్దని సత్ప్రవర్తనతో ఉండాలన్నారు.



పతకాలు పొందిన విద్యార్థులను అభినందిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి చంద్రమోహన్‌రెడ్డి

రాష్ట్రస్థాయి పోటీల్లో నోబుల్ విద్యార్థుల ప్రతిభ

గంగూరు (పెనమలూరు): సొసైటీ ఫర్ అడ్వాన్స్‌డ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నెల్లూరు వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ అండ్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో గంగూరు నోబుల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదో తరగతి విద్యార్థులు ఎ.భార్గవి సాయి ద్వితీయ, డి.సాయి ప్రశాంతి ఆరవ, బి.కీర్తి పదో స్థానాల్లో నిలిచారు. వి.గిరీష్ జిల్లా ఫస్ట్ ర్యాంక్, ఎం.డి.తాహసిన్ కాసర్ 3వ ర్యాంక్, కె.సుగమ్న 4వ ర్యాంక్ సాధించారు. విజేతలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బంగారు, వెండి పతకాలను బహూకరించారు. విద్యలవాడ విజయవాడ పేరు నిలబెట్టారని నోబుల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జయమ్మ, డైరెక్టర్ వి.ఈ.రామ్ అభినందించారు. సంస్థ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ జి.నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

కానూరు (పెనమలూరు రూరల్): ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి కానూరు టీడీపీ అధ్యక్షుడు దోనేపూడి రవి కిరణ్ రూ.3 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కృష్ణానగర్‌కు చెందిన షేక్ నూరుద్దీన్ ఏసీ కంప్రెషర్‌ను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా ఎండ తీవ్రతకు కంప్రెషర్ పేలిపోయి కాలికి గాయమైంది. బాధితుడికి ఆర్థిక సాయం అందించారు. కణజం వెంకటేశ్వరరావు, ముక్కపాటి సతీష్, కొల్లిపాక శ్రీహరి పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

కలెక్టర్ లక్ష్మీకాంతం

బొల్లపాడు (ఉయ్యూరు): దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధికి ఎన్నారైలతోపాటు, దాతలు ముందుకురావడం అభినందనీయమని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. బొల్లపాడులో గ్రామానికి చెందిన ఎన్నారైలు, దాతల సాయం, ప్రభుత్వ నిధులతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఏపీ స్మార్ట్ ఫౌండేషన్ సౌజన్యంతో ఎన్నారై డాక్టర్ టి.మురళీకృష్ణారెడ్డి రూ.10లక్షలతో అభివృద్ధి చేసిన ఊర చెరువును ప్రారంభించారు. చెరువు కట్టపై కొబ్బరి, ఇతర మొక్కలు నాటగా మరిన్ని మొక్కలు నాటి చెరువు చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరమ్మతులు చేసి తీర్చిదిద్దిన పశు వైద్యశాలను ప్రారంభించి పశుగ్రాసం పెంపకం దారులకు ఎన్ఆర్ఈజీఎస్ చెక్కులు అందజేశారు. అనంతరం గ్రామంలో దాతల సాయంతో పునర్నిర్మించిన శ్రీ రామేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఎంపీపీ టి.గంగారత్నం, సర్పంచ్ వంగా రాజ్యలక్ష్మి, టి.సంజీవరెడ్డి, టీడీపీ నాయకులు చిరంజీవి రెడ్డి, వి.శివార్జునరెడ్డి పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.


మొక్క నాటి నీరు పోస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, అభివృద్ధి చేసిన ఊర చెరువును లాంఛనంగా ప్రారంభిస్తూ..


సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

షిర్డీసాయి బాబాకు లక్ష పుష్పార్చన

గండిగుంట (ఉయ్యూరు): శ్రావణమాస ఏకాదశిని పురస్కరించుకుని గండిగుంట బైపాస్ రోడ్డు షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం లక్ష పుష్పార్చన జరిగింది. ఈ సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సామూహిక కుంకుమార్చనలో ఉయ్యూరు, గండిగుంట పరిసర గ్రామాల నుంచి మహిళలు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన జరిగింది. మందిర ట్రస్టీ కంచర్ల గంగాధరరావు, బొప్పిడి ఉషారాణి పాల్గొన్నారు.



ఉయ్యూరు సెంటర్‌లో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వంట గ్యాస్ ధర తగ్గించాలి: సీపీఎం

ఉయ్యూరు: వంట గ్యాస్‌పై సబ్సిడీని తగ్గించి ధర పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం మోపేందుకు పూనుకుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు ఆరోపించారు. గృహోపయోగ గ్యాస్ సిలిండర్ ధర నెలనెలా పెంచి సబ్సిడీ ఎత్తివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ గురువారం ఉయ్యూరు సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక అంతర్జాతీయ ధరల ప్రకారం గ్యాస్ అందజేస్తామన్న ఎన్నికల హామీని బీజేపీ ప్రభుత్వం విస్మరించిందని, అంతర్జాతీయంగా గ్యాస్ ధర తగ్గుతుంటే కేంద్రం మాత్రం ధర పెంచి ప్రజలపై భారం మోపుతుందని విమర్శించారు.

సీపీఎం తూర్పు కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. కార్యక్రమంలో నరసింహారావు, రవి, డివిజన్ నాయకులు ఎం.హరిబాబు, శివనాగేంద్రం, రాజేష్, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.


వంట గదిలో సంభవించే అగ్నిప్రమాదాల్లో మంటలు ఆర్పే విధానాన్ని ప్రదర్శిస్తున్న అగ్నిమాపక శాఖ ఉద్యోగులు

అగ్నిప్రమాదాలపై అవగాహన

ఉయ్యూరు: గృహాలు, వంట గదుల్లో జరిగే అగ్నిప్రమాదాలు నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై గృహిణులకు ఉయ్యూరు అగ్నిమాపక శాఖ సిబ్బంది గురువారం ప్రదర్శన నిర్వహించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగి మంటలు లేచినప్పుడు ఎలా ఆర్పివేయాలో ప్రదర్శన ద్వారా వివరించారు. అగ్నిమాపక కేంద్ర అధికారి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.


రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీసీపీ గజరావ్ భూపాల్

రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకోవాలి

ఉయ్యూరు: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని డీసీపీ గజరావ్ భూపాల్ అన్నారు. ఉయ్యూరు పట్టణ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు స్టేషన్ ఆవరణలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రౌడీషీట్ ఉండటం వల్ల అనుభవాలు గుర్తుంచుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు స్వస్తి పలికి మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈస్ట్‌జోన్ ఏసీపీ విజయభాస్కర్, ఉయ్యూరు సీఐ సత్యనారాయణ ఎస్సైలు రాంబాబు, రామారావు పాల్గొన్నారు.

సత్ప్రవర్తన కలిగిన వారిపై షీట్లు ఎత్తివేస్తాం

కంకిపాడు: సత్ప్రవర్తన కల్గిన వారిపై రౌడీషీట్లు ఎత్తివేస్తున్నట్లు డీసీపీ గజరావ్ భూపాల్ అన్నారు. కంకిపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు గురువారం ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని కోరారు. అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తూర్పు ఏసీపీ విజయభాస్కర్, సీఐ కె.శ్రీధర్‌కుమార్, కంకిపాడు, ఉంగుటూరు, గన్నవరం ఎస్సైలు హనీష్ బాబు, సుబ్రహ్మణ్యం, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యం అక్రమ విక్రేత అరెస్టు

మంతెన (కంకిపాడు): ఇంట్లో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని స్థానిక పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. మంతెన గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరరావు ఇంట్లో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో కంకిపాడు ఎస్సై హనీష్ బాబు సిబ్బందితో దాడి చేశారు. నిందితుడి నుంచి మూడు మద్యం సీసాలు స్వాధీనం చేసినట్లు పోలీసులు చెప్పారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

నున్న (విజయవాడ రూరల్): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని నున్న సర్పంచ్ కర్రె విజయ్ కుమార్ అన్నారు. నున్న (మెయిన్) ఎంపీపీ పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన సునీతాబాయి, మంజుల, బాల, అరుణ కుమారికి గురువారం పాఠశాలలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అందరూ కృషిచేయాలన్నారు. కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన జరిగితే విద్యార్థుల సంఖ్య తప్పకుండా పెరుగుతుందన్నారు.


విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యులు, పక్కన సర్పంచ్ సోమయ్య


అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

తట్టు, పొంగు నివారణకు టీకాల పంపిణీ

కానూరు (పెనమలూరు రూరల్): తట్టు, పొంగు వ్యాధులు సోకకుండ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు చిన్నారులకు కానూరులోని ఆయా ఆరోగ్య కేంద్రాల్లో గురువారం టీకాలు వేశారు. పెనమలూరు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ నాయక్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు వ్యాధులపై అవగాహన కల్పించారు. తట్టు, పొంగు వ్యాధుల బారిన పడకుండా చిన్నారులకు ఈ టీకాలు వేయించాలని సూచించారు. మండలంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వీటిని అందిస్తున్నామన్నారు. సర్పంచ్ తుమ్మల సోమయ్య, ఎంపీడీవో విమాదేవి, ఈవో అప్పలనరసమ్మ, సీహెచ్‌వో రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ ఆర్.రాఘవరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ జి.వి.ఎస్.ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంకిపాడులో..

కంకిపాడు: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో కె.హేమసుందర్ మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నుంచి మండలంలోని వివిధ గ్రామాల్లో తట్టు, పొంగు వ్యాధి నిరోధానికి ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కంకిపాడులోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాల్లో సుమారు 120 మంది చిన్నారులకు, పాఠశాలలకు వెళ్లని చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీపీఎంవో కె.ఎస్.రాజు, హరిత సూపర్ వైజర్ కె.ఎన్.మల్లేశ్వరి, ఏఎన్ఎం దమయంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.కృష్ణవేణి, కోలవెన్ను భవాని తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ శుక్రవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న శుక్రవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

తల్లిపాలు అమృతతుల్యం



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వి.హరనాథ్



మాట్లాడుతున్న కార్పొరేటర్ యేదుపాటి రామయ్య

కబేళా : తల్లిపాలు అమృతతుల్యమని కార్పొరేటర్ వి.హరనాథ్ తెలిపారు. 33వ డివిజన్ పరిధిలోని మర్రి చెట్టు సెంటర్ వద్ద గురువారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని చెప్పారు. ఆయన మాట్లాడుతూ జన్మించిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు ఇస్తే మంచిదన్నారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అన్న అమృత హస్తంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రశాంతి, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● హెచ్‌బీకాలనీ హెచ్‌ఐజీ 239 బ్లాకులోని అంగన్‌వాడీ భవనంలో తల్లిపాల వారోత్సవాల్లో 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య మాట్లాడుతూ బాలింతల కోసం అన్న అమృతహస్తం ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు పాల్గొన్నారు.

బ్లేడ్‌బ్యాచ్ సభ్యులపై ఉక్కుపాదం

వన్‌టౌన్ : నగరంలో బ్లేడ్ బ్యాచ్ సభ్యులపై ఉక్కుపాదం మోపినట్లు డీసీపీ క్రాంతిరాణా టాటా తెలిపారు. గురువారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వెస్ట్‌జోన్ పరిధిలో ఉన్న బ్లేడ్ బ్యాచ్‌సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. ఒక్క పశ్చిమ నియోజకవర్గంలోనే 36 మంది బ్లేడ్ బ్యాచ్ సభ్యులను గుర్తించినట్లు డీసీపీ చెప్పారు. గంజాయి తీసుకునేవారిలో అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇళ్లలో దొంగతనాలు, బైక్ చోరీల నివారణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నగరంలో ఇకపై రౌడీయిజం, బ్లేడ్ బ్యాచ్ సభ్యుల ఆగడాలు కొనసాగనివ్వబోమని చెప్పారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ ఏసీపీ జి.రామకృష్ణ, వన్‌టౌన్ సీఐ డి.కాశీవిశ్వనాథ్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

భారాలు వేస్తున్న పాలకులు



గ్యాస్ సబ్సిడీని కొనసాగించాలని కోరుతూ నిరసన తెలుపుతున్న ఐద్వా నేతలు

చిట్టినగర్ : కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజలపై భారాలు పెట్టడమే పనిగా పెట్టుకున్నాయని ఐద్వా పశ్చిమ అధ్యక్ష, కార్యదర్శులు గాదె ఆదిలక్ష్మి, పాలవల్లి విమర్శించారు. క్రమంగా సబ్సిడీని ఎత్తి వేసి వంట గ్యాస్ ధర పెంచాలని చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఐద్వా ఆధ్వర్యాన గురువారం మహంతీపురంలో గ్యాస్ సిలిండర్లను పక్కన పెట్టి కట్టెల పుల్లలను వెలిగించి వంట చేస్తూ వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన చేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, సంక్షేమ పథకాల్లో ఒక్కొక్కటిగా కోత పెట్టి పేదలను రోడ్డు పాల్జేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలను వీడాలని, యథావిధిగా సబ్సిడీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 37వ డివిజన్ కమిటీ సభ్యులు పి.విజయలక్ష్మి, ఎం.అప్పలనరసమ్మ, రమాదేవి, కవిత, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చప్టాలతో జాగ్రత్త



పెజ్జోనిపేట(పాతరాజరాజేశ్వరిపేట) : డివిజన్‌లోని సైడు డ్రెయిన్లపై ఉన్న చప్టాలు ప్రమాదకరంగా మారాయి. పెజ్జోనిపేటలోని మంచాలవారి వీధిలో కాల్వపై చప్టాలు సరిగా లేవు. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వీటిని సరిచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

రేపటి నుంచి కేబీఎన్‌లో వర్క్‌షాప్

వన్‌టౌన్ : కేబీఎన్ కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో ఉన్నత విద్యారంగంలో వృత్తి నైపుణ్యం, బోధనాంశాల్లో నాణ్యతా ప్రమాణాల పెంపు, చేపట్టనున్న నూతన విధానాలపై ఈ నెల ఐదో నుంచి 11వ తేదీ వరకు వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి ఎస్.రజితకుమార్ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో విలేకర్ల సమావేశం జరిగింది. నూతన విద్యారంగంలో అనేక అంశాలు, విధానాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. నూతన సాంకేతిక ప్రగతి, విద్యారంగంలో వేగంగా మారుతున్న మార్పుల నేపథ్యంలో అధ్యాపకుల వృత్తి నైపుణ్యాంశాలపై మరింత చర్చ జరుగుతుందన్నారు. బోధన నైపుణ్యానికి పదును పెట్టాల్సిన అవసరం తదితర అంశాల నేపథ్యంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఉన్నత విద్యారంగంలో నిపుణులను, సుదీర్ఘ అనుభవం కలిగిన విద్యావేత్తల ప్రసంగాలు, ముఖాముఖీ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం వర్క్‌షాప్‌నకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి, గణిత శాస్త్ర విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటమి భయంతో టీడీపీ ఆరోపణలు

విద్యాధరపురం : నంద్యాల ఉపఎన్నిక ఓటమి భయంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నగర అధికార ప్రతినిధి ఏలూరి వెంకన్న అన్నారు. విద్యాధరపురంలోని 26వ డివిజన్ వైసీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించటానికి అక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. సమావేశంలో 26, 33వ డివిజన్ల అధ్యక్షులు జి.నరేంద్ర రాఘవ, ఎద్దు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు తప్పనిసరి

పాతరాజరాజేశ్వరిపేట : చిన్నారులకు ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని కార్పొరేటర్ అల్లు జయలక్ష్మి అన్నారు. పాతరాజరాజేశ్వరి పేటలోని నూర్‌మహమ్మద్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో గురువారం డివిజన్‌లోని చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమె మాట్లాడుతూ తట్టు, పొంగు నివారణకు 9నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు టీకా వేయించాలన్నారు. డివిజన్‌లో ఎక్కువ శాతం పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తుంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ సయ్యద్ ఉస్మాన్ చిన్నారులకు టీకాలు వేయగా, హెల్త్ విజిటర్ శివకుమారి, స్కూల్ హెచ్ఎం జైనాబ్ బి, నేతలు హరికృష్ణ, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న ఉస్మాన్, కార్పొరేటర్ జయలక్ష్మి

'మధ్యాహ్న భోజనం' పరిశీలన

పాయకాపురం : రాజీవ్‌నగర్‌లోని మున్సిపల్‌స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న విధానాన్ని గురువారం కార్పొరేటర్ పైడి తులసి, ఎమ్మెల్యే బొండా ఉమా తనయుడు బొండా రవితేజ పరిశీలించారు. స్కూల్లోని విద్యార్థులతో మాట్లాడి అక్కడి వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.

●58వ డివిజన్ ఆరోగ్యకేంద్రం ఆవరణలోని భవనంలో కార్పొరేటర్ పైడి తులసి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కేంద్రాన్ని బొండా రవితేజ ప్రారంభించారు. స్థానిక మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇస్తామని పైడి తులసి తెలిపారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

కబేళా : ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 29వ డివిజన్ కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి అన్నారు. జోజినగర్ కమ్యూనిటీ హాల్లో గురువారం పింఛన్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో 900 పైగా పింఛన్లను అందిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వాటిని మంజూరు చేయించామన్నారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిల్‌కలెక్టర్ సుబ్బారావు, సీవో సుగుణ, బి.శివ తదితరులు పాల్గొన్నారు.

రాళ్ల గుట్టలు తీయించండి సారూ..

పెజ్జోనిపేట (పాతరాజరాజేశ్వరిపేట) : పెజ్జోనిపేట ఆర్‌సీఎం స్కూల్ ఎదురుగా రోడ్డుపై రాళ్ల గుట్టలు కనిపిస్తున్నాయి. యూజీడీ పనుల నిమిత్తం రోడ్డును తవ్వి, రాళ్లను ఆ పక్కగా పోశారు. ఇప్పుడు వాటిని సరి చేయలేదు. దీంతో ఆ ప్రాంతం రాళ్ల గుట్టగా మారింది. రాళ్లు తగిలి చిన్నారులు గాయాలపాలవుతున్నారు. వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. రాళ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

బాబోయ్ చెత్త

పూర్ణానందంపేట (పాతరాజరాజేశ్వరిపేట) : పూర్ణానందంపేటలోని కల్లపాలెం వీధిలోని రోడ్డు పక్కనే చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయి. వీటిని పశువులు కదిలిస్తున్నాయి. చెత్తపై ఈగలు ముసురుతున్నాయి. అలాగే పెజ్జోనిపేటలోని మాంసం కొట్ల ఎదురు రోడ్లో ఇదే పరిస్థితి ఉంది. రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. అధికారులు చెత్తను తీయించాల్సి ఉంది.

'దుర్గా భవాని' ఇదేంటి !

- వాటర్‌పైప్‌లైన్ల కోస తవ్వి వదిలేశారు
- మురుగు వాసన ● దోమల బాధ
- నాలుగు నెలలు దాటుతున్నా పట్టించుకోని అధికారులు

కబేళా : జై దుర్గా భవాని పేరు చెబితేనే ప్రజలు బాబోయ్ అంటున్నారు. ఊర్మిళానగర్‌లోని జై దుర్గాభవాని వీధిలో నాలుగు నెలల క్రితం వాటర్ పైపులైన్ల ఏర్పాటుకు డ్రెయినేజీని, కొంత వరకు రోడ్డును తవ్వించారు. పైపులైన్లు వేసి తూతూమంత్రంగా పూడ్చారు. యంత్రంతో తవ్వడంతో కాల్వ ధ్వంసమైంది. రోడ్డుపై రాళ్లు పైకి తేలి కనిపిస్తున్నాయి. కాల్వ పాడవడంతో వాడుకనీరు వెళ్లే దారి కనిపించడం లేదు. కొన్నిసార్లు మురుగు రోడ్డుపైకి రావడంతో వారు ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఎదురవుతోంది. భరించలేని వాసనతోపాటు దోమల బాధ అధికమవుతోంది. అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.


అధ్వానంగా జైదుర్గాభవాని రోడ్డు

దోమలు విపరీతం



వాతావరణం ఇలా ఉండటంతో దోమలు విపరీతంగా ఉన్నాయి. కనీసం రోడ్డుపైన నిలవలేకపోతున్నాం. ఈప్రాంతం దోమలకు ఆవాసంగా మారింది. రాత్రి అయితే పీక్కుతింటున్నాయి. ఇవి కడితే దుద్దుర్లు వస్తున్నాయి. నరకం చూస్తున్నాం. -కమల

పట్టించుకునే వారే లేరు



డ్రెయినేజీ, రోడ్డు తవ్వి వదిలేయడంతో రాళ్లు పైకి తేలాయి. దీంతో నడవ లేకపోతున్నాం. కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశాం. పట్టించుకునే వారే లేరు. ఈ ప్రాంతం పాకుడు పట్టి అపరిశుభ్రంగా మారింది. వాటిని పూడ్చాలి. -నాగలక్ష్మి

జ్వరాల బారిన పడుతున్నాం



కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండటంతో జ్వరాల బారిన పడుతున్నాం. రాత్రి వేళ్లలో మరింత కంపు కొడుతోంది. వాడిన మురుగు నీరు ఎటూ పారడం లేదు. దీంతో ఇబ్బందికరంగా ఉంటోంది. -సాయి

జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

పాయకాపురం : పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథి నగర మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, చైల్డ్‌యాక్ట్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వీవీరెడ్డి, పాయకాపురం సీఐ సహేరా బేగం పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ..


గవర్నర్‌పేట బకింగ్‌హాం పోస్టాఫీసు సమీపంలో పడి ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్న కార్పొరేటర్ బాలస్వామి

విజయవాడ, సెంట్రల్ : పక్క మనిషి ప్రాణాపాయంలో ఉన్నా మనకెందుకులే అని తప్పించుకుని వెళ్లే కాలమిది. మానవ సంబంధాలు మంట కలుస్తున్న నేటి సమాజంలో అక్కడక్కడా ఇంకా మానవత్వం బతికే ఉందని నిరూపించే సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉంటాయి. మూడు రోజులుగా రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని కాపాడి వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి సొంత ఖర్చులతో పంపించిన సంఘటన గురువారం బకింగ్‌హాం పోస్టాఫీసు సమీపంలో జరిగింది. ఖమ్మం జిల్లా కోదాడకు చెందిన వీరాస్వామి అనే వ్యక్తి గత మూడు రోజులుగా పోస్టాఫీసు వద్ద రోడ్డు పక్కన పడిపోయి ఉన్నాడు. ఎవరూ అతన్ని పట్టించుకోలేదు. విషయాన్ని ఫోన్ ద్వారా తెలుసుకున్న 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి హుటాహుటిన అక్కడకు చేరుకుని అతనికి ప్రాథమిక సేవలు అందించి, ప్రైవేట్ అంబులెన్స్‌ను పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి తన మనుషులను ఇచ్చి పంపించారు.

ప్రతి ఇంటి పెద్ద కొడుకు చంద్రబాబు

● ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ, సెంట్రల్ : ప్రతి ఇంటి పెద్ద కొడుకు చంద్రబాబు అని, వృద్ధాప్య పెన్షన్‌ను ఒక్కసారిగా రూ. వెయ్యికి పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందని టీడీపీ అర్బన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. టీడీపీ 21వ డివిజన్ కార్యాలయంలో గురువారం థామస్ అనే దివ్యాంగుడికి కొత్తగా మంజూరైన రూ. 1500 పింఛన్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఆర్థిక లోటు ఉన్నా పేదల పరిస్థితిని అర్థం చేసుకున్న చంద్రబాబు పింఛన్‌ను పెంచారన్నారు. కార్యక్రమంలో టీడీపీ అనుబంధ సంఘాల అధ్యక్షుడు కోగంటి రామారావు, కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, నేతలు పి. రమణ, పులిబండ్ల కృష్ణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

ఉల్లిని చూస్తేనే కన్నీళ్లు


సింగ్‌నగర్ రైతుబజార్‌లో ఉల్లిపాయలు

అజిత్‌సింగ్‌నగర్ : ఉల్లిని కోస్తుంటే కాదు చూస్తుంటేనే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. బయట మార్కెట్‌లో ఉల్లిపాయల ధర పెరిగింది. సింగ్‌నగర్

● సింగ్‌నగర్ రైతుబజార్‌లో నాసిరకం పాయలు

రైతుబజార్‌లో అధికారులు నామమాత్రపు ధర నిర్ణయించడంతో మంచి ఉల్లి కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్న దుకాణ నిర్వాహకులు నాసిరకం ఉల్లిని కిలో రూ.16కు విక్రయిస్తున్నారు.

హోల్‌సేల్ మార్కెట్‌లోనే ఉల్లిపాయలు పెద్దవి రూ.22 పలుకుతుండగా, చిన్నపాయలు రూ.18 ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంచి ఉల్లిపాయలు కొనుగోలు చేసి తీసుకొస్తే కిలోకు రూపాయి చొప్పున అదనంగా వేసుకుని విక్రయించాలి. రైతుబజార్‌లో నిర్ణయించే ధరకు విక్రయిస్తే కిలోకు రూ.5

నష్టానికి ఎలా అమ్ముకోవాలి

ఎదురు పెట్టుబడి పెట్టి నష్టానికి ఎలా అమ్ముతామని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. దీంతో పలువురు దుకాణాల వారు ఉల్లిని విక్రయించడమే మానేశారు. కేవలం ఒక దుకాణంలో రూ.16కు విక్రయిస్తున్న ఉల్లిపాయలు సగానికిపైగా కుళ్లిపోయి కనిపిస్తున్నాయి.

రైతుబజార్‌కు వచ్చే వినియోగదారులు ఉల్లిపాయల కోసం కిరాణాషాపులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి రైతుబజార్‌లో నాణ్యమైన ఉల్లిపాయలను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని శివారు వాసులు కోరుతున్నారు.

న్యూఆర్‌ఆర్‌పేటలో కొనసాగుతున్న గస్తీ

● అదుపులో ఐదుగురు అనుమానితులు


న్యూఆర్‌ఆర్ పేటలో పోలీసులు

అజిత్‌సింగ్‌నగర్ : న్యూరాజరాజేశ్వరిపేటలో పోలీస్ గస్తీ కొనసాగుతునే ఉంది. గత నెల 27న న్యూఆర్‌ఆర్ పేటలో గంధసిరి వెంకటేశ్వర్లును నగర బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్ ఖల్‌నాయక్, అతని కుమారులతో కలసి పట్టపగలు, నడిరోడ్డుపై హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానికుల్లో నెలకొన్న భయాందోళనలు తగ్గించేందుకు పోలీసులు నిఘా పెంచారు. హత్య జరిగిన ప్రాంతంలో అప్పటి నుండి పోలీస్ పహరా కొనసాగుతోంది. గురువారం అజిత్‌సింగ్‌నగర్ ఎస్సైలు నరేష్‌కుమార్, రామకృష్ణ ఆధ్వర్యంలో ఏపీఎస్‌పీ బెటాలియన్ న్యూరాజరాజేశ్వరిపేటలో నడుచుకుంటూ వెళ్లి అనుమానితులను విచారించారు. ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఎస్సై నరేష్‌కుమార్ మాట్లాడుతూ నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శుక్రవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

ఉల్లిని చూస్తేనే కన్నీళ్లు

● సింగ్‌నగర్ రైతుబజార్‌లో నాసిరకం పాయలు



సింగ్‌నగర్ రైతుబజార్‌లో ఉల్లిపాయలు

అజిత్‌సింగ్‌నగర్ : ఉల్లిని కోస్తుంటే కాదు చూస్తుంటేనే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. బయట మార్కెట్‌లో ఉల్లిపాయల ధర పెరిగింది. సింగ్‌నగర్ రైతుబజార్‌లో అధికారులు నామమాత్రపు ధర నిర్ణయించడంతో మంచి ఉల్లి కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్న దుకాణ నిర్వాహకులు నాసిరకం ఉల్లిని కిలో రూ.16కు విక్రయిస్తున్నారు. హోల్‌సేల్ మార్కెట్‌లోనే ఉల్లిపాయలు పెద్దవి రూ.22 పలుకుతుండగా, చిన్నపాయలు రూ.18 ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంచి ఉల్లిపాయలు కొనుగోలు చేసి తీసుకొస్తే కిలోకు రూపాయి చొప్పున అదనంగా వేసుకుని విక్రయించాలి. రైతుబజార్‌లో నిర్ణయించే ధరకు విక్రయిస్తే కిలోకు రూ.5 ఎదురు పెట్టుబడి పెట్టి నష్టానికి ఎలా అమ్ముతామని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. దీంతో పలువురు దుకాణాల వారు ఉల్లిని విక్రయించడమే మానేశారు. కేవలం ఒక దుకాణంలో రూ.16కు విక్రయిస్తున్న ఉల్లిపాయలు సగానికిపైగా కుళ్లిపోయి కనిపిస్తున్నాయి.

రైతుబజార్‌కు వచ్చే వినియోగదారులు ఉల్లిపాయల కోసం కిరాణాషాపులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి రైతుబజార్‌లో నాణ్యమైన ఉల్లిపాయలను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని శివారు వాసులు కోరుతున్నారు.

ప్రతి ఇంటి పెద్ద కొడుకు చంద్రబాబు

● ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

విజయవాడ, సెంట్రల్ : ప్రతి ఇంటి పెద్ద కొడుకు చంద్రబాబు అని, వృద్ధాప్య పెన్షన్‌ను ఒక్కసారిగా రూ. వెయ్యికి పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందని టీడీపీ అర్బన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అన్నారు. టీడీపీ 21వ డివిజన్ కార్యాలయంలో గురువారం థామస్ అనే దివ్యాంగుడికి కొత్తగా మంజూరైన రూ. 1500 పింఛన్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి ఆర్థిక లోటు ఉన్నా పేదల పరిస్థితిని అర్థం చేసుకున్న చంద్రబాబు పింఛన్‌ను పెంచారన్నారు. కార్యక్రమంలో టీడీపీ అనుబంధ సంఘాల అధ్యక్షుడు కోగంటి రామారావు, కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, నేతలు పి. రమణ, పులిబండ్ల కృష్ణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

‘మధ్యాహ్న భోజనం’ పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న బొండా రవితేజ, కార్పొరేటర్ పైడి తులసి

పాయకాపురం : రాజీవ్‌నగర్‌లోని మున్సిపల్‌స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న విధానాన్ని గురువారం కార్పొరేటర్ పైడి తులసి, ఎమ్మెల్యే బొండా ఉమా తనయుడు బొండా రవితేజ పరిశీలించారు. స్కూల్లోని విద్యార్థులతో మాట్లాడి అక్కడి వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

58వ డివిజన్ ఆరోగ్యకేంద్రం ఆవరణలోని భవనంలో కార్పొరేటర్ పైడి తులసి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కేంద్రాన్ని బొండా రవితేజ ప్రారంభించారు. స్థానిక మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇస్తామని పైడి తులసి తెలిపారు.

పింఛన్లు అందజేత

డివిజన్‌లో నూతనంగా పింఛన్లు మంజూరైన ఐదుగురికి కమ్యూనిటీ హాల్లో అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

న్యూఆర్‌ఆర్‌పేటలో కొనసాగుతున్న గస్తీ

● అదుపులో ఐదుగురు అనుమానితులు



న్యూఆర్‌ఆర్ పేటలో పోలీసులు

అజిత్‌సింగ్‌నగర్ : న్యూరాజరాజేశ్వరిపేటలో పోలీస్ గస్తీ కొనసాగుతునే ఉంది. గత నెల 27న న్యూఆర్‌ఆర్ పేటలో గంధసిరి వెంకటేశ్వర్లును నగర బహిష్కరణలో ఉన్న రౌడీషీటర్ ఖల్‌నాయక్, అతని కుమారులతో కలసి పట్టపగలు, నడిరోడ్డుపై హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానికుల్లో నెలకొన్న భయాందోళనలు తగ్గించేందుకు పోలీసులు నిఘా పెంచారు. హత్య జరిగిన ప్రాంతంలో అప్పటి నుండి పోలీస్ పహరా కొనసాగుతోంది. గురువారం అజిత్‌సింగ్‌నగర్ ఎస్సైలు నరేష్‌కుమార్, రామకృష్ణ ఆధ్వర్యంలో ఏపీఎస్‌పీ బెటాలియన్ న్యూరాజరాజేశ్వరిపేటలో నడుచుకుంటూ వెళ్లి అనుమానితులను విచారించారు. ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఎస్సై నరేష్‌కుమార్ మాట్లాడుతూ నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.

జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

పాయకాపురం : పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథి నగర మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, చైల్డ్‌యాక్ట్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ వీవీరెడ్డి, పాయకాపురం సీఐ సహేరా బేగం పాల్గొన్నారు.

గ్యాస్ ధర పెంపు నిర్ణయంపై నిరసన



లెనిన్‌సెంటర్‌లో సీపీఎం నిరసన

అజిత్‌సింగ్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం నెలకు గ్యాస్ సిలిండర్‌కు రూ. 4 పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ సీపీఎం గురువారం అజిత్‌సింగ్‌నగర్ లెనిన్‌సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది. మహిళలు గ్యాస్ సిలిండర్‌కు పూజలు చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం సెంట్రల్ జోన్ కార్యదర్శి డి. విష్ణువర్దన్ మాట్లాడుతూ జీఎస్టీ, రూ.1000, 500 నోట్ల రద్దు కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని ప్రకటించిన మోదీ సర్కార్ గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసే కుట్రకు పాల్పడుతోందని విమర్శించారు. గ్యాస్ ధరల పెంపుపై రాష్ట్రంలోని అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ నోరుమెదపకపోవడం బాధాకరమన్నారు. గ్యాస్‌ధర పెంపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కరోతి దుర్గారావు, పి.హరి, పి.శాంతి పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ..

విజయవాడ, సెంట్రల్ : పక్క మనిషి ప్రాణాపాయంలో ఉన్నా మనకెందుకులే అని తప్పించుకుని వెళ్లే కాలమిది. మానవ సంబంధాలు మంట కలుస్తున్న నేటి సమాజంలో అక్కడక్కడా ఇంకా మానవత్వం బతికే ఉందని నిరూపించే సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉంటాయి. మూడు రోజులుగా రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని కాపాడి వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి సొంత ఖర్చులతో పంపించిన సంఘటన గురువారం బకింగ్‌హాం పోస్టాఫీసు సమీపంలో జరిగింది. ఖమ్మం జిల్లా కోదాడకు చెందిన వీరాస్వామి అనే వ్యక్తి గత మూడు రోజులుగా పోస్టాఫీసు వద్ద రోడ్డు పక్కన పడిపోయి ఉన్నాడు. ఎవరూ అతన్ని పట్టించుకోలేదు. విషయాన్ని ఫోన్ ద్వారా తెలుసుకున్న 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి హుటాహుటిన అక్కడకు చేరుకుని అతనికి ప్రాథమిక సేవలు అందించి, ప్రైవేట్ అంబులెన్స్‌ను పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి తన మనుషులను ఇచ్చి పంపించారు.



గవర్నర్‌పేట బకింగ్‌హాం పోస్టాఫీసు సమీపంలో పడి ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్న కార్పొరేటర్ బాలస్వామి

బ్లేడ్‌బ్యాచ్ సభ్యులపై ఉక్కుపాదం

వన్‌టౌన్ : నగరంలో బ్లేడ్ బ్యాచ్ సభ్యులపై ఉక్కుపాదం మోపినట్లు డీసీపీ క్రాంతిరాణా టాటా తెలిపారు. గురువారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వెస్ట్‌జోన్ పరిధిలో ఉన్న బ్లేడ్ బ్యాచ్‌సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. ఒక్క పశ్చిమ నియోజకవర్గంలోనే 36 మంది బ్లేడ్ బ్యాచ్ సభ్యులను గుర్తించినట్లు డీసీపీ చెప్పారు. గంజాయి తీసుకునేవారిలో అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇళ్లలో దొంగతనాలు, బైక్ చోరీల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నగరంలో ఇకపై రౌడీయిజం, బ్లేడ్ బ్యాచ్ సభ్యుల ఆగడాలు కొనసాగనివ్వబోమని చెప్పారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ ఏసీపీ జి.రామకృష్ణ, వన్‌టౌన్ సీఐ డి.కాశీవిశ్వనాథ్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

తుది మెరుగులు

- శాంతినగర్‌లో రూ.10 లక్షలతో పార్కు ఏర్పాటు
- నెలలో పూర్తి



శాంతినగర్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులు

పాయకాపురం : స్థానిక 55వ డివిజన్ శాంతి నగర్‌లో రూ.10లక్షలతో వీఎంసీ పార్కును ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే తొంభైశాతం పనులు పూర్తి చేసిన అధికారులు పార్కుకు తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఇది అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతవాసులకు కొంత ఆటవిడుపు దొరుకుతుంది.





పార్కులో ఏర్పాటుచేసిన ఆట పరికరాలు

నాడు గంజాయి బ్యాచ్‌ల అడ్డా

ఒకప్పుడు గంజాయి బ్యాచ్‌ల అడ్డాగా పేరున్న ఈ స్థలంలో గతంలో చిన్న చిన్న ఆటపరికరాలతో పార్కు ఉండేది. దీని నిర్వహణ సరిగా లేకపోవడంతో స్థానికులు ఎవరూ ఇక్కడకు వచ్చేవారు కాదు. ఆటపరికరాలు పూర్తిగా పాడైపోయి చోరీకి గురవడంతో పార్కు పూర్తిగా మూతపడింది. చుట్టూ ప్రహరీ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువగా జరిగేవి. మద్యం, గంజాయి తీసుకోవడానికి అనేకమంది ఆకతాయిలు ఇక్కడకు చేరేవారు.

చుట్టూ ప్రహరీ, ఆట పరికరాలు

ప్రస్తుతం ఈ స్థలాన్ని రూ.10లక్షలతో పార్కుగా అభివృద్ధి చేస్తున్నారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం, ఆట పరికరాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం లోపల ఫ్లైయాష్ రోడ్డు వేసి మొక్కలు నాటే పనులో అధికారులు నిమగ్నమయ్యారు. తర్వాత లైటింగ్ ఏర్పాటుచేయనున్నట్లు ఏఈ రామారావు తెలిపారు.

నెలలో అందుబాటులోకి



శాంతినగర్ ప్రాంతంలో పార్కులు ఏమీ లేకపోవడంతో స్థానికుల వినతిపై దీన్ని ఏర్పాటుచేస్తున్నారు. మరో నెలలో పనులు పూర్తవుతాయి. అందుబాటులోకి తీసుకొస్తాం.

– జగదాంబ, కార్పొరేటర్

టీడీపీ 59వ డివిజన్ బూత్‌కమిటీ ఏర్పాటు

పాయకాపురం : టీడీపీ 59వ డివిజన్ బూత్‌కమిటీ సమావేశం గురువారం కండ్రిక కాలనీలో జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై వందమందిలో డివిజన్ బూత్‌కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు వింజమూరి సతీష్, ప్రధాన కార్యదర్శి పంగిడయ్య, డివిజన్ ఇన్‌చార్జ్ పరుచూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చప్టాలతో జాగ్రత్త



పెజ్జోనిపేట(పాతరాజరాజేశ్వరిపేట) : డివిజన్‌లోని సైడు డ్రెయిన్లపై ఉన్న చప్టాలు ప్రమాదకరంగా మారాయి. పెజ్జోనిపేటలోని మంచాలవారి వీధిలో కాల్వపై చప్టాలు సరిగా లేవు. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వీటిని సరిచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎంఆర్ టీకాలు తప్పనిసరి



వ్యాక్సిన్ వేస్తున్న ఉస్మాన్, కార్పొరేటర్ జయలక్ష్మి

పాతరాజరాజేశ్వరిపేట : చిన్నారులకు ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని కార్పొరేటర్ అల్లు జయలక్ష్మి అన్నారు. పాతరాజరాజేశ్వరి పేటలోని నూర్‌మహమ్మద్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో గురువారం డివిజన్‌లోని చిన్నారులకు ఎమ్మార్ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమె మాట్లాడుతూ తట్టు, పొంగు నివారణకు 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు ఈ టీకా వేయించాలన్నారు. డివిజన్‌లో ఎక్కువ శాతం పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తుంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ సయ్యద్ ఉస్మాన్ చిన్నారులకు టీకాలు వేయగా, హెల్త్ విజిటర్ శివకుమారి, స్కూలు హెచ్‌ఎం జైనాబ్ బి, నేతలు హరికృష్ణ, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో టీడీపీ ఆరోపణలు

విద్యాధరపురం : నంద్యాల ఉపఎన్నిక ఓటమి భయంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ నగర అధికార ప్రతినిధి ఏలూరు వెంకన్న అన్నారు. విద్యాధరపురంలోని 26వ డివిజన్ వైసీపీ కార్యాలయంలో గురువారం విలేఖర్ల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించటానికి అక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. సమావేశంలో 26, 33వ డివిజన్ల అధ్యక్షులు జి.నరేంద్ర రాఘవ, ఎద్దు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతతుల్యం



కబేళా : తల్లిపాలు అమృతతుల్యమని కార్పొరేటర్ వి.హరనాథ్ తెలిపారు. 33వ డివిజన్ పరిధిలోని మర్రి చెట్టు సెంటర్ వద్ద గురువారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ నెల 1 నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని చెప్పారు. ఆయన మాట్లాడుతూ జన్మించిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు ఇస్తే మంచిదన్నారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అన్న అమృత హస్తంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రశాంతి, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- హెచ్‌బీకాలనీ హెచ్‌ఐజీ 239 బ్లాకులోని అంగన్‌వాడీ భవనంలో తల్లిపాల వారోత్సవాల్లో 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య మాట్లాడుతూ బాలింతల కోసం అన్న అమృతహస్తం ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు పాల్గొన్నారు.

రేపటి నుంచి కేబీఎన్‌లో వర్క్‌షాప్

వన్‌టౌన్ : కేబీఎన్ కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ ఎన్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో ఉన్నత విద్యారంగంలో వృత్తి నైపుణ్యం, బోధనాంశాల్లో నాణ్యతా ప్రమాణాల పెంపు, చేపట్టనున్న నూతన విధానాలపై ఈ నెల ఐదో నుంచి 11వ తేదీ వరకు వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి ఎస్.రజిత్‌కుమార్ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో విలేఖర్ల సమావేశం జరిగింది. నూతన విద్యారంగంలో అనేక అంశాలు, విధానాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. నూతన సాంకేతిక ప్రగతి, విద్యారంగంలో వేగంగా మారుతున్న మార్పుల నేపథ్యంలో అధ్యాపకుల వృత్తి నైపుణ్యాంశాలపై మరింత చర్చ జరుగుతుందన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

బోధన నైపుణ్యానికి పదును పెట్టాల్సిన అవసరం తదితర అంశాల నేపథ్యంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఉన్నత విద్యారంగంలో నిపుణులను, సుదీర్ఘ అనుభవం కలిగిన విద్యావేత్తల ప్రసంగాలు, ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం వర్క్‌షాప్‌నకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ వి.సుభాషిణి, గణిత శాస్త్ర విభాగాధిపతి ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

మొగల్రాజపురం : నిరుపేదల సంక్షేమం తెలుగుదేశం ప్రధాన ధ్యేయమని ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు అన్నారు. ఎనిమిదో డివిజన్ కార్యా లయంలో డివిజన్ పార్టీ కార్యదర్శి పామర్తి కిషోర్ ఆధ్వర్యంలో గురువారం పింఛన్ల పంపిణీ జరిగింది. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్ ఇవ్వడానికి 170 మంది అర్హులను గుర్తించి వారికి అందజేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

కార్పొరేటర్ సంధ్యారాణి

కబేళా : ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని 29వ డివిజన్ కార్పొరేటర్ బట్టిపాటి సంధ్యారాణి అన్నారు. జోజినగర్ కమ్యూనిటీ హాల్లో గురువారం పింఛన్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో 900 పైగా పింఛన్లను అందిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వాటిని మంజూరు చేయించామన్నారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిల్‌కలెక్టర్ సుబ్బారావు, సీవో సుగుణ, బి.శివ తదితరులు పాల్గొన్నారు.